# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 23-02-2024 | సంపుటి: 16 సంచిక: 338 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

ముహూర్తం: శ్రీ శుభకృతు నామ సంవత్సరం, శ్రావణమాసం - శుక్లపక్షం, తిథి : తదియ తె.4:17+వరకు, వర్జ్యం: రా.10:55 నుండి రా.12:38 వరకు, దుర్ముహూర్తం: సా.5:03 నుండి సా.5:54 వరకు, రాహుకాలం: సా.5:10 నుండి సా.6:46 వరకు, అమృత ఘడియలు: ఉ.11:43 నుండి మ.1.28 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD   http://www.prajajyothinews.com   Mail: prajajyothidaily@gmail.com


## పాతకాలపు విధానాలతో భద్రతామండలి


**చైనాతీరుపై మండిపడ్డ జయశంకర్**



న్యూఢిల్లీ,ఫిబ్రవరి22: పాతకాలపు విధానాలతో భద్రతామండలి కొనసాగడం నవీన ప్రపంచానికి మంచిది కాదని, ఈ విషయంలో చైనాతీరుపై విదేశాంగ మంత్రి జయశంకర్ పరోక్షంగా మండిపడ్డారు. సమకాలీన ప్రపంచంలోని

మిగతా 2లో..

## మాజీ గవర్నర్ సత్యపాల్ ఇంటిపై సీబీఐ దాడులు



న్యూఢిల్లీ,ఫిబ్రవరి22: జమ్ముకశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ ఇంటిపై సీబీఐ అధికారులు గురువారం దాడులు జరిపారు. 2019లో కిష్టావర్‌లో కిరు హైడ్రో పవర్ ప్రాజెక్ట్ సివిల్ పనులకు సంబంధించి రూ.2200 కోట్ల ఒప్పందంలో అవినీతి ఆరోపణలు వచ్చిన






# జనారణ్యం

### గద్దెలపై కొలువుదీరిన సమ్మక్క, సారలమ్మ
### తల్లు రాకతో గద్దెలవైపు ఎగబడిన జనం
### నిర్విఘ్నంగా పూర్తయిన అమ్మవార్ల రాక
### భక్త జనసంద్రంగా మారిన మేడారం
### మేడారం జాతర ఆత్మగౌరవ ప్రతీక
### శుభాకాంక్షలు తెలిపిన మాజీ సీఎం కేసీఆర్

మేడారం మహా జనసంద్రమైంది. తల్లుల కోసం నలుదిశల నుంచి పరుగుపరుగున తరలివచ్చిన బిడ్డలతో మహారణ్యం జనారణ్యమైంది. ఎటుచూసినా జనమే జనం. అమ్మగద్దెలను దర్శించుకోవాలని వస్తున్న జనం అంతా చీమల దండులా కనిపిస్తోంది. జంపన్నవాగులో జనం స్నానాలను ఆచరించి అమ్మవార్లను దర్శించుకుంటున్నారు. మేడారం జాతరలో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. భక్తులు వేయికళ్లతో ఎదురు చూస్తున్న తరుణం ఆసన్నమైంది. మేడారంలో సమ్మక్క ఆగమన పూజలు ప్రారంభమయ్యాయి. చిలుకలగుట్ట నుంచి సమక్కను తీసుకువచ్చి గద్దెపై ప్రతిష్టించారు. కుంకుమభరణి రూపంలో ఉన్న సమ్మక్కను కోయ పూజారులు

మిగతా 12లో..

## నేడు మేడారం జాతరకు సిఎం రేవంత్

**భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు**

హైదరాబాద్,ఫిబ్రవరి22: ఆసియాలో అతి పెద్ద గిరిజన కుంభమేళా మేడారం జాతరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 23న శుక్రవారం వెళ్ళనున్నారు. ఇందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో ఆయన వెళతారు. మేడారం జాతర బుధవారం ప్రారంభమైన విషయం

మిగతా 12లో..

## జాహ్నవి మృతిపై న్యాయం జరిగేలా చూడాలి

**కేంద్రానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ సూచన**



హైదరాబాద్,ఫిబ్రవరి22: అమెరికాలో తెలుగు విద్యార్థిని జాహ్నవి కందులను తన వాహనంతో ఢీకొట్టి చంపిన అమెరికన్ పోలీస్‌పై సరైన ఆధారాలు లేవంటూ అమెరికా కోర్టు విడుదల చేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంలో అమెరికా

మిగతా 12లో..

## ఇండియా కూటమిలో కొలిక్కివస్తున్న సర్దుబాట్లు

**ఢిల్లీలో నాలుగింట ఆప్..**
**మూడింట కాంగ్రెస్ పోటీ**
**ఇరు పార్టీలమధ్య కుదిరిన ఎన్నికల సయోధ్య**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి22: సార్వత్రిక ఎన్నికలు రానున్న వేళ కాంగ్రెస్-ఆప్ మధ్య సీట్ల సర్దుబాటు చర్చలు ఒక

మిగతా 2లో..

## కరెంట్ కట్‌చేస్తే..
# సస్పెన్షనే

### ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేకుట్రలను సహించం
### విద్యుత్ అధికారులు, సిబ్బందిపై సీఎం రేవంత్ ఆగ్రహం



హైదరాబాద్,ఫిబ్రవరి22: ఎక్కడైనా అకారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగితే బాధ్యులైన అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఇప్పుడున్న అవసరాలకు సరిపడేంత విద్యుత్తును ప్రభుత్వం సరఫరా చేస్తోందని, ప్రభుత్వం తరఫున ఎక్కడా విద్యుత్తు కోతలను విధించటం లేదని సీఎం స్పష్టం చేశారు. గతంతో పోలిస్తే రాష్ట్రంలో విద్యుత్తు సరఫరా పెరిగిందని చెప్పారు. ఇటీవల పలుచోట్ల విద్యుత్తు సరఫరా నిలిపేసిన సంఘటనలపై ముఖ్యమంత్రి విద్యుత్తుశాఖ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం

మిగతా 12లో..

## పట్టాలపైకి మరో రెండు గ్యారెంటీలు

**గృహజ్యోతి,గ్యాస్ సిలిండర్ పథకాల అమలు**

### 27 లేదా 29న అమలుకు రంగంసిద్ధం
### కేబినేట్ సబ్‌కమిటీలో సిఎం రేవంత్ చర్చ
### విధివిధానాలపై సమగ్రంగా సమీక్ష

హైదరాబాద్,ఫిబ్రవరి22: ఆరు గ్యారంటీల్లో భాగంగా కాంగ్రెస్ ప్రకటించిన గృహ జ్యోతి, గ్యాస్ సిలిండర్ పథకాల అమలుకు ముహూర్తం దాదాపు ఖరారైంది. ఈనెల 27 లేదా 29న ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు విధివిధానాలపై కేబినెట్ సబ్ కమిటీతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సబ్సిడీ ఎలా అందించాలనే అంశంపై చర్చించారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో మరో రెండు హామీలను అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైంది. కేబినేట్ సబ్ కమిటీతో భేటీ అయిన సీఎం రేవంత్ రెడ్డి.. 200 యూనిట్ల వరకు ఫ్రీ కరెంట్, రూ. 500కే సిలిండర్ పై విధివిధనాలపై సమీక్ష నిర్వహించారు. ఈ పథకాలను ఫిబ్రవరి 27 లేదా29న ప్రారంభించనున్నట్లు

మిగతా 12లో..

## జాతీయహోదా అంటూ ఏదీ ఉండదు

### జాతీయస్థాయి గుర్తింపునకు చర్యలు
### మేడారం పర్యటనలో కిషన్‌రెడ్డి వ్యాఖ్యలు
### మంత్రి వ్యాఖ్యలపై మండిపడ్డ బీఆర్ఎస్ నేతలు



ములుగు,ఫిబ్రవరి22: మేడారం జాతరను జాతీయ హోదా పండుగగా గుర్తించలేమంటూ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. దీనికి జాతీయహోదా అంటూ ఏదీ లేదన్నారు. మేడారం జాతరపై కేంద్రానికి ఎలాంటి వివక్ష లేదన్నారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. ఈ జాతరను జాతీయ పండుగగా నిర్వహించాలని రాష్ట్ర నేతలు అడుగుతున్నారని, కానీ.. జాతీయ పండుగ అనే విధానం ఎక్కడా లేదని స్పష్టం చేశారు. మేడారానికి జాతీయ గుర్తింపు తీసుకురావడానికి ప్రయత్నిస్తానని తెలిపారు. ఫిబ్రవరి 22వ తేదీ గురువారం రోజున మేడారంలో సారలమ్మను దర్శించుకొని నిలువెత్తు బంగారం సమర్పించారు. అనంతరం ఆయన మీడియాతో

మిగతా 12లో..

## రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### అందుకే చెరుకు మద్దతు ధరలను పెంచాం
### రైతుల ఆందోళనపై తొలిసారి ప్రధాని మోడీ స్పందన



న్యూఢిల్లీ,ఫిబ్రవరి22: రైతు సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. రైతుల ఆందోళనల నేపథ్యంలో ఆయన తొలిసారిగా స్పందించారు. కేంద్రం చెరకు పంటకు గిట్టుబాటు ధరను పెంచిన నేపథ్యంలో గురువారం ఆయన ఎక్స్(ట్విటర్) వేదికగా స్పందించారు. 'దేశవ్యాప్తంగా ఉన్న అన్నదాతలకు సంబంధించి ప్రతి డిమాండ్‌ను నెరవేర్చేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ నేపథ్యంలోనే చరిత్రాత్మక నిర్ణయం వెలువడింది.

మిగతా 2లో..

## కాంగ్రెస్‌కు ముందున్నది ముసళ్ల పండగే

### పొత్తులు మాకు అవసరంలేదన్న శ్రీనివాసగౌడ్
### సిఎం వాస్తవాలు మాట్లాడాలని హితవు



హైదరాబాద్,ఫిబ్రవరి22: కాంగ్రెస్ ప్రభుత్వానికి ముందు ముసళ్ళ పండగే అని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. మేము ఎంతో చేసినా... ప్రజలు ఇంకా ఎక్కువ కోరుకున్నారు. అందుకే మీకు అవకాశం వచ్చిందని కాంగ్రెస్ గురించి అన్నారు. బీజేపీతో పొత్తు ఉంటే రాష్ట్ర నేతలతో ఉంటుందా? మేము కూడా వాళ్లలా చెప్పుతో కొడతాం అనవచ్చు. రెండు జాతీయ పార్టీలకే పొత్తులు అవసరం. పాలమూరులో

మిగతా 2లో..

## ఆస్తిపన్ను బకాయిలపై రాయితీ కల్పించండి

### వన్‌టైమ్ సెటిల్‌మెంట్ పొడిగించాలి
### ప్రభుత్వానికి జీహెచ్ఎంసీ లేఖ

హైదరాబాద్,ఫిబ్రవరి22: వన్‌టైమ్ సెటిల్మెంట్‌గా ఆస్తిపన్ను బకాయిల పెనాల్టీలపై 90 శాతం రాయితీ సదుపాయాన్ని మరోమారు కల్పించాల్సిందిగా జీహెచ్ఎంసీ ప్రభుత్వానికి నివేదించింది. జీహెచ్ఎంసీకి ప్రధాన ఆదాయ వనరు ఆస్తిపన్నే కనుక దీనిపై దృష్టి సారించాలన్నారు. త్వరలో ముగియనున్న ఈ ర్థికక సంవత్సర ఆస్తిపన్ను వసూళ్ల లక్ష్యం రూ. 2100 కోట్లు అయినప్పటికీ, గతనెల 20 వరకు రూ.1269 కోట్లు మాత్రమే వసూలయ్యాయి. ప్రస్తుతం జీహెచ్ఎంసీ

మిగతా 2లో..

# చిన్నారుల మనో వికాసంలో తల్లిదండ్రులే కీలకం




**డీ ఈ ఓ రవీందర్ రెడ్డి.**

నిర్మల్ ఫిబ్రవరి 22( ప్రజాజ్యోతి ).

విద్యార్థుల మనో వికాసంలో శారీరిక, మానసిక వికాసంతో పాటు తల్లిదండ్రుల తోడ్పాటు కూడా ఎంతో కీలకమని నిర్మల్ జిల్లా విద్యా శాఖాధికారి డాక్టర్ ఏ రవీందర్ రెడ్డి అన్నారు. విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా తోడ్పాటు అందించాల్సిన అవసరం ఉందని అన్నారు. హైదరాబాద్ ఎగ్జిబిషన్ సొసైటీ ఆధ్వర్యంలోని జే వి యన్ ఆర్ విద్యా సంస్థలో గురువారం క్రీడా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఈఓ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థుల్లో ఉన్న అభిరుచులను, అంతర్గత నైపుణ్యాలకు అనుగుణంగా వారిని ముందుకు నడపాలన్నారు. నేటి సమాజంలో తల్లిదండ్రుల అభిప్రాయాలను చిన్నారులపై రుద్దడం జరుగుతోందని, ఇది వారి మానసిక ఒత్తిడికి దారి తీస్తుందని అన్నారు. కాగా చిన్నారులు తమ ఇంట్లో తల్లిదండ్రుల ప్రభావానికి గురవుతారని అన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు తమ పిల్లల ముందు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. చిన్నారులు తమ ప్రతిభను ప్రదర్శించినపుడు కుటుంబ సభ్యులు ఇచ్చే చిన్న ప్రశంస వారిలో ఉత్తేజాన్ని నింపుతుందన్నారు. చిన్నారులు మన కుటుంబ గౌరవాన్ని సమాజంలోకి తీసుకెళ్లే ప్రతినిధులుగా ఉంటారన్నారు. నేటి పోటీ ప్రపంచంలో కమ్యూనికేషన్ స్కిల్స్ కు ఎంతో ప్రాధాన్యత ఉందని, విద్యార్థుల్లో ఈ నైపుణ్యాలను పెంపొందించాలని కోరారు. ఒత్తిడిని జయించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని అన్నారు. హాస్టళ్లలో ఉంటున్న చిన్నారుల ప్రవర్తనను విశ్లేషించే అవకాశాన్ని తల్లిదండ్రులు కల్పించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిబిషన్ సొసైటీ చైర్మన్ కే శ్యాంసుందర్, సెక్రెటరీ వనం సురేందర్, కోశాధికారి మంజీత్ రెడ్డి, ప్రిన్సిపల్ మణి కుమారి, సిబ్బంది పాల్గొన్నారు.




# అలేఖ్య కుటుంబానికి న్యాయం చేయాలి

**అఖిలపక్షం ఆధ్వర్యంలో ఎస్పీకి వినతి**

నిర్మల్ ఫిబ్రవరి 22( ప్రజాజ్యోతి)



ఇటీవల ఖానాపూర్ పట్టణంలో నడిరోడ్డుపై అత్యంత దారుణంగా హత్య చేయబడిన శెట్పల్లి అలేఖ్య కుటుం బానికి న్యాయం చేయాలని కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో అలేఖ్య కుటుంబ సభ్యులతో గురువారం నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిలను కలిశారు. ఈ మేరకు వారికి జరిగిన అన్యాయాన్ని ఎస్ పి జానకి షర్మిలకు అలేఖ్య తల్లిదండ్రులు గంగవ్వ గంగారామ్ లు వివరించారు. అలేఖ్యను నడిరోడ్డుపై పట్టపగలు వేట కొడవలితో నరికి చంపిన హంతకుడు జూకింది శ్రీకాంత్, అతనికి సహకరించిన తల్లి సత్తవ్వ, తమ్ముడు శివకృష్ణ లకు ఉరిశిక్ష పడేలా చూడాలని అఖిల పక్షం నాయకులు, అలేఖ్య కుటుంబ సభ్యులు ఎస్పీని కోరారు. అలేఖ్యను చంపుతుండగా అడ్డుకునేందుకు ప్ర యత్నించి హంతకుడు శ్రీకాంత్ విచక్షణా రహితంగా కత్తితో దాడి చేయడంతో తీవ్ర గాయాలపాలై ఆసు పత్రిలో చికిత్స పొందిన అలేఖ్య వదిన జయశీల సైతం ఎస్పీని కలిసి జరిగిన విషయాన్ని విన్నవించారు. తీవ్ర గాయాలతో ఉన్న జయశీలను గాయలనుండి కోలుకుంటున్న ఆమే కుమారుడు రియన్స్ ను ఎస్పీ పరిశీలించారు. అనంతరం ఎస్పీ జానకి షర్మిలా మాట్లాడుతూ ఈ కేసు విచారణ వేగవంతం చేసేం దుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు కోసం తాము సైతం పోలీస్ శాఖ తరపున ప్రభుత్వానికి నివేదిక పంపుతున్నామన్నారు. కచ్చితంగా అలేఖ్య హత్య కేసులో ఉన్న నిందితులకు శిక్ష పడుతుందని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి నందిరామయ్య అఖిల పక్షం, ప్రజాసంఘాల నాయకులు.కే. రాజన్న, జన్నా రపు శంకర్, నాగెల్లి నర్సయ్య, ప్రణీత్, కే. వెంకట స్వామి, మోహన్, రాకేష్, పురుషోత్తం, రామ్, లక్ష్మణ్ తదితరులున్నారు.



# పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రభుత్వ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ**

ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 22, (ప్రజాజ్యోతి)

వచ్చే పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధించా లని అందుకు ఉపాధ్యాయులు విద్యార్థులను మరింత ప్రోత్స హించాలని చదవులు, పాఠాలు ఎలాంటి సందేహాలు ఉత్పన్నం కాకుండా పకడ్బందీగా బోధించి ఉత్తమ విద్యార్థులుగా తీర్చిది ద్దాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఉపాధ్యా యులకు సూచించారు. గుడిహత్నూర్ మండల కేంద్రం లోని ప్రాథమికోన్నత పాఠశాలను గురువారం జిల్లా పాలనా ధికారి రాహుల్ రాజ్ ఆకస్మికం గా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల తరగతి గదికి వెళ్లి పరిశీలిం చారు. విద్యార్థులను పాఠ్యాంశాలపై అడిగి తెలుసుకున్నారు.బోధనపై విద్యార్థులతో అన్ని పాఠ్యాంశాల పై మంచి శ్రద్ధ వహించి, ప్రత్యేక తరగతులు నిర్వహించి 10/10 ఉత్తీర్ణత సాధించేలా అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. మధ్యాహ్న భోజ నంపై విద్యార్థులను అడిగి తెలుసుకొని, వంటను పరిశీలించి, సిబ్బందికి పలు సూచ నలు చేశారు. ఈ కార్యక్రమంలో గుడిహత్నూర్ తహసిల్దార్ కవితా రెడ్డి, ప్రధా నోపాధ్యా యు డు దేవదాస్, ఉపాధ్యా యులు, తదితరులు పాల్గొ న్నారు.





## న్యాయవాది రమేష్ రావు కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.



నిర్మల్ ఫిబ్రవరి 22( ప్రజాజ్యోతి )

రెండు రోజుల క్రితం వెంగ్వాపేట్ మాజీ సర్పంచ్ న్యాయవాది రమేష్ రావు తల్లి తులాశబాయ్(90)సంవత్సరలు నిర్మల్ లోని ఆదర్శనగర్ లో ఇంటి వద్ద మరణించినది.గురువారం రోజున న్యాయ వాది రమేష్ రావు ఇంటికి ప్రముఖ న్యాయవాది అల్లూరి మల్లారెడ్డి , నిర్మల్ జిల్లా జెడ్ పిటిసి ల ఫోరమ్ అధ్యక్షులు, సారంగాపూర్ జెడ్పిటిసి పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి కలిసి వెళ్లి న్యాయ వాది రమేష్ రావు ను పరామర్శించారు వారికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దశరథ్ రాజేశ్వర్, నిర్మల్ జిల్లా, సారంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ లు అహ్మద్ ముక్తర్, సాక్ పెల్లి సురేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు

## లక్ష్మీపూర్ రామాలయంలో విగ్రహ ప్రతిష్టాపనకు సర్వం సిద్ధం



జైనథ్ (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 22..

జైనథ్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో రామాలయంలో విగ్రహ ప్రతిష్టాపనకు సర్వం సిద్ధం చేయడం జరిగింది. రేపటినుండి లక్ష్మీపూర్ గ్రామంలో ప్రత్యేక పూజలు ఇస్తారు. లక్ష్మీపూర్ గ్రామ ప్రజల స్వయంకృషికి నిదర్శనం. ప్రజలు అన్ని రంగాల్లో బాగా ఉండాలని ప్రార్థించను న్నారు.



అదిలాబాద్ జిల్లా జైనథ్ మండలం మారుమూల గ్రామమైన లక్ష్మీపూర్ గ్రామంలో గ్రామస్తుల స్వయంకృషి వారి బాగ స్వామ్యంలో గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా రామాలయ నిర్మాణం . గ్రామస్తు ల చిరకాల కోరిక నెరవేరింది. రామాలయ నిర్మాణ , విగ్రహ ప్రతిష్టా పనకు సర్వం సిద్ధమైంది. ఈనెల 24 , 25, 26వ తేదీలలో జరగనున్న రామాలయంలో రాముడు సీత లక్ష్మణుడు ఆంజనేయ స్వామి ఇతర విగ్రహాలను ప్రతిష్టాపన కోసం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు . ఈ కార్యక్రమానికి లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ప్రజలు , రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తో పాటు వివిధ జిల్లాలలో స్థిరపడిన ప్రజలు తరలి రానున్నారు. గ్రామానికి చెందిన ప్రజలకు ఎదురయ్యే సమస్యలు తీరి పాడి పంటలతో చల్లంగా ఉండాలని శ్రీరామున్ని లక్ష్మీపూర్ గ్రామస్తులు వేడుకుంటున్నారు..

## శివాలయం ప్రారంభోత్సవానికి హాజరైన ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్



లోకేశ్వరం ఫిబ్రవరి 22( ప్రజాజ్యోతి)

లోకేశ్వరం మండలం ఎడ్దూర్ గ్రామంలో ఇటీవలే నూతనంగా నిర్మించిన శివాలయం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక శాసనసభ సభ్యులు పవార్ రామారావు పటేల్ . ఈ సందర్భంగా ఆయన పరమశివుని ఆశీస్సులతో ఆశించిన స్థాయిలో వర్షాలు కురిసి పంటలు పండాలని, ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో మండల బిజెపి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు,భక్తులు, తదితరులు ఉన్నారు.

## విప్లవ పార్టీల ఐక్యత మహాసభలను జయప్రదం చేయండి

**పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్ర అశోక్**



ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 22, (ప్రజాజ్యోతి)

వచ్చే మార్చి 3,4,5 తేదీలలో ఖమ్మంలో జరుగనున్న విప్లవ పార్టీల ఐక్యత జాతీయ మహాసభలను జయ ప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా అనుభంద సంస్థ పిడిఎస్ యు ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్ర అశోక్ పిలుపు నిచ్చారు. సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా, సిపిఐ ఎంఎల్ ఆర్ ఐ పిసిసి సిపిఐ (ఎం ఎల్) 3 విప్ల వ పార్టీల ఐక్యత ఈ మహా కూ టమి ఆద్వర్యంలో జాతీయ మహాసభలను నిర్వహిస్తున్న ట్లు మాస్ లైన్ (ప్రజా పంథా) అనుబంధ పిడిఎస్ యు అది లాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్ర అశోక్ తెలిపారు. ఆదిలా బాద్ మండల్ చించుఘాట్ గ్రామపంచాయతీ లోపార్టీ కార్య కర్తలతో కలిసి జాతియ ఐక్యత మహాసభల గోడ ప్రతులను ఆవిష్కరించారు. అనంతరం అదిలా బాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్ర అశోక్ మాట్లాడు తూ రైతులు, కార్మికులు, ఉద్యోగ సంఘాలు,రైతు కూలీలు ఈ సభలలో అధిక సంఖ్య లో పా ల్గొని జయప్రదం చేయాలని కో రారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అశోక్ కాశీరాం, అం కుష్, సత్యంరాజు, శంకర్ పాల్గొన్నారు.

# ఎన్నికల సమయంలోనే బిజెపి నేతలకు యాత్రలు గుర్తుకు వస్తాయి

**ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం ఆదిలాబాద్ జిల్లాలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదు మాజీ మంత్రి జోగు రామన్న**

ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 22, (ప్రజాజ్యోతి)

కేంద్ర ప్రభుత్వం కోటి 62 లక్షల కోట్ల బాకీని సామాన్య ప్రజలపై మోపనుందని , అలాగే సిసిఐ పరిశ్రమ,ఎయిర్ పోర్టు, అదిలా బాద్ టు ఆర్మూ ర్ రైల్వే లైన్ తో పాటు చెప్పుకోడానికి ఒక్క అ భివృద్ధి కార్యక్రమాన్ని ఆదిలాబాద్లో బిజెపి నాయకులు చే పట్టలేరని స్పష్టం చేశారు. ఎన్ని కల సమయంలోనే బీజేపీ నేతలకు యాత్రలు గుర్తుకు వస్తాయని, కేవలం అబద్దాలు, అసత్య ప్రచారాలు చేయడానికే యాత్రలు నిర్వహిస్తు న్నా రని బీ.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి జోగురామన్న మండిపడ్డారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా స మావేశంలో పాల్గొన్న ఆయన బీజేపీ నేత బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. తెలంగాణ అభి వృద్ధిని కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, కేంద్రం పరిధి లోని ఎటువంటి అభివృద్ధి పని జరగలేదని ఈ సందర్భంగా జోగురామన్న అన్నారు. తెలంగాణ నుండి పన్నుల రూ పంలో కేంద్రానికి కట్టిన దాని కంటే రాష్ట్రం కోసం కేటాయిం చిన నిధులు చాలా తక్కువని తెలిపారు. ఆదిలాబాద్ టు ఆర్మూర్ రైల్వే లైన్ గురించి కూడా స్థానిక ఎంపీ పచ్చి అబద్ధా లు మాట్లాడారని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్. అంబే ద్కర్ విగ్రహం ఎదురుగా అస త్య ప్రచారాలు చేశారని మండి పడ్డారు. రైల్వే లైన్ పనుల గు రించి ఇప్పటికీ సర్వే మొదలు పెట్టలేదని, డిపిఆర్ ఇంత వర కు ఇవ్వలేదన్నారు. అత్యధిక ఆదాయం ఇస్తున్న దక్షిణ మధ్య రైల్వేకు బడ్జెట్ లో కేంద్రం మొండిచేయి చూపిందని గుర్తు చేశా రు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు స్థా నిక సంస్థల్లో ఒక్కటై పని చేస్తు న్నాయన్న ఆయన కాంగ్రెస్ ప్ర భుత్వాన్ని ప్రశ్నించకుండా కెసి ఆర్ పై బీజేపీ విమర్శలు చేయ డం అందుకు నిదర్శనమన్నా రు. బీ.ఆర్.ఎస్ పార్టీకి ఎవరి తోనూ పొత్తు పెట్టుకునే అవస రం లేదని స్పష్టం చేశారు. ప్రతి పక్ష పార్టీగా కెసిఆర్ నల్గొండలో నిర్వహించిన సభ ద్వారాఅటు మోడీకి ఇటు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చెమటలు పడుతున్నా య్యన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నేరవేర్చేంత వరకు ప్రజల పక్షాన నిలబడుతూ వా రికి అండగా నిలుస్తామని పున రుద్ఘాటించారు. ఈ కార్య క్రమం లో బిఆర్ఎస్ పార్టీ జిల్లా ఉపా ధ్యక్షులు విజ్జగిరి నారాయణ, జోహార్ బాయ్, అశోక్ స్వామి, శ్రీనివాస్, రామ్ కుమార్, నవా తే శ్రీనివాస్, ఆసిఫ్, తదితరు లు నాయకులు పాల్గొన్నారు.



## జైనథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేసులో బద్దం సురేష్ రెడ్డి




జైనథ్ ( ప్రజా జ్యోతి )ఫిబ్రవరి 22..

ఆదిలాబాద్ నియోజకవర్గంలో నీజైనథ్ బేల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి రేసులో బద్దం సురేష్ రెడ్డి ఉన్నారు. గత 1995 సంవత్సరం నుండి కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి చిలుకూరి రామచంద్రా రెడ్డి హయాంలో కాంగ్రెస్ పార్టీ క్రియాశీలక కార్యకర్తగా పనిచేస్తూ వస్తున్నారు. ఇంతకు మునుపు కాంగ్రెస్ పార్టీ హయాంలో సత్నాల ప్రాజెక్టు డైరెక్టర్గా జైనథ్ మండల ప్రజలకు సామాజిక సేవలను అందించారు. ఆయన ఇటీవల కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో చేరి జైనత్ గ్రామం తో పాటు జైనథ్ మండలంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కంది శ్రీనివాస్ రెడ్డికి అత్యధికంగా ఓట్లు రావడానికి కృషి చేశారు. వ్యవసాయ బిడ్డగా వారు జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్గా నియమిస్తే మండల రైతులకు తగు న్యాయం చేస్తానని బద్దం సురేష్ రెడ్డి తెలిపారు..

## మద్దూర్ మండల తహశీల్దార్‌ను సన్మానించిన డీలర్లు



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి 22:

నారాయణపేట జిల్లా మద్దూరు మండల నూతన తాసిల్దార్ గా మహేష్ గౌడ్ విధులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మద్దూరు మండ వివిధ గ్రామాల డీలర్లు తాసిల్దార్ మహేష్ గౌడ్ శాలువాతో సన్మానించారు. తహసిల్దార్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ అన్ని గ్రామాల డీలర్లు ప్రజలకు అందుబాటులో ఉండి ఇబ్బంది కలగకుండా ప్రజలందరికీ రేషన్ సరుకులు సరఫరా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మద్దూర్ మండల డీలర్ల అధ్యక్షుడు సంజీవ్ రెడ్డి, ఉపఅధ్యక్షుడు నర్సిములు, గౌరవ అధ్యక్షుడు. అశోక్, అప్పిరెడ్డిపల్లి డీలర్ వెంకటయ్య, రేనివాట్ల డీలర్ హన్మంతు, వెంకటేష్, మరియు వివిధ గ్రామాల డీలర్లు పాల్గొన్నారు.

# బ్రిడ్జి నిర్మాణం ఎత్తు పెంచాలని నిరసన

రాజోలి, ఫిబ్రవరి 23, ప్రజాజ్యోతి :

కేంద్ర ప్రభుత్వం భారత్ మాల పేరుతో జాతీయ రహదారుల నిర్మాణం చేపడుతోంది. ఇందులో భాగంగా రాజోలి శివారులో నిర్మించనున్న ఆరు వరసల జాతీయ రహదారి బ్రిడ్జి నిర్మాణం ఎత్తు పెంచాలని కోరుతూ గురువారం పలువురు ప్రజా సంఘాల నాయకులు, గ్రామస్తులు, రాజకీయ నాయకులు బ్రిడ్జి నిర్మాణం వద్ద గంటపాటు వాహనాలు నిలిపివేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర, తెలంగాణ కర్ణాటక మూడు రాష్ట్రాలకు వెళ్లే రహదారి కావడంతో ఇక్కడి రైతులు ప్రత్తి మిరప, వరి సుబాబులు, చెరకు తదితర పంటలను విరివిగా పండిస్తారని, వాటిని విక్రయించేందుకు లారీలలో తీసుకెళ్లేందుకు ఇబ్బందికరంగా ఉంటుందని, ఇబ్బందులు కలగకుండా కొంత మేరకు ఎత్తు పెంచినట్లయితే రాకపోకలకు ఎలాంటి అవాంతరం




ఉండదని కోరారు. అందుకు స్పందించిన సంబంధిత అధికారులు బ్రిడ్జి నిర్మాణం దగ్గరకు చేరుకొని రహదారి సూ చనల మేరకు కలెక్టర్ ద్వారా ఈ సమస్యను పరిష్కరించుకోవాలని అంతవరకు నిర్మాణం చేపట్ట మని రహదారి అధికారులైన డీజీఎం జనార్ధన్, డిపిఎం రవిచంద్ర కాంత్ హామీ ఇవ్వడంతో నిర సన కార్యక్రమం విరమించారు. అనంతరం బ్రిడ్జి నిర్మాణం ఎత్తు పెంచేదాకా నిర్మాణం చేపట్టొద్దు అంటూ వినతి పత్రం అందజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మర్లవీడు గోపాల్, కురువ వెంకటేశ్వర్లు, తూర్పు గార్లపాడు కోదండ రామిరెడ్డి, సర్వేశ్వర్ రెడ్డి, అశోక్ రెడ్డి, కెవిపిఎస్ నాయకులు రేపల్లె విజయ్ కుమార్, కార్పెంటర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగ్ హోమ్‌ను మరియు లక్ష్మీ గణపతి హోమంని ప్రారంభించిన ఎమ్మెల్యే



అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 22:

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని ఐజ మండల కేంద్రంలో వెంకటేశ్వర నర్సింగ్ హోమ్ మరియు శ్రీ లక్ష్మీ గణపతి హోమం హాస్పిటల్ ను తొత్తినోనిదొడ్డి మాజీ సర్పంచ్ మహేశ్వరి శివకుమార్ ఆహ్వానం మేరకు నూతన హాస్పిటల్ ను ప్రారంభించి శు



భాకాంక్షలు తెలియజేసిన అలంపూర్ శాసనసభ్యుడు విజయుడు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఐజా పట్టణంలో మరియు చుట్టూ గ్రామాలు నుంచి అనేకమంది ప్రజలు హాస్పటల్ వచ్చేవారికి మంచి వైద్యం అందించే విధంగా చూడాలని డాక్టర్ కి తెలపడం జరిగింది, డాక్టర్ సానుకూలంగా స్పందిస్తూ సాధ్యమైనంత వరకు రోగులకు న్యాయం చేస్తానని తెలిపాడు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అడ్డాకులలో ఆర్.ఎం.పి డాక్టర్ల నయా దందా

- పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఆర్.ఎం.పి దవాఖానాలు..
- గ్లూకోస్ బాటిల్ పెడితే 500... రోగుల నిలువు దోపిడీ
- డాక్టర్ ఫీస్ 30 రూపాయలు...
- మెడికల్ షాప్ బిల్లు వెయ్యి రూపాయలు...
- రోగుల మందులలో డాక్టర్ కు కమిషన్... పట్టించుకోని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు

దేవరకద్ర, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి)

దేవరకద్ర నియోజకవర్గంలోని అడ్డాకుల మండలంలో ఆర్.ఎం.పీ డాక్టర్లు నయా దందా షురూ చేశారు. రోగులను పరీక్షించినందుకు డాక్టర్ ఫీస్ మాత్రం 30 రూపాయలు మాత్రమే తీసుకుని మెడికల్ షాప్ కు మందులు మాత్రం వెయ్యి రూపాయలు రాస్తున్నారు. రోగులకు రాసిన మందులలో మెడికల్ షాప్ యజమానితో ఆర్.ఎం.పీ డాక్టర్లకు కమీషన్లు ముడుతున్నాయి. డాక్టర్ చాలా మంచివాడు, చూసినందుకు 30 రూపాయలు మాత్రమే ఫీసు తీసుకున్నారని రోగులను నమ్మించి మెడికల్ షాప్ కు మాత్రం వేల రూపాయల మందులు రాస్తూ కమిషన్లు దండుకుంటున్నారు. జ్వరం, దగ్గు వచ్చిన గ్లూకోస్ బాటిల్ పెట్టాల్సిందే. గ్లూకోస్ బాటిల్ పెడితే 500 నుండి 1000 రూపాయలను ఆర్.ఎం.పి డాక్టర్ లు వసూలు చేస్తున్నారు. ఆర్.ఎం.పి దవాఖాన పెట్టిన డాక్టర్లకు షాపు అడ్వాన్స్ తో పాటు నెలనెలా షాపుల కిరాయిలు సైతం మెడికల్ షాప్ యజమానులు కడుతున్నారు. ఆర్ఎంపీ డాక్టర్లు కమీషన్ల కొరకు రోగులకు ఇష్టం వచ్చినట్లుగా వేలకు వేల రూపాయల మందులు రాయటంతో మెడికల్ షాపు యజమానులు లక్షల రూపాయలు ఆర్జిస్తున్నారు. అడ్డాకుల మండల కేంద్రంలో ఏడు ఆర్.ఎం.పి దవాఖానాలు ఉన్నాయి. ప్రతి ఆర్.ఎం.పి దవాఖానాలలో మంచాలు వేసి గ్లూకోస్ బాటిల్ పెడుతున్నారు. అసలు ఆర్ఎంపి డాక్టర్లు చేయాల్సిన పనులేంటి.. వారి విధులు.. విధానాలాంటి.... వారు చేయాల్సిన ట్రీట్మెంట్ ఏంటి...అన్న వాటిపై ప్రజలకు అవగాహన లేకపోవడం, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో ఆడిందే ఆటగా ఆర్ఎంపి డాక్టర్లు వ్యవహరిస్తున్నారు. ఆర్.ఎం.పి దవాఖానాలలో రోగికి ఫస్ట్ ఎయిడ్ చికిత్స మాత్రమే చేయాలి. రోగులకు గ్లూకోస్ బాటిల్ ఎక్కించడం, పెయిన్ కిల్లర్ ఇంజక్షన్లు వేయడం, యాంటీబయాటిక్ మందులు రాయడం వంటివి చేయరాదు. కొంతమంది డాక్టర్లు మాత్రం అన్ని రోగాలకు చికిత్స చేస్తూ రోగికి పరిస్థితి విషమించినప్పుడు మహబూబ్నగర్, కర్నూల్ జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రులకు రిఫర్ చేస్తున్నారు. అడ్డాకుల మండల కేంద్రంలోనీ ప్రభుత్వ ఆసుపత్రిలో ఎంబిబిఎస్ డాక్టర్లు నర్స్ ట్రైనింగ్ చేసిన ఏఎన్ఎంలు, అన్ని రకాలైన జబ్బులకు ఉచితంగా మందులు, అందిస్తూ ప్రజలకు 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉన్నా ప్రజలలో సరైన అవగాహన లేకపోవడంతో ప్రైవేట్ దవాఖానాలను సంప్రదిస్తున్నారు. పదవ తరగతి చదివిన వ్యక్తి కూడా ఆర్ఎంపి డాక్టర్ల అవతారం ఎత్తుతున్నారు. గత మూడు నెలల క్రితం అడ్డాకుల



మండల సర్వసభ్య సమావేశంలో శాఖాపూర్ సర్పంచ్ జయన్న గౌడ్ ఆర్ఎంపీ డాక్టర్ల ఆగడాలపై చర్యలు తీసుకోవాలని, వచ్చి రాని వైద్యంతో ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారని అధికారులకు విన్నవించినా ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇప్పటికైనా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో పాటు గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, కలిసి వచ్చిరాని వైద్యంతో రోగుల జీవితాలతో చెలగాటమాడుతూ, వేల రూపాయల మందులు రాస్తూ ప్రజల జేబులు ఖాళీ చేస్తున్న ఆర్ఎంపీ డాక్టర్ లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు....**

ఆర్.ఎం.పి డాక్టర్లు ఫస్ట్ ఎయిడ్ చికిత్స మాత్రమే చేయాలి. అత్యవసర పరిస్థితుల్లో డయేరియా వచ్చినప్పుడు మాత్రమే రోగికి గ్లూకోస్ బాటిల్ పెట్టాలి. నిబంధనలు ఉల్లంఘించిన ఆర్ఎంపీ డాక్టర్ లపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటాము.


జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి. కృష్ణ

## వివాహ వేడుకలకు హజరై నూతన వధూవరులను ఆశీర్వదించినఎమ్మెల్యే విజయుడు



అలంపూర్ డివిజన్ ( ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 22:

జోగులాంబ గద్వాల జిల్లాఅలంపూర్ నియోజకవర్గంలోని అయిజ మండలం సంకాపురం గ్రామానికి చెందిన, హనుమంతురెడ్డి, ఆహ్వానం



మేరకు గురువారం. హనుమంత్ రెడ్డి కుమారుడు కృష్ణవర్ధన్ రెడ్డి వెడ్స్ పరిణిత ల,వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన. ఎమ్మెల్యే విజయుడు. లంపూర్ నియోజక వర్గంలోని అయిజ మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన గట్టన్న కుమార్తె ఉరుకుంద వెడ్స్ పూజిత ల,వివాహ వేడుకకు మేడికొండ గ్రామంలోని హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పైనే దృష్టి పెట్టండి : ఎమ్మెల్యే

మహబూబ్ నగర్ ఫిబ్రవరి 22 ( ప్రజా జ్యోతి బ్యూరో )

అభివృద్ధి పైనే ఈ ఒక్క సంవత్సరం దృష్టి పెట్టాలని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. ఈ రోజు మహబూబ్ నగర్ మున్సిపాలిటీ లో జరిగిన వార్షిక బడ్జెట్ మరియు పురపాలక సంఘం యొక్క సాధారణ సమావేశాల కు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ మహబూబ్ నగర్ మున్సిపాలిటీ బడ్జెట్ ను ఉన్నతంగా రూపకల్పన చేసారని, గత నాలుగు సంవత్సరాలు అభివృద్ధి కి దూరంగా ఉన్న కాలనీలను, స్లమ్ ప్రాంతాలను గుర్తించి త్వరితగతిన అభివృద్ధి చేయాలని ఆయన సూచించారు. సమన్వయంతో పార్టీలకు అతీతంగా వార్డులలో అవసరమైన మేర అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేసి, పలు అభివృద్ధి పనులు పూర్తి చేయాలని కౌన్సిలర్లకు సూచించారు. ఇప్పటికీ కొన్ని కాలనీలు పూర్తిగా అభివృద్ధికి దూరం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే పేదలు, దినసరి కూలీ పనులు చేసి బ్రతుకుతున్న పేదల కాలనీ లోని ప్రజల సంక్షేమానికి కృషి చేయాలని, పేదల కాలనీ ల్లో సానిటేషన్ వ్యవస్థ ను మరియు ఆరోగ్య వ్యవస్థ పైన దృష్టి సారించాలని ఆయన సూచించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణానికి సంబంధించిన ప్రపోజల్ ను ఇప్పటికే పంపించడం జరిగిందని, వీలైనంత త్వరలో మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ లను తీసుకుని కేంద్ర అర్బన్ డెవలప్మెంట్ మినిస్టర్ ను కలిసి అధిక మొత్తంలో నిధులు మంజూరు చేసి తీసుకుని రావడానికి ప్రయత్నిస్తామని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు తెచ్చేందుకు కృషి చేస్తానని, మహబూబ్ నగర్ కు అమృత్ పథకం కింద రావాల్సిన నిధులు కూడా తెచ్చేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కొన్ని కాలనీలు మాత్రమే అభివృద్ధి జరిగాయని, మీమీ కాలనీ ల్లో సిసి రోడ్డులు, డ్రైనేజీ లు ఇతర అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రణాళికలు రూపొందించి, కావాల్సిన అభివృద్ధి పనులు పూర్తి స్థాయిలో చేయాలని ఆయన సూచించారు. చాలా సంవత్సరాల తర్వాత వార్డుల సమస్యలను అధికారుల దృష్టికి, చైర్మన్ దృష్టికి, మా దృష్టికి తీసుకొని రావడం సంతోషంగా ఉంది అని, దీనిని బట్టి అభివృద్ధి లో సమతుల్యం లోపించింది అని, ప్రజలకు అందుబాటులో ఉంటూ, మున్సిపాలిటీ కి వచ్చే ప్రతి పైసా సక్రమంగా ఖర్చు చేసేందుకు కౌన్సిల్ బాధ్యత తీసుకోవాలని ఆయన సూచించారు.



న్యూ మోతినగర్, అంబేద్కర్ కాలనీ ల్లో పేదవారు నివసిస్తున్న బస్తీలు, కాలనీలు, స్లమ్ ప్రాంతాల్లో అభివృద్ధి కి కలిసి సహకరించాలని ఆయన కోరారు. మహబూబ్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని కాలనీల్లో ప్రజలకు ఏఏ అవసరాలు ఉన్నాయో గుర్తించి, ఈ ఒక్క సంవత్సరం చాలెంజ్ గా తీసుకుని, మున్సిపాలిటీ ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన సూచించారు. నూతన పాలక వర్గం అందరి సూచనలను, సలహాలను తీసుకొంటుందని, అందరూ కలిసి సమిష్టిగా కృషి చేసి, మహబూబ్ నగర్ అభివృద్ధికి కృషి చేసి కలిసి కట్టుగా మహబూబ్ నగర్ మున్సిపాలిటీ ని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలుపాలని ఆయన చెప్పారు. గత ప్రభుత్వం 100కోట్లు ఇస్తున్నాం అని పేపర్లను ఇచ్చింది తప్ప, చిల్లీ గవ్వ కూడా మంజూరు చేయలేదు అని ఆయన అన్నారు. ఇదే విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని పోయానని, ఆ విషయంపై ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా రివ్యూ చేయడం జరిగింది అని నాడు ముఖ్యమంత్రి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ఇస్తున్నట్లు మోసం చేసింది అని ఆయన చెప్పారు. రాజకీయాలకు అతీతంగా మున్సిపాలిటీకి రావాల్సిన టాక్స్ ను వసూలు చేయాలని, మన మున్సిపాలిటీ టాక్స్ ను ఆధారంగానే ప్రభుత్వ నిధులు మంజూరు అవుతాయి అని అందుకే పెండింగ్ లో ఉన్న టాక్స్ ను వసూలు చేయాలని ఆయన సూచించారు.

భవిష్యత్తు లో ఎలాంటి అభివృద్ధి పనులు చేస్తే బాగుంటుందో, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఏలాంటి భేషజాలకు పోకుండా అభివృద్ధి కి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలు తప్పకుండా అవసరం, కాబట్టి ఖచ్చితమైన ప్రణాళికలను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపిస్తే అభివృద్ధి కి సంబంధించి ఆర్థిక సహకారం అందుతుందని ఆయన అన్నారు. ఎమ్మెల్యే మౌఖిక ఆదేశాను సారం, ఈ సందర్భంగా 2024-25 సంవత్సరం లో కాంట్రాక్టర్ తైబజార్ వసూలు చేయరాదని మునిసిపల్ కౌన్సిల్ తీర్మానం చేసింది. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మున్సిఫల్ చైర్మెన్ ఆనంద్ గౌడ్, మహబూబ్ నగర్ మున్సిఫల్ కమీషనర్ మహేశ్వర్ రెడ్డి, వైస్ చైర్మెన్ షబ్బీర్ అహ్మద్, బిఆర్ఎస్ కో.లీడర్ కట్టా రవికిరణ్, బిజేపి కో. లీడర్ అంజయ్య యంఐయం కో.లీడర్ సాధుతుల్లా మరియు కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

# ఐ.ఎన్.టీ.యు.సి వనపర్తి జిల్లా మహిళవిభాగం అధ్యక్షురాలిగా కే. గిరిజాదేవి.

మహబూబ్ నగర్ ఫిబ్రవరి 22

( ప్రజా జ్యోతి బ్యూరో )

వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం బలిజపల్లి గ్రామానికి చెందిన గిరిజదేవి ఐ ఎన్ టి యు సి వనపర్తి జిల్లామహిళా విభాగం అధ్యక్షులు గా నియమిస్తూ తెలంగాణ ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్దారం హైదరాబాద్ లో రాష్ట్ర కార్యాలయంలో గురు వారం నియామక పత్రం అందజేశారు. గత 10 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ లో చురుకైన మహిళా కార్యకర్తగా పార్టీ తలపెట్టిన ప్రతి కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని అనేక మహిళా సమస్యలపై పోరాటం చేసిన అనుభవం జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి గా పని చేసిన సమయంలో ప్రతి నిత్యం ప్రజలతో కలుపుగొలుగా ఉన్న నేను ఐ యన్ టి యు సి మహిళా విభాగం జిల్లా అధ్యక్ష పదవి స్వీకరించటం సంతోషంగా ఉందని గిరిజదేవి అన్నారు. అదేవిధంగా ప్రస్తుతం అనేక మంది మహిళా కార్మికులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటూ జీవనం కోసం అనేక పాట్లు పడుతున్న విషయం అందరికీ తెలిసిందే, అలా మీరు పనిచేస్తున్న ప్రాంతంలో ఏదైనా సమస్య తలెత్తితే ఐ యన్ టి యు సి మహిళా విభాగం ద్రుష్టి కి తీసుకువస్తే తక్షణ పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్, మహిళా విభాగం అధ్యక్షులు మన్నె శరణ్యా రెడ్డి, ప్రధాన కార్యదర్శి నర్మదా రెడ్డి, వనపర్తి జిల్లా అధ్యక్షులు గంగు మాధవ రెడ్డి మరియు సురేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## కార్యకర్త కుటుంబానికి భరోసా బీఆర్ఎస్ పార్టీ

**- కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా ఏ ఆపద వచ్చినా ఆదుకుంటా : మాజీ మంత్రి లక్ష్మారెడ్డి**

జడ్చర్ల ఫిబ్రవరి 22 ( ప్రజా జ్యోతి బ్యూరో )

ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన బీఆర్ఎస్ కార్యకర్త గుండు హరి కృష్ణ తండ్రి గుండు చెన్నయ్య కు పార్టీ సభ్యత్వం వల్ల లభించిన ఇన్సూరెన్స్ సదుపాయం ద్వారా అతని కుటుంబానికి ?2,00,000/- ఆర్థిక సహాయం చెక్కును గురు వారం మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి బలం అని, వారికి ఏ ఆపద కలిగినా వారి వెంట తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, ఇప్పటికే పార్టీ ఇన్సూరెన్స్ ద్వారా ఎంతో మంది కార్యకర్తలకు సహాయం అందించడం జరిగిందని తెలియజేశారు.

## అక్రమ ఇసుక డంప్ సీజ్

* తహసీల్దార్ సునీత



**మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 22, ప్రజాజ్యోతి:** మండలంలోని ఇప్పలపల్లి గ్రామ శివారులో అక్రమంగా నిల్వచేసిన ఇసుక డంపులు ఉన్నాయన్న స్థానికుల సమాచారం మేరకు గురువారం రెవెన్యూ ఆఫీసర్ సురేందర్ రెడ్డి ఇసుక డుంపులను గుర్తించారు.గుర్తుతెలియని వ్యక్తులు వాగుల నుండి అక్రమంగా ఇసుకను ఇతర ప్రాంతాలకు రవాణా చేసేందుకు రెవెన్యూ గ్రామ ఆకిన పెల్లి, జిపి సెక్టార్ ఇప్పలపల్లి కావడంతో ఈ ప్రాంతాన్ని ఎంచుకొని ఇప్పలపల్లి గ్రామానికి కొద్దిగా దూరంలో కొంత మంది వ్యక్తులు దాదాపు 13 ట్రాక్టర్ల ఇసుక ట్రిప్పులను నిలువ చేశారు. దీంతో వాటిని గుర్తించిన రెవెన్యూ ఇన్స్పెక్టర్ సురేందర్ రెడ్డి జిపి సెక్రటరీ దివ్య కు అప్పగిస్తూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సీజ్ చేశారు. ఇకపై ప్రభుత్వ అనుమతి లేకుండా వాగుల నుండి ఇసుకను అక్రమంగా రవాణా చేసిన, రహస్య ప్రాంతాల్లో డంపు చేసిన రెవెన్యూ యాక్ట్ ప్రకారం చర్యలు తప్పవని తహసిల్దార్ సునీత హెచ్చరించారు.

## భక్తుల సౌకర్యార్థం ఉచిత మంచినీటి వసతి ఏర్పాటు

*ఎస్‌బిఐబ్యాంక్ మేనేజర్ ధర్మరాజు



**మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 22, ప్రజాజ్యోతి :** మండలంలోని మొగుళ్లపల్లి ములుకలపల్లి రెండు గ్రామాల మధ్య భక్తి శ్రద్ధలతో జరుగుతున్న శ్రీ మినీ మేడారం జాతర అశేష భక్తజనంతో వీనులవిందుగా జరుగుతున్నందున జాతరకు వస్తున్న భక్తుల సౌకర్యార్థం ఉచిత మంచినీటి వసతిని మొగుళ్లపల్లి ఎస్ బి ఐ ఆధ్వర్యంలో బ్యాంక్ మేనేజర్ ధర్మరాజు ఏర్పాటుచేశారు.భక్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ.మొగుళ్లపల్లి, ములుకలపల్లి శ్రీ సమ్మక్క సారాలమ్మ వనదేవతలు కొలువుదీరిన జాతరకు వచ్చి మొక్కలు సమర్పించుకుంటున్న భక్తులకు ఉచితంగా మంచినీరు ఎస్ బి ఐ ద్వారా అందించి భక్తుల దాహర్తిని తీర్చడం అనందంగా ఉందని అందుకు సహకరించిన జాతర ఉత్సవ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి. నడిగోటి రాము,తక్కల్లపల్లి రాజు, క్యాతరాజు రమేష్, మహమ్మద్ రఫీ, ఫీల్డ్ ఆఫీసర్. రవీందర్ రెడ్డి, ఓదెలు, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పెద్ది కృష్ణమూర్తి గౌడ్



**దేవరప్పుల, ఫిబ్రవరి 22, (ప్రజాజ్యోతి):** మండల కేంద్రానికి చెందిన బండి శ్రీహరి - ఉపేంద్రల కుమారుడు శ్రీకాంత్ - జ్యోతిల వివాహం లింగాల ఘనపురం మండలం నెల్లుట్ల గ్రామంలోని కేబిఆర్ ఫంక్షన్ హాల్ లో గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం కానుకలు అందజేశారు. కార్యక్రమంలో సీతారాంపురం గ్రామ మాజి సర్పంచ్ రెడ్డి రాజుల రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటకూరి రమేష్, ఆకుల సోమనర్సయ్య, పత్తేపురపు శేఖర్, కొంగ అశోక్, రేగటి సోమన్న, కోల ఐలయ్య, నర్సింహా, భీమేష్, పెద్ది యువసేన అధ్యక్షుడు ఉప్పుల ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## 27 న సేవాలాల్ జయంతి ముగింపు వేడుకలు

* ఇల్లందు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ భూక్యా నాగేశ్వర రావు మరియు పాల్తీయా కిషన్



**గార్ల, ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి):** గార్ల మండల కేంద్రంలో అంబేడ్కర్ విగ్రహ ప్రాంగణం లో సంత్ సేవాలాల్ కమిటీ సభ్యులైన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య నాగేశ్వరావు, పాల్తియా కిషన్ సమక్షంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 27వ తారీకు శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ జయంతి ముగింపు వేడుక ఇల్లందులో ఏర్పాటు చేయడంలో భాగంగా గార్ల మండల కమిటీ సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీలు, కులపెద్దలు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, విద్యార్థులు,మహిళలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క వేడుకను విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ నాయకులు పాల్గొనడం జరిగింది.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక చేయూత

* కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి

**దోమ, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని దిర్సంపల్లి గ్రామానికి చెందిన పూలారి లక్ష్మమ్మ అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి తాను అందుబాటులో లేని కారణంగా తన అనుచరులు మోత్కూర్ గ్రామస్తుల ద్వారా మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమంలో మోత్కూర్ గ్రామస్తులు లింగయ్య, శంకర్, చంద్రయ్య, వెంకటయ్య, రాములు, దిర్సంపల్లి గ్రామస్తులు నరసింహ, బందయ్య, గణేష్, మహేష్, రవికుమార్, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో నిరసన!

* ప్రసంగిస్తున్న (ఏఐకేఎంఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సక్రు




**గార్ల, ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి) :** పంజాబ్ రాష్ట్రానికి చెందిన ఓటీండ జిల్లాలోని బాలన్ గ్రామానికి చెందిన శుభకరంసింగ్ పై హర్యానా పంజాబ్ సరిహద్దుకుచెందిన పోలీసులు కాల్పులు జరపడాన్ని నిరసిస్తూ తన చావుకు కారకులైన పోలీసులను శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్)ఆధ్వర్యంలో గార్ల లో చాపల మార్కెట్ వద్ద నిరసన తెలియజేస్తున్న ఏఐకేఎంఎస్ కార్యకర్తలు ప్రసంగిస్తున్న (ఏఐకేఎంఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి జి. సక్రు ఫిబ్రవరి 22న సాయంత్రం సుమారు 7 ప్రాంతంలో హర్యానా పంజాబ్ సరిహద్దులో హర్యానాకు చెందిన పోలీసులు జరిపిన పాసిస్తూ హంతక స్వభావంతో అత్యత కర్కారంగసంగా జరిపిన కాల్పుల్లో పంజాబ్ రాష్ట్రానికి చెందిన ఓటింగ్ జిల్లాలోని బాలన్ గ్రామానికి చెందిన 24 సంవత్సరాల యువకుడు శుభాకరణ్ సింగ్ మరణించారని ఈ నరహంతకు దాడిని ప్రజలు ప్రజాస్వామ్యవాదులు తీవ్రంగా ఖండించాలని ఈరోజు గార్ల మండల కేంద్రంలో చాపల మార్కెట్ వద్ద చావుకు కారకులైన పోలీసులను శిక్షించాలని వెంటనే ఆ ప్రభుత్వాన్ని భర్త రఫ్చేయాలని చెప్పి డిమాండ్ చేస్తూ ఈరోజు అఖిల భారత రైతుకులి సంఘం (ఏఐకేఎంఎస్ )ఆధ్వర్యంలో రాస్తారోకో ప్రదర్శన నిరసన నిర్వహించడం జరిగింది.అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి సక్రు ప్రసంగిస్తూ బరితెగించి కాల్పులకు తెగబడిన హర్యానా పంజాబ్పోలీసులను వెంటనే హత్య నేరం కింద అరెస్టు చేయాలని ఈ కాల్పుల సంఘటనపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చేత సమగ్ర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం రైతులు పండించిన పంటకు ఎంఎస్పి అంటే రైతులు పండించిన పంటలు అన్నిటికీ కనీస మద్దతు ధర ఉత్పత్తి వ్యవసాయంపై ఒకటిన్నర రేట్లు చెల్లించాలని రుణ విమోచన చట్టం తీసుకురావాలని విద్యుత్ సవరణ ద్వారా విద్యుత్తు రంగా ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని కౌలు రైతులకు తగిన రక్షణ కల్పించాలని మూడు వ్యవసాయ సాగు చట్టాలను బేసిక్ గా ఉపసంహరించుకోవాలని ఢిల్లీ కేంద్రంగా సాగినచారిత్రాత్మకమైన రైతాంగ పోరాటం మరణించిన 750 మంది రైతు కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని తదితరుల డిమాండ్ల పరిష్కారం కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా ఆందోళన చేసిన రైతులపై అవమానసంగా కాల్పులు చేయడం కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పోరేట్ మతతత్వ విధానాలకు నిదర్శమని ఆయన అన్నారు మోడీ నియంత పోకడలకు చరమగీతం పాడే రోజులు దగ్గరకు వచ్చాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు బి మంగీలాల్ రాజ్కుమార్ మనోహర్ తేజ లోక్యా మానియా తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక



* అధ్యక్షులుగా పెంతల ప్రతాప్ రెడ్డి

**సంగెం, ఫిబ్రవరి 22,(ప్రజా జ్యోతి) :** పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం సంగెం మండలంలోని కుంటపల్లి గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చోల్లేటి మాధవ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పెంతల ప్రతాప్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా జున్న యాకయ్య, రౌతు కోటి, ప్రధాన కార్యదర్శిగా ఆకుల శివరాజ్యం, సహాయ కార్యదర్శిగా పులుపాటి మధుసూదన్, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ గా చిర్ర గోపి, కిసాన్ సెల్ అధ్యక్షులుగా జున్న రాజమల్లు, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా చిర్ర సునీల్, బిసి సెల్ అధ్యక్షులుగా జున్న రాజకుమార్, యూత్ అధ్యక్షులుగా కవటీ రాజు, ప్రచార కార్యదర్శిగా జున్న రమేష్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్, జిల్లా నాయకులు గుమ్మడి హరిబాబు, మండల యూత్ అధ్యక్షులు ఆగపాటి రాజు, మండల నాయకులు జనగం రమేష్, ఇండ్ల రవి, తీగల రాజేష్ గౌడ్, దండు నరేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గుండేటి రాజకుమార్, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు గుండెటి శ్రీకర్, యార వీరారెడ్డి, బోల్ల శ్రావణ్, జక్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకే పెద్దపీట:పాలకుర్తి ఎమ్మెల్యే



**తొర్రూరు, ఫిబ్రవరి 22 ( ప్రజా జ్యోతి ) :** పల్లెలను గిరిజన తండాలను ప్రజల అవసరాల మేరకు అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలు చేయనున్నట్లు పాలకుర్తి శాసన సభ సభ్యురాలు శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి తెలిపారు.గురువారం తొర్రురు మండలంలోని పలు గ్రామాల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో కంతయపాలెం గ్రామంలో 15 లక్షలతో నూతన సీసీ రోడ్డు పనులను, టిక్యా తండా గ్రామంలో 20 లక్షలతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం, 5లక్షలతో సీసీ రోడ్డు పనులకు, పెద్దామంగ్యా తండా హ్యాబిటేషన్ చిన్న మంగ తండాలో 5లక్షలతో నూతన సీసీ రోడ్డు పనులకు, భోజ్యా తండా లో 5 లక్షలతో సీసీ రోడ్ల పనుల నిర్మాణాలకు కొబ్బరికాయలు కొట్టి ఏర్పాటుచేసిన శిలాఫలకాలను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధానంగా ప్రజల అవసరాల మేరకు ఏలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ప్రణాళిక బద్ధంగా నియోజకవర్గంలో అభివృద్ధి పనులను ప్రారంభించనున్నట్లు, ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా నిధులు రావడం సంతోషకరమని, నూతన గ్రామ పంచాయితీ భవన నిర్మాణం , సీసీ రోడ్ల నిర్మాణం నాణ్యత ప్రమాణాలతో చేయాలని వీలైనంత త్వరగా ప్రారంభించి పూర్తయ్యేటట్లు సంబంధిత అధికారులు కాంట్రాక్టర్లు చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తూర్పాటి అంజయ్య, జెడ్పిటిసి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి, పిఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, పి ఆర్ ఏ ఈ యుగంధర్, స్పెషల్ ఆఫీసర్ ప్రభాకర్, పంచాయత్ సెక్రటరీ మౌనిక, సీనియర్ నాయకులు నిరంజన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, సుంచు సంతోష్, నరేందర్ రెడ్డి, సోమా రాజశేఖర్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## తపాల శాఖ అందించే సేవలు అనేకం

- చిన్న తరహా పెట్టుబడిదారులకు వరం
-తాండూర్ తపాలా శాఖ ఇన్స్పెక్టర్ రాకేష్ రెడ్డి



**తాండూర్ ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి :** తపాల శాఖ ద్వారా అందించే అనేక పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తాండూర్ తపాలా శాఖ సబ్ డివిజనల్ ఇన్స్పెక్టర్ రాకేష్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది పేదలు పొదుపు చేయడంలో ఇబ్బందులు పడుతుంటారని చెప్పారు. తపాల శాఖ అందించే అతి తక్కువ పెట్టుబడులతో ఎంతో లాభదాయకంగా ఉంటుందన్నారు. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ తపాలా శాఖలో సేవింగ్ ఖాతాలు ప్రారంభించాలని సూచించారు. అదేవిదంగా మైనర్లు 18 ఏళ్ల లోపు వయస్సు వారు ఉంటే ఇద్దరూ జాయింట్ అకౌంట్ సదుపాయం ఉందన్నారు. అదేవిధంగా రికరింగ్ డిపాజిట్, టైం డిపాజిట్, తపాలా శాఖలో పెట్టుబడులతో నెలవారీగా ఆదాయం పొందే సదుపాయాలు సైతం ఉన్నాయన్నారు. సీనియర్ సిటిజన్స్ లక్ష రూపాయలు డిపాజిట్ చేస్తే మూడు నెలలకోసారి రూ 2050 రూపాయలు వడ్డీ రూపంలో చెల్లిస్తామన్నారు. మరిన్ని వివరాల కోసం తాండూర్ పట్టణంలోని ప్రధాన తపాలా శాఖ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు.



## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ

*జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజాస్ పటేల్


**మోమిన్ పేట్.ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి):** గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీలు ప్రభుత్వం ఇస్తామని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగిందని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎజాజ్ పటేల్ పేర్కొన్నారు మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం నాలుగు గ్యారెంటీ అమలకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అన్నారు అందులో భాగంగా గృహ వినియోగదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని ఇచ్చిన హామీ ప్రకారం ఇంటింటికి తిరిగి ప్రజల వివరాలను విద్యుత్ అధికారులతో కలిసి సేకరించడం జరిగింది అన్నారు. వచ్చే వారంలో గ్యాస్ సిలిండర్ ని 500 అందిస్తామని కూడా ముఖ్య మంత్రి ప్రకటించడం జరిగింది. వంద లో మిగతా రెండు హామీలు కూడా నెరవేరుస్తామని తెలియజేయడం జరిగింది రైతు రుణమాఫీ ఇచ్చిన మాట ప్రకారం త్వరలో మాపి ప్రకటిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని అన్నారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందన్నారు.

## గంటి సురేష్‌కు శుభాకాంక్షలు వెల్లువ



**కొడంగల్ ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి న్యూస్ :**తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం వికారాబాద్ జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన గంటి సురేష్ కుమార్ కు కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో గల ఫేమస్ హోటల్ దగ్గర అభిమానులు ఘనంగా శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.అభిమాని షాకీర్ మాట్లాడుతూ గంటి సురేష్ కుమార్‌కు పార్టీలో సముచిత స్థానం దక్కడం చాలా అభినందనీయమని ముున్ముందు మరెన్నో పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నామని శుభాకాంక్షలు తెలియజేశారు . కార్యక్రమంలో మున్నా పటేల్, చిన్న చారీ ,రవి నాయక్, రమేష్ నాయక్, హరి నాయక్, బాబు నాయక్, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా శివపార్వతుల కళ్యాణోత్సవం



*భక్తులకు అన్నదాన ప్రసాదాలు

**తాండూర్ ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి :** తాండూరు మండలం బిజ్వార్ గ్రామంలో వెలసిన శ్రీ మల్లికార్జున దేవాలయము లో గురువారం రోజు ఆలయ నిర్వాహకులు కిష్టప్ప ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. భాజా భజంత్రీలతో వేదమంత్రాల సాక్షిగా స్వామివారి పల్లకి సేవ కళ్యాణోత్సవం జరిగింది.ఒగ్గు కథ కళాకారుడు నాగులపల్లి నరసింహ బృందం చే డోలు వాయిద్యాలతో నృత్య ప్రదర్శన నిర్వహించారు.ఈ కళ్యాణోత్సవ కార్యక్రమానికి తాండూర్ యాలాల పెద్దమ్మ మండలాలకు చెందిన భక్తులు భారీగా తరలివచ్చారు. బంధువులు భక్తులు పాల్గొన్నారు.

## బీజేపీ విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయండి



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 22(ప్రజాజ్యోతి ):** మహబూబాబాద్ జిల్లా బీజేపీ సమావేశం గురువారం పార్టీ కార్యాయాలములో జిల్లా అధ్యక్షుడు యలమంచిలి వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో జరిగింది అతను నూతన కమిటీని పరిచయం చేసుకొన్నారు. విజయ సంకల్పయాత్ర విజయవంతం చేయాలనిమరో సారి నరేంద్రమోడీనే ప్రధానిని చేయాలని అతనితోనే దేశం అభివృద్ధి చెందుతాదని అయన అన్నారు 25వ తేదీన భద్రాచలంలో బయలుదేరి డోర్నకల్ నెల్లికుదురు మహబూబాబాద్ కి 28వ తేదీన వొచ్చి యాత్ర వెళ్ళునని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిలు మోసంగి మురళి నాయిని ధర్మారెడ్డిఓబీసీ జిల్లా అధ్యక్షులు పైండ్ల శ్రీనివాస్ ఉపాధ్యక్షులు తోట సంపత్ తుంపెల్లి శ్రీనివాస్ బానోత్ కృష్ణ కార్యదర్శులు చిట్టీమల్ల శ్రీను ధర్మారపు వెంకన్న మాధవపెద్ది జయశ్రీ రాముడుగు వెంకటాచారీ కోశాధికారి వోలం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి నూతన తహశీల్దార్ సీతారాంను కలిసిన వికలాంగులు



**మల్కాజిగిరి,ఫిబ్రవరి22, (ప్రజాజ్యోతి):** మల్కాజిగిరి నూతన తహశీల్దార్ గా బాధ్యత లు చేపట్టిన సీతారాం ను గురువారం వికలాంగులు మర్యాద పూర్వకంగా కలిశారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్య క్షుడు ఎన్.వినయ్ ఆధ్వ ర్యంలో సాక్ష్యం నేషనల్ ఆర్గనై జేషన్ ఆఫ్ కొలాబ రేషన్ విత్ డిసేబుల్ పర్సన్స్ మెంబర్ అర్. కృష్ణ నాయక్ తదితరులు నూతన తహశీల్దార్ కె.సీతారాంను పూలబొకే శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తమ సమస్యలను పరిష్కరిం చాలని కోరుతూ ఆయన కు వినతి పత్రం అందజే శారు. వికలాంగులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, ప్రభుత్వ స్థలంలో పక్క ఇండ్లు నిర్మించాలని వారు కోరారు. వికలాంగులు మీటింగ్ పెట్టుకోడానికి ప్రభుత్వ స్థలంలో బిల్డింగ్ నిర్మించి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్. సోను, బి.రజిత, పి.శ్రీనివాస్ గౌడ్ తదిత రులు పాల్గొన్నారు.

## టిఎస్ ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు రమేష్ మహారాజ్ కు ఘన సన్మానం

* రాష్ట్ర స్థాయి పదవితో కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్
* మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డాక్టర్ సంపత్ కుమార్

**తాండూర్ ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యుడిగా రమేష్ మహారాజ్ కు పదవి రావడం సంతోషకరమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ సంపత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం రోజు పట్టణ శివారులోని సిండికేట్ లో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు రమేష్ మహారాజ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డాక్టర్ సంపత్ కుమార్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. ఇటి కార్యక్రమంలో యాలాల మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అనిల్ కుమార్, భీంశెట్టి, తాండూర్ నియోజకవర్గ బి బ్లాక్ అధ్యక్షుడు లొంక నర్సింలు, నాయకులు అలంకార్, శ్రీనివాస్, యువ నాయకులు శ్రీకాంత్ రెడ్డి,నర్సిములు తదితరులు పాల్గొన్నారు.



## టాస్క్ సంస్థ ఆధ్వర్యంలో జాగృతి డిగ్రీ పీజీ కళాశాలలో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్

భువనగిరి,ఫిబ్రవరి 22(ప్రజాజ్యోతి):

భువనగిరి పట్టణంలోని జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో టాస్క్ సంస్థ ద్వారా,ఈ వేస్ట్ మేనేజ్మెంట్ అనే అంశం పై విద్యార్థులకు



అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవేస్ట్ వలన కలిగే అనర్థాలు,దుష్ప్ర భావాలను పవర్ పాయింట్, ప్రెజెంటేషన్,ద్వారావిద్యార్థులకు వివరించారు.అంతే కాకుండా ఈ వేస్ట్ రీసైక్లింగ్ ద్వారా ఉన్నటువంటి అనేక రకాల వ్యాపార ఉపాధి అవకాశాలను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్,మణిపాల్ రెడ్డి అకాడమి కో,ఆర్డినేటర్ నవీన్ అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి అనుగ్రహం పొందాలి

–దేవరకొండ మాజీ శాసన సభ్యులు రవీంద్రకుమార్

కొండ మల్లేపల్లి ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి)

రేణుకా ఎల్లమ్మ తల్లి దేవాలయ తొలి వార్షికోత్సవం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్. గురువారం రోజు కొండమల్లెపల్లి పట్టణంలో రేణుకా





ఎల్లమ్మ తల్లి దేవాలయ తొలి వార్షికోత్సవం కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.... .దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని అయన తెలిపారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని అయన అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గారిని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు కుంభం శ్రీనివాస్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు రమావత్ తూలిసిరం,రమావత్ దిప్ల,నేనావత్ భద్రు,రమేష్,బొడ్డుపల్లి కృష్ణ,జోహర్లాల్,ఆలయ వ్యవస్థాపకులు సాల్వది ధనిష్ఠ –సుశీల,తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గ ఆలయంలో ప్రత్యేక పూజలు

శివరాత్రి ఏర్పాట్ల పరిశీలన చేసిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 22, ( ప్రజా జ్యోతి ):

నియోజకవర్గ పరిధిలోని అడవి దేవులపల్లి మండల కేంద్రంలో కొలువైయున్న కనకదుర్గ అమ్మవారి ఆలయంలో గురువారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ )ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవాలయం ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పూజారులు,ఆలయ కమిటీ ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు. శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడవిదేవులపల్లి మండల పార్టీ అధ్యక్షుడు బాలు నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**మహా శివ రాత్రి ఏర్పాట్ల పరిశీలన:**

త్వరలో రాబోయే మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గంలోని కృష్ణా తీరంలో వెలిసిన యున్న దేవాలయాలలో





మహాశివరాత్రి ఏర్పాట్లను పరిశీలించారు. ముందుగా అడవిదేవులపల్లి శివారు కృష్ణ తీర బౌద్ధంపాడు వద్ద ఉన్న పంచ మహా క్షేత్రాలను సందర్శించారు. అనంతరం దామరచర్ల మండలంలోని వాడపల్లి కృష్ణ మూసి సంగమ క్షేత్రం వద్ద తెలిసియున్న శ్రీ మీనాక్షి అగస్త్యేశ్వర స్వామి, లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రాలను సందర్శించారు. మహాశివరాత్రి సందర్భంగా ఆయా క్షేత్రాలకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి వేలాదిగా భక్తులు తరలివస్తారు. వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అధికారులను, ఆలయ కమిటీని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శివాలయ ఆలయ కమిటీ చైర్మన్ కొందుటి సిద్దయ్య, బుజ్జి, మాజీ సర్పంచులు ఎల్ వి సత్యనారాయణ, సుబ్బయ్య, బంటు కిరణ్,వేణు,ఆనంద్ బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# బియ్యం మాకే అమ్మాలి

బయట అమ్మితే కార్డ్ తీసేయిస్తాం

కొందరు డీలర్ల బెదిరింపులు

పక్కదారి పడుతున్న పిడిఎస్ బియ్యం

మామూళ్ల మత్తులో అధికారుల పర్యవేక్షణ లోపం

దిగుమతి జరగగానే బస్తాలు మాయం..?

**పిడిఎస్ బియ్యం.... పేదవారి కడుపు నింపేందుకు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న బియ్యం.... పోషకాహార విలువలు పెంచేందుకు ఇటీవల ఫోర్టిఫైడ్ రైస్ గా పలు మినరల్స్ యాడ్ చేసి మరీ ప్రభుత్వం లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నారు..... అయినప్పటికీ ఈ ప్రజా పంపిణీ బియ్యం కేవలం 20 శాతం మంది ప్రజలు మాత్రమే వినియోగించుకుంటుండగా..... మిగతా 80శాతం బియ్యం అంతా బ్లాక్ మార్కెట్ కి చేరుతుంది.... ఈ వ్యాపారం లాభసాటి గా ఉండటంతో... దళారులు మాఫియాగా ఏర్పడి పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తూ అనతి కాలం లోనే లక్షలు దండుకుంటున్నారు..... జోరుగా సాగుతున్న ఈ దందా సివిల్ సప్లై అధికారులు,కొందరు పోలీస్ అధికారులకు నెలవారీ మామూళ్ళ రూపంలో జేబులు నింపే కల్పతరువుగా మారిందనేది బహిరంగ రహస్యమే... గతంలో రేషన్ షాప్ నుండి బియ్యం తీసుకువచ్చిన లబ్ధిదారుల నుండి దళారులు కొనుగోలు చేసి తిరిగి కొందరు వ్యాపారులకు,మిల్లర్స్ కు విక్రయించేవారు... వారి అక్రమార్జన చూసి కన్ను కుట్టిన కొంతమంది డీలర్లు.... ఏకంగా వారే దళారులుగా మారి లబ్ధిదారుల నుండి నేరుగా బియాన్ని కొనుగోలు చేస్తున్నారు... మరికొందరు ఇంకో అడుగు ముందుకు వేసి.... బియ్యం బదులు నగదు ముట్ట చెబుతున్నారని.... పైగా తమకు అమ్మకుండా... దళారులకు విక్రయిస్తే మీ కార్డులు క్యాన్సిల్ చేయిస్తామంటూ.... బెదిరించి మరి లబ్ధిదారుల వద్ద బియ్యం కొనుగోలు చేస్తున్నారని కొందరు డీలర్ల పై పెద్ద ఎత్తున ఆరోపణ వ్యక్తం అవుతున్నాయి. మిర్యాలగూడ నియోజకవర్గంలో పిడిఎస్ బియ్యం దందా మూడు లారీలు....ముప్పై లోడ్ లు అన్నచందంగా కొనసాగుతుంది. నెలవారి మామూళ్ల మత్తులో డీలర్ల పై సంబంధిత అధికారుల పర్యవేక్షణ కొరవడంతో... కొందరు డీలర్లు అక్రమార్జనకు అలవాటు పడి పిడిఎస్ బియ్యం దందాకు తెరలేపారని సమాచారం.**

మిర్యాలగూడ, ఫిబ్రవరి 22, ( ప్రజా జ్యోతి ):

మిర్యాలగూడ నియోజకవర్గంలో దామరచర్ల,మాడుగులపల్లి, వేములపల్లి, అడవిదేవులపల్లి మండలాలలో కొన్ని గ్రామాలు పక్క జిల్లాలకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సరిహద్దున ఉండడంతో రాత్రికి రాత్రి వాహనాలపై సరుకు దాటిస్తున్నారని సమాచారం. ఆయా గ్రామాలలో కొందరు డీలర్లు షాపులకు సమీపంలో నే తమ బంధువులను నియమించి లబ్ధిదారుల నుండి బియ్యం కొనుగోలు చేస్తుండగా, మరికొందరు డీలర్లు లబ్ధిదారులకు అసలు బియ్యం పంపిణీ చేయకుండా నగదు ముట్ట చెబుతున్నట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. పైగా రేటు ఎక్కువ వస్తుందని బయట దళారులకు బియ్యం విక్రయిస్తే మీ కార్డు రద్దు చేయిస్తామంటూ బెదిరిస్తున్నారని కొందరు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. ఈ దందాలో ముఖ్యంగా దామరచర్ల మండలంలో నార్కట్ పల్లి – అద్దంకి రహదారి పక్కనున్న ఓ గ్రామానికి చెందిన డీలర్



కీలకపాత్ర పోషిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. సదరు డీలర్ మరి కొంతమంది డీలర్ల కు చెందిన సరుకును కూడా అతని షాప్ లోనే దిగుమతి చేసుకొని, రాత్రికి రాత్రే బియ్యం వ్యాపారులకు తరలిస్తున్నట్లు సమాచారం. రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ఎమ్ ఎల్ ఎస్ పాయింట్ నుండి బయలుదేరిన వాహనానికి జి పి ఎస్ సిస్టం ఉన్నప్పటికీ, ఎలాంటి తేడాలు రాకుండా సదరు కీలక డీలరు వద్ద సరుకును దిగుమతి చేస్తున్నట్లు సమాచారం. దిగుమతి జరిగిన మరునాడు రాత్రికి రాత్రే సగం లోడ్ బియ్యం బ్లాక్ మార్కెట్ కు తరలించి జేబులు నింపుకుంటున్నాడనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

కొన్ని నెలల క్రితం సదరు డీలర్ అక్రమ వ్యవహార తంతుపై పౌరసరఫరాల శాఖ అధికారులకు కొందరు సమాచారం ఇవ్వగా, ఆకస్మికంగా తనిఖీలు చేపట్టిన అధికారులు నిల్వ, పంపిణీ లలో తేడా ఉన్నట్లు, కొన్ని బస్తాల బియ్యం పక్కదారి పట్టినట్లు గుర్తించారని, వెంటనే సదరు డీలర్ తమ యూనియన్ నాయకులతో మాట్లాడి ఒత్తిడి తీసుకువచ్చి ముడుపులు ముట్టజెప్పి పంపినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎలాగూ మామూళ్లకు అధికారులు లొంగిపోయారని గ్రహించి నాటినుండి వారికి నెలవారి మామూళ్ళు అప్ప చెబుతూ తన అక్రమ వ్యవహారం కొనసాగిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు డీలర్లపై నిరంతర పర్యవేక్షణ చేస్తూ, పిడిఎస్ బియ్యం పక్కదారి పట్ట కుండా గట్టి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

నల్లగొండ ఫిబ్రవరి 22(ప్రజాజ్యోతి):

ఈ నెల 28 నుంచి మార్చి 19వ వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షలు, అలాగే మార్చి 18 నుండి ఏప్రిల్ 2 వరకు నిర్వహించే పదో తరగతి పరీక్షల్లో ఎలాంటి ఇబ్బందులు



తలెత్తకుండా పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షల నిర్వహణపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు సంబంధించి జిల్లాలో 50 పరీక్షా కేంద్రాల్లో 32, 895 మంది జనరల్, వొకేషనల్ విద్యార్థులు, 10వ తరగతికి సంబంధించి 473 పరీక్షా కేంద్రాల్లో 19,715 మంది విద్యార్థులు పరీక్షలు



రాయనున్నట్లు తెలిపారు. అధికారులకు కేటాయించిన విధులు బాధ్యతాయుతంగా నిర్వహించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను, పరీక్షా కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ విధించాలనీ అందుకు రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద పరిశుభ్రతతో పాటు, తాగునీటి వసతి కల్పించాలని మున్సిపల్ కమీషనర్లు, గ్రామ పంచాయతీ అధికారులకు సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో అత్యవసర మందులతో ప్రథమ చికిత్సా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనీ, ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ,పరీక్ష సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకునేందుకు అనుకూలంగా ఉండేలా అన్ని రూట్లలో ఆర్టీసీ బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులకు ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద జిరాక్స్ కేంద్రాలను మూసేయాలన్నారు. పరీక్షా కేంద్రాలలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్, అనుమతించరాదని తెలిపారు. ఈ సమావేశానికి అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి దస్రు నాయక్, జిల్లా విద్యాధికారి భిక్షపతి, ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ యూసఫ్ షరీఫ్, తదితరులు హాజరయ్యారు.

## ప్రతీ విద్యార్థి లక్ష్య సాధనతో కష్టపడి చదవాలి

ప్రిన్సిపల్ వైబి శ్యామలత, వ్యక్తిత్వ వికాస శిక్షకులు పూర్ణ శశికాంత్

తుంగతుర్తి,ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి)

ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకోని, లక్ష్య సాధనతో కష్టపడి చదివితేనే విజయం సాధించగలరని వ్యక్తిత్వ వికాస శిక్షకులు పూర్ణ శశికాంత్, ప్రిన్సిపాల్ వై బి శ్యామలత అన్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల



పాఠశాలలో గురువారం ప్రగతి శీల తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షులు పోలేపాక రామచంద్రు ఆధ్వర్యంలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.... ఇంత మంది విద్యార్థుల్లో ఒక డాక్టర్ కావాలన్నా, ఒక ఇంజనీర్ కావాలన్నా ,ఒక టీచర్ కావాలన్నా, ఒక లాయర్ కావాలన్నా,ఒక పోలీస్ కావాలన్నా, ప్రతి ఒక్క విద్యార్థి లక్ష్య సాధనతో కష్టపడి చదివితే సాధించవచ్చని , కష్టం,ఇష్టం, ప్రతిభ కనబడితేనే విద్యార్థులకు విజయావకాశాలు దక్కుతాయిని అన్నారు.విద్యార్థి దశ నుంచే ఉన్నత విలువలతో కష్టపడి మంచి స్థాయికి ఎదగాలని, భవిష్యత్తుకు ఆసరాగా నిలిచి ప్రతిభావంతులు గా నిలవాలని సూచించారు.విద్యార్థులు అనుకున్నది సాధించాలంటే మనస్సును అదుపులో ఉంచి పాఠశాల స్థాయి నుంచే ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకోని వాటి సాధనకు కృషిచేసి మంచి నైపుణ్యం ద్వారా లక్ష్యం సాధించి, ప్రతిభావంతులుగా నిలవాలన్నారు. విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా దృఢ సంకల్పంతో వాటిని అధిగమించి ఆసక్తి ఉన్న రంగాలలో ముందుకు సాగడం ద్వారా మంచి ప్రతిభావంతులు కావచ్చున్నారు. ఈ కార్యక్రమంలో పిపిఎల్ రాష్ట్ర అధ్యక్షులు మచ్చ నరసయ్య, జిల్లా సెక్రటరీ కొండగడుపుల ఎల్లయ్య, వైస్ ప్రిన్సిపాల్ స్రవంతి, బి వి నాయక్, హసీన, నాగలక్ష్మి, జ్యోతీ, వెంకటరమణ, అనూష, చంద్రకళ, వీరబాబు, దేవేందర్ తో పాటు తదితర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు

మఠంపల్లి ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి

మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న వేణుగోపాల స్వామి దేవస్థానం నందు స్వామివారి బ్రహ్మోత్సవాలులో భాగంగా రెండవ రోజు సుప్రభాత సేవ,స్వామివారికి అష్టోత్తర కలిశాభిషేకం, అలంకారం, సుదర్శన హోమం, బలిహరణ, నీరాజనం మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వినియోగము, కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమములో యజ్ఞాచార్యులు సాయి కుమారా చార్యులు,ఆలయ అర్చకులు నరగిరినాధుని రామ కృష్ణమచార్యులు,శ్రీనివాసా చార్యులు,ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ సింగారపు సైదులు,కమిటీ సభ్యులు,ఈఓ,సిబ్బంది గోవిందరెడ్డి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## పార్లమెంట్ ఎన్నికలలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

నల్లగొండ ఫిబ్రవరి 22(ప్రజాజ్యోతి):

రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు.

గురువారం ఆయన కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఉదయాదిత్యా భవన్లో నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిస్టికల్ సర్వేలేన్స్, వీడియో సర్వెలెన్స్, వీడియో వ్యూయింగ్ బృందాలు, తహశీల్దార్లు, ఎంపిడిఓ లకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి పై నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు అధికారులు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణ లో భాగంగా ఎన్నికల మార్గదర్శకాలు, నియమావళిపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, వివిధ బృందాలకు కేటాయించిన



విధులు, నియమ నిబంధనలను తు. చ. తప్పక పాటిస్తూ క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ఎప్పటికప్పుడు పరిస్థితులను అంచనా వేస్తూ, ఉన్నతాధికారులకు తగిన సమాచారం అందించాలని చెప్పారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించే సమయంలో జిల్లా స్థాయి నోడల్ అధికారులను సంప్రదించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి లో భాగంగా ఎన్నికల సంఘం సూచించిన యాప్ లు, ఆన్లైన్ విధానం పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తే తీసుకునే చర్యలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుండి ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుందని, కోడ్ అమలులోకి రాగానే నిర్వహించే విధుల పట్ల పూర్తి అవగాహన ఉండాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలులో భాగంగా మద్యం, డబ్బు అక్రమ పంపిణీ పై ప్రత్యేక దృష్టి సారించాలి అన్నారు. అసెంబ్లీ ఎన్నికలు మాదిరిగానే పార్లమెంటు ఎన్నికలను సైతం సమర్థవంతంగా పూర్తి చేయుటకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు. ఈ శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె. శ్రీనివాస్, ఆర్డీవోలు రవి, చెన్నయ్య, దామోదర్, ఎంసిసి నోడల్ ఆఫీసర్, జడ్పీ సీఈఓ శ్రీనివాసరావు, శిక్షణ నోడల్ ఆఫీసర్ హుస్సేన్ బాబు, తాసిల్దారులు, ఎంపీడీవోలు, వివిధ టీముల అధికారులు, వ్యయ పరిశీలకులు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి, విధులు, ఏర్పాట్లు, తదితర విషయాలపై జిల్లా స్థాయి ట్రైనర్స్ తరాల పరమేశ్, సోమయ్య లు అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు.

## గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన ఎంపీడీవో





**రుద్రూర్, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండలంలోని అంబం(ఆర్) గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని గురువారం ఎంపీడిఓ సురేష్ బాబు సందర్శించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలోని పలు రికార్డులను ఆయన పరిశీలించారు. అనంతరం ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అదేవిధంగా అక్బర్ నగర్ గ్రామంలో గల గ్రామ పంచాయతీ కార్యాలయం, నర్సరీ , పల్లె ప్రకృతి వనం, అంగన్ వాడి కేంద్రాన్ని, సంస్కార్ ఆశ్రమాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఎంపిడిఓ సురేష్ బాబును శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో ఎంపిఓ సాయిలు, ఏపిఓ మనోహర్, ఎంపిటిసి లక్ష్మి గంగారాం, అక్బర్ నగర్ గ్రామ మాజీ సర్పంచ్ తిగుళ్ళ గంగామణి వరప్రసాద్, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ హన్మండ్లు, కారోబార్ శ్రీకాంత్, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో సర్పంచ్, పలువురి చేరిక

### – సర్పంచులు ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే



**రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 22 :** బోధన్ శాసనసభ్యులు పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి సమక్షంలో రెంజల్ మండలంలోని కిషన్ తండా సర్పంచ్ జాదవ్ జమున, ఆమె భర్త విజయ్ లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం రెంజల్ మండలంలో ఎమ్మెల్యే పర్యటన సందర్భంగా కిషన్ తాండ పర్యటించగా ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి సర్పంచ్ దంపతులు చేరారు. కునేపల్లి లో సర్పంచ్ భర్త రోడ్డ లింగం, వివిధ పార్టీలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో లోని గ్యారంటీలను అమలు చేస్తూ అభివృద్ధికి కృషి చేస్తున్నందుకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ధనుంజయ్, కాంగ్రెస్ నాయకులు జావిదోద్దీన్,సాయ రెడ్డి,మోహన్, మోతీరామ్,పూల్ సింగ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## అంగరంగ వైభవంగా ఆలయ విగ్ర ప్రతిష్టాప మహోత్సవ వేడుకలు





**రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 22 :** మండలంలోని బాగేపల్లి లో గత మూడు రోజుల నుండి అంగరంగ వైభవంగా ఆలయ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాన్ని కన్నుల పండుగ ఘనంగా నిర్వహించారు. మంగళవారం రోజున వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య భాజ భజంత్రీల నడుమ, యజ్ఞోమ పూజ కార్యక్రమాలతో దేవత మూర్తుల విగ్రహ ఊరేగింపు, బుధవారం రోజున దేవత విగ్రహమూర్తులకు జలధివాసము, ధాన్య దివాసము, ఫలదివాసము అభిషేకాలను చేపట్టారు. గురువారం రోజున ఉదయం నుండి వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ శ్రీశ్రీశ్రీ విద్యానంద భారతి స్వామి హంపి పీఠాధిపతులు, శ్రీశ్రీశ్రీ పిట్ల కృష్ణా మహారాజ్ మల్లారం స్వామి లతో కలిసి సీతారామచంద్రమూర్తి, హనుమాన్, నవగ్రహ, శివలింగ, విగ్ర ప్రతిష్టాపనలు ఆలయ శిఖర ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. విగ్రహ ప్రతిష్టాపన తర్వాత ప్రాణ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని వేద పండితులు నిర్వహించారు. పూర్ణాహుతితో కార్యక్రమాన్ని ముగింపు చేపట్టారు. అనంతరం భక్తుల సౌకర్యార్థం మేరకు దర్శనం కల్పించి, అన్నప్రసాదరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పాముల సాయిలు, ఆలయ కమిటీ నిర్వాహకులు గోపాల్, సాయ గౌడ్, గ్రామస్తులు సాయిబాబా గౌడ్, సురేందర్ గౌడ్, గోపి, సుదర్శన్, అబ్బయ్య, పోశెట్టి, చిన్నయ్య, సాయిలు, రవి గౌడ్, మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బైక్ నుంచి పడిన యువకుడు చికిత్స పొందుతు మృతి



**(నందిపేట్ ప్రజాజ్యోతి)** తలకు బలమైన గాయం కావడం తో జిల్లా కేంద్ర ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అబ్దుల్ అహ్మద్ (33) గురువారం మరణించడు. స్థానికులు చెప్పిన విషయాల ప్రకరం పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి, నందిపేట మండల కేంద్రానికి చెందిన అబ్దుల్ అహ్మద్ సోమవారం తాసిల్ కార్యాలయానికి వెళ్లే దారిలో గుంతలు తప్పించే ప్రయత్నంలో బైక్ నుండి పడడంతో తలకు తీవ్ర గాయాలయిన అతనిని దారిన పోయేవారు చూసి అంబులెన్స్ లో చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించరు. ప్రభుత్వ డాక్టర్లు పరీక్షలు నిర్వహించి పరిస్థితి విషమంగా ఉందని వెంటిలేటర్ పై ఉంచి గత రెండు రోజులుగా చికిత్సల అందిస్తున్నరు. అయితే గురువారం ఉదయం అహ్మద్ మరణించాడని డాక్టర్లు ధ్రువీకరించారు. దిగ్భ్రాంత వార్త తో కుటుంబ సభ్యులు శోక సముద్రం లో మునిగారు, మృతునికి భార్య, 8 సంవత్సరాల బాబు ఉన్నాడు. అతని సోదరుడు సర్వర్ ( మున్న స్నేక్ రెస్క్యూర్) కు పలువురు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## నీటి సౌకర్యం కోసం బోరు మోటర్ బిగింపు



**సదాశివనగర్,ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి)** సదాశివనగర్ మండల కేంద్రంలోని పాత పోస్ట్ ఆఫీస్ వద్ద జహీరాబాద్ ఎంపీ బిబి పాటిల్ నిధులతో సర్పంచ్ బద్దం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బోరు మోటర్ గురువారం బిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీపీ నిధులతో నీటి సౌకర్యం కోసం బోరు తవ్వకం చేసి,బోరు మోటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ వంకాయల రవి ముదిరాజ్,సొసైటీ చైర్మన్ కమలాకర్ రావు, మండల కోఆప్షన్ సభ్యుడు అల్తాఫ్,వార్డ్ సభ్యులు పెసరి సాయిలు, వంగిటి సంతోష్ రెడ్డి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పోలీస్ బాల్ రెడ్డి, కొమ్ము సాయిలు,మరకంటి దాకయ్య,చిందం రమేష్,పున్నం రాజయ్య, వడ్ల బాలరాజు,జోగిని పెద్ద నర్సయ్య, హెచ్ రవి,వంగిటి రమేష్ రెడ్డి, జోగిని రాజయ్య,సాయిలుతదితరులు ఉన్నారు. ఎంపీ బీబీ పాటిల్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## రైతు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

### – మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



**రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 22 :** రైతుల కష్టాలను మరియు సమస్యలను కొన్ని రోజుల్లో పరిష్కారం చేయడం జరుగుతుందని బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం రెంజల్ మండలంలోని కళ్యాపూర్, కూనేపల్లి, బాగేపల్లి గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా రైతులతో, మహిళలతో ఆయన మాట్లాడుతూ... రైతుల సమస్యలు పరిష్కారం కావాలంటే ధరణిని వెంటనే రద్దు చేసేందుకై ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందన్నారు. త్వరలోనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ కూడా చేయటం జరుగుతుందని అన్నారు. ధరణి వల్ల రైతులకు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటిని పరిష్కారం చేసి, గతంలో ఉన్నటువంటి విధంగానే నిర్వర్తిస్తామన్నారు. విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో మంచి విద్యను అందించేందుకు రాబోయే విద్యాసంస్థలలో పాఠశాలలకు కావలసిన సౌకర్యాలు అన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఏర్పాటు చేస్తున్న బడుల్లోనే విద్యార్థులను చదువుకునేలా చేయాలని అధికారులకు ఆదేశించారు. కునేపల్లిలోని పాఠశాలలో వచ్చే కాలువ నీళ్ల పరిస్థితిని పరిశీలించారు. అనంతరం బాగేపల్లి గ్రామంలో చేపట్టినటువంటి శ్రీ రామచంద్ర మూర్తి విగ్ర ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పాల్గొని పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, మాజీ, ఎంపీపీ మోవీన్ ఖాన్, మాజీ జెడ్పిటిసి నాగభూషణ్ రెడ్డి, మాజీ సర్పంచులు జావిద్, రమేష్ కుమార్, మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు ధనుంజయ్, కిషన్ సెల్ మండల అధ్యక్షులు ఆగంటి సురేందర్ గౌడ్, కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు కార్తీక్, మాజీ ఉప అధ్యక్షులు సాయ రెడ్డి, జిల్లా,మండల కాంగ్రెస్ నాయకులు తహర్బిన్, అంతిరెడ్డి రాజిరెడ్డి, పులి శ్రీనివాస్, సాయిబాబా గౌడ్, ఓడ్డెక్క మోహన్, నీరడి సాయిలు, శ్రీనివాస్ గౌడ్, నితిన్, రాకేష్, పోచయ్య, భూమయ్య, శ్రీకాంత్, కృష్ణ సాయినాథ్, శ్రీనివాస్, లక్ష్మణ్, శీను, లింగం, విజయ్, సాయ గౌడ్, రాజు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## విద్యార్థి భవిష్యత్తుకు పదో తరగతి పునాది

### – మండల విద్యాశాఖాధికారి వెంకటేశం



**నాగిరెడ్డిపేట ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి)** విద్యార్థులు లక్ష్యా లను ఎంచుకొని, భవిష్యత్‌లో ఉన్నత స్థానంలో స్థిరపడేందుకు పునాది వేసుకోవాలని, ఇందుకు పదవ తరగతి కీలకమని మండల విద్యాశాఖాధికారి వెంకటేశం అన్నారు గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాల్తుమ్మెదలో పదో తరగతి విద్యార్థులతో ప్రేరణ కార్యక్రమాన్ని నిర్వహించారు అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని అందులోనూ ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో స్థిరపడేందుకు పదవ తరగతి ముఖ్య ఘట్టంగా నిలుస్తుందని పేర్కొన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు వార్షిక పరీక్షల కోసం చక్కగా చదువుతూ పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని సూచించారు. చదువును కష్టం అని భావించకుండా, ప్రతి నిమిషాన్ని ఆస్వాదిస్తూ ఇష్టపడి చదివితే అత్యున్నత ఫలితాలు సాధించవచ్చని అన్నారు. విద్యార్థులు పరీక్షల పట్ల భయాన్ని ఆందోళనను గురికావద్దని పరీక్షలను ఏ విధంగా రాస్తే మంచి మార్కులు వస్తాయో విద్యార్థులకు వివరించారు భయాన్ని వీడిన నాడే పరీక్షలలో విజయం సాధించడం జరుగుతుందని విద్యార్థుల జీవితాల్లో పదో తరగతి తర్వాత వేసే అడుగు చాలా కీలకమైనది, దాదాపు భవిష్యత్తు మొత్తం ఇక్కడే నిర్ణయమైపోతుంది అని విద్యార్థులకు ప్రేరణ కల్పించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు పరమేశ్వర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి

### – జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కామారెడ్డి జిల్లా ప్రజా జ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 22.** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చీఫ్ సూపెరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులకు సూచించారు. ఈ నెల 28 నుండి మార్చి 19 వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాన్నం 12 గంటల వరకు కొనసాగనున్న ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ పరీక్షల నిర్వహణపై గురువారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలోఅధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విధులు కేటాయించిన అధికారులు వెంటనే ఆయా పరీక్షా కంద్రాలను సందర్శించి ఫర్నీచర్, విద్యుత్, మంచినీరు, వెలుతురు వంటి మౌలిక సదుపాయాలును పరిశీలించి ఏమైనా లోటుపాట్లు ఉంటె తెలిపితే తగు చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్టీసీ బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవడంతో పాటు పరీక్షా కేంద్రాలవద్ద ప్రథమ చికిత్స ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జిల్లాలో ప్రథమ,ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 19,509 మంది పరీక్షలు వ్రాయనున్నారని, ఇందుకోసం 37 కేంద్రాలలో పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. సి.సి.కేమేర్లలో నిఘాలో పరీక్షలు కొనసాగుతాయని, ఎటువంటి మాల్ ప్రాక్టీస్, దుర్వినియోగాలకు అవకాశం ఇవ్వకుండా పరీక్షలు సజావుగా నిర్వహించాలన్నారు. అధికారులకు ఇచ్చిన బుక్ లెట్ లోని మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తూ విద్యార్థులకు నిర్ధారిత సమయంలో ప్రశ్నల పత్రాలు, జవాబు పత్రాలు, అందించాలని, వాటిపై విద్యార్థులు హాల్ టికెట్ సరిగ్గా వేసేలా ఇన్విజిలేటర్ సంతకం చేసేలా చూడాలన్నారు. విద్యార్థులు గంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా చూడాలని, ఉదయం 9.00 గంటల తరువాత పరీక్షా కేంద్రానికి అనుమతించవద్దని స్పష్టం చేశారు. స్మార్ట్ ఫోన్లు, మొబైల్స్, స్మార్ట్ వాచీలు తదితర ఎలక్ట్రానిక్ గాడ్జెస్ పరీక్షా కేంద్రాలలో అనుమతించబడవని అన్నారు.. సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తాయన్నారు. జవాబుపత్రాలను క్లోస్డ్ కంటైనెర్ లో తరలించేలా చూడాలని తపాలా శాఖకు సూచించారు. పరీక్షా కేంద్రాలకు సమీపంలో జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలనీ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం, పరీక్షల విభాగం అధికారులు, చీఫ్ సూపెరింటెండెంట్లు, శాఖాపర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీజ్ చేసిన ఇసుకకు వేలం పాట



**రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 22 :** అక్రమంగా తరలిస్తున్న ఇసుకను సీట్ చేసిన దానికి వేలంపాట నిర్వహించినట్లు తాహసిల్దార్ ఎంఏ కలీం తెలిపారు. గురువారం తాహాసిల్దార్ కార్యాలయంలో ఇసుక కు వేలంపాట నిర్వహించగా ముగ్గురు వ్యాపారస్తులు పాల్గొన్నారు. రెండు ట్రాక్టర్ల మూడు టిప్పర్ల ఇసుకను వేలంపాట నిర్వహించగ 24200కు వ్యాపారస్తుడు దక్కించుకున్నట్లు తాహసిల్దార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ హాలియా, కార్యాలయ సిబ్బంది, వ్యాపారస్తులున్నారు.

## జేఏసీ వ్యవస్థాపక చైర్మన్‌కు సన్మానం



**సదాశివనగర్,ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి)** మలిదశ తెలంగాణ ఉద్యమ రథసారథి,ఉస్మానియా యూనివర్సిటీ కీర్తి కిరీటంలో కలికితురాయి,ఓయూ టీఎస్ జేఏసి వ్యవస్థాపక చైర్మన్ తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పిడమర్తి రవికి స్వాగతం పలికి శాలువాతో సత్కరించినట్లు తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమ రాష్ట్ర నాయకుడు ,ఎస్సీ సెల్ కామారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు బంటు భూమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాకు వచ్చిన సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీమహిళా మోర్చ రాష్ట్ర కార్యదర్శిగా భక్కి సంధ్య బాల్ రాజు

**రాజంపేట్ ఫిబ్రవరి 22(ప్రజాజ్యోతి):** కామారెడ్డి నియోజకవర్గం రాజంపేట మండలం శివాయిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప



సర్పంచ్ బక్కి సంధ్య బాల్ రాజ్ బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తున్నట్లు మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పా రెడ్డి ప్రకటన విడుదల చేయటం జరిగింది. బక్కి సంధ్య గతంలో రాజంపేట మండలం శివాయిపల్లి గ్రామనికి మొన్నటి వరకు ఉప సర్పంచ్ గా వ్యవహరించారు. బీజేపీ మహిళా మోర్చా రాజంపేట మండల అధ్యక్షురాలిగా,కామారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గా పని చేసి ఇప్పుడు నూతనంగా రాష్ట్ర కార్యదర్శి గా భాధ్యత తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బక్కి సంధ్య మాట్లాడుతూ.. మహిళ మోర్చరాష్ట్ర కార్యదర్శిగా నన్ను నియమించిన రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పరెడ్డికి,నా పై నమ్మకంతో ఈ భాధ్యత ఇచ్చిన కామారెడ్డి శాసన సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకటరమణ రెడ్డికి,పార్టీలోచేరిన రోజు నుండి వెన్నంటి ఉండి ప్రోత్సహిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణ తారకి ప్రత్యేక ధన్యవాదాలు అని,నాకు ఇచ్చిన ఈ బాధ్యతను శక్తి వంచన లేకుండా పార్టీ కోసం పని చేస్తానని,కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి మహిళలకు చెప్పి రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో మోదీ గారి నాయకత్వములో పని చేస్తానని అన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకోవడంలో,క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతం కావటం కోసం శాసన సభ్యులు వెంకటరమణ రెడ్డితో కలిసి పని చేస్తానని అన్నారు.

## 28న మండల ప్రజా పరిషత్ అధ్యక్షుని ఎన్నిక



**నాగిరెడ్డిపేట్ ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి)** నాగిరెడ్డిపేట్ మండల ప్రజా పరిషత్ అధ్యక్షుని ఎన్నిక ఫిబ్రవరి 28వ తేదీ ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయం నందు నిర్వహించడం జరుగుతుందని ఏడిఏ వీరస్వామి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా ఏడిఏ వీరస్వామి నియమించిందని ఆయన తెలిపారు. ఈ ఎన్నికకు మండలంలోని ఎంపీటీసీలు,ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని అయన తెలిపారు

# రైతులకు మెరుగైన సేవలే లక్ష్యం

**నిజామాబాద్ ఆర్ఏం శ్రీనివాస్**



**జహీరాబాద్, ఫిబ్రవరి 22( ప్రజా జ్యోతి న్యూస్)** నియోజకవర్గ మండలంలోని మల్చేల్మా గ్రామంలో గల కెనరాబ్యాంక్ నూతన భవనాన్ని నిజామాబాద్ రీజనల్ హెడ్ బి శ్రీనివాస్ స్థానిక కెనరా బ్యాంక్ మేనేజర్ పట్లోళ్ల అరవింద్ రావుతో కలిసి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. కెనరా బ్యాంక్ మల్చేల్మా మేనేజర్ అరవింద్ కుమార్ మాట్లాడుతూ మేరుగైన నెట్ బ్యాంకింగ్ వ్యవస్థతో నూతన ఖాతా దారులను ఆకర్షించి ప్రజల అవసరాల నిమిత్తం అన్ని రకాల సేవలను అందు బాటులోకి తీసుకొస్తామని, గతంలో రైతులు తీసుకున్న పంట రుణాలను సకాలంలో రెన్యూవల్ చేసుకొంటే వడ్డీ రాయితీ పొందవచ్చని అన్నారు. ఈ సందర్భంగా సంగరెడ్డి జిల్లా లిడ్ బ్యాంక్ మేనేజర్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలు విస్తరించినప్పుడే ప్రజలకు బ్యాంకింగ్ సౌకర్యాలపై నమ్మకం ఏర్పడుతుందని, ఆన్లైన్ బ్యాంకింగ్, డెబిట్, క్రెడిట్ కార్డు వంటి సౌకర్యాలు కల్పించి అధిక శాతం మంది ఖాతాలు కలిగి ఉండేటట్టు చర్యలు తీసుకొంటమని, రైతులు బ్యాంకుల్లో తీసుకున్న రుణాలు సకాలంలో రెన్యూవల్ చేసుకున్నట్ట యితే వడ్డీ రాయితీలు పొందవచ్చని అన్నారు. కార్యక్రమంలో శేకపూర్ ఎంపిటిసి శెట్టి నర్సింలు, సహకార బ్యాంక్ చైర్మన్ బుచ్చిరెడ్డి, మల్చేల్మా మాజీ సర్పంచ్ పాండురంగ రెడ్డి, మాజీ సర్పంచ్ చిన్నారెడ్డి, కెనరా బ్యాంక్ క్లార్క్ మొహమ్మద్ తాజుద్దీన్, బ్యాంక్ క్యాషియర్ ప్రకాష్, శేకపూర్ సిఏ అబ్దుల్ మాజిద్, బిఆర్ఎస్ నాయకులు మొహమ్మద్ షౌకత్ అలీ, శహబుద్దిన్, మొహమ్మద్ అబ్దుల్ రావుఫ్, బ్యాంక్ ఖాతాదారులు, రైతులు, నాయకులు, వివిధ గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన షాపులు ప్రారంభించిన

✻ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి



**శివంపేట ప్రజాజ్యోతి:** శివంపేట మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్వీట్ హౌస్,ఫుట్వేర్ షాపులను మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది,ఈ ఓపెనింగ్ కార్యక్రమంలో పాల్గొన్న మండల్ ఎంపీపీ హరికృష్ణ, జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా,మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్,పిఏసిఎస్ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్,మాజీ ఎంపిటిసిలు,సర్పంచులు,ఉప సర్పంచులు,బిఆర్ యస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ శివపార్వతుల కళ్యాణం

శ్రీ వీరప్ప గురుస్వామి ఆధ్వర్యంలో గురుస్వామి కొడకంచి గణేష్ గౌడ్

**శివంపేట ప్రజాజ్యోతి:** శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో భక్తులందరూ హాజరై శివపార్వతుల ఆశీస్సులు పొందాలని గురుస్వామి కోడకంచి గణేష్ గౌడ్ తెలిపారు,శివంపేట మండల కేంద్రంలోని శ్రీ భగలాముఖి అమ్మవారి దేవాలయం కి సమీపంలో గల శివాలయంలో శుక్రవారం ఉదయం 10 గంటల నుండి శ్రీ శివ పార్వతులు కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నామని, విరప్ప గురుస్వామి ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవం కొనసాగుతుందని శివ భక్తులు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని శివపార్వతుల ఆశీస్సులు పొందాలని శివ స్వాముల బృందం తెలిపారు.

## నూతన డిఎస్పిని సన్మానించిన నవ నిర్మాణ ప్రజా సమితి



**జహీరాబాద్, ఫిబ్రవరి 22( ప్రజా జ్యోతి న్యూస్ )** నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డీస్పీ నీ మర్యాద పూర్వకంగా తన చాంబర్లో కలిసి శాలువా మరియు పూలమాలతో సత్కరించిన నవనిర్మాణ ప్రజా సమితి నాయకులు ఇట్టి కార్యక్రమంలో నవ నిర్మాణ ప్రజా సమితి వ్యవస్థాపకుడు మొహ్మద్ అల్లావుద్దీన్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ జమీరుద్దీన్ , నాయకులు రాందాస్, మహమ్మద్ అలీ, మహమ్మద్ అహ్మద్, డా.శీను, విజయ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రాజినెల్లి ప్రీమియర్ లీగ్‌ను ప్రారంభించిన సబ్ ఇన్స్పెక్టర్



**జహీరాబాద్, ఫిబ్రవరి 22( ప్రజా జ్యోతి న్యూస్ )** క్రీడలతో మన సికొల్లసానికి దోహదం చేస్తాయని, క్రీడలతో వ్యక్తిత్వ వికాసనికి పాటు పడతాయని, క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, గెలిచినవారు పొంగిపోకుండా ఒడిన వారు కృంగిపోకుండా ముందుకు సాగినప్పుడే నిజమైన క్రికెట్ స్పిరిట్ సాధ్యమని కోహిర్ సబ్ ఇన్స్ పెక్టర్ కృష్ణ గౌడ్ రాజినెల్లి ప్రీమియర్ లీగ్ సీజన్. 8 ప్రారంభించిన అనంతరం అన్నారు. టోర్ని ప్రారంభించి బ్యాటింగ్ చేశారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ కృష్ణ గౌడ్ మాట్లాడుతూ క్రీడ కోటలో కోహిర్ మండలం నుంచి పెద్దఎత్తున ఉద్యోగాలు సాధించారని, క్రీడల్లో అంచెలంచెలుగా రాణించి మంచిస్థాయి కోసం ప్రయత్నించాలని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ నాయకులు మొహమ్మద్ గౌస్, మధుకర్, ధనరాజ్, మొహమ్మద్ ఇస్మాయిల్, మొహమ్మద్ జలీల్, తజోద్దీన్ బాబా, బాలరాజు, పాండు, నవీన్, మొహమ్మద్ ఫరిద్ పిచారేగడి తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి

**చేర్యాల ప్రజాజ్యోతి:** చేర్యాల పట్టణం లోని ప్రెసెంటేషన్ హై స్కూల్ చేర్యాల విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, అంశాల గురించి అవగాహన కల్పించారు చేర్యాల సిఐ ఎల్. శ్రీను, హుస్నాబాద్ షీటీమ్ బృందం సందర్భంగా చేర్యాల సిఐ ఎల్. శ్రీను మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్‌లో భాగంగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, సైబర్ నేరాల గురించి, ఫోక్సో చట్టాలు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి. గతంలో జరిగిన నేరాల గురించి నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి. భరోసా సెంటర్లో ఫోక్సో కేసులలో 18 సంవత్సరాలు లోపు ఉన్న బాలికలకు అందిస్తున్న సేవల గురించి. మహిళలు గృహహింసకు వరకట్నం గురించి శారీరకంగా మానసికంగా హింసించే తదితర అంశాల గురించి స్నేహిత మహిళా సెంటర్లో నిర్వహించే కౌన్సిలింగ్ గురించి వివరించారు.

# చదువుకుంటేనే సమాజంలో విలువ



✻ ఎమ్మెల్సీ కూర రఘోత్తం

**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :** పట్టుదల, క్రమ శిక్షణ, అంకితభావంతో చదివితే విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి అన్నారు. మండలంలోని దుద్దెడ జాగృతి ఫ్రెండ్స్ అసోసియేషన్ 25 వ వసంతాల వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కాసాని బుచ్చిరెడ్డి అధ్యక్షతన దుద్దెడ వైష్ణవి గార్డెన్ లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా వారు పాల్గొని ప్రముఖులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. దుద్దెడ గ్రామానికి చెందిన కోణం శ్రీకాంత్ రచించిన లైఫ్ కిల్స్ వితౌట్ స్కిల్స్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి పట్టుదల ఆలోచన క్రమశిక్షణ ఉండాలన్నారు. గొప్ప వ్యక్తులను చూసి ఈర్ష పడకుండా వారు ఎలా ఎదిగారో చూసి నేర్చుకోవాలన్నారు. గతంలో పూర్వీకులకు చదువుకునేందుకు సౌకర్యాలు లేవనీ, ఇప్పుడు అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని వాటిని విద్యార్థులు సమర్థవంతంగా వినియోగించుకోనీ చదువుకోవాలని కోరారు. ఉన్నతంగ చదువుకుంటేనే సమాజంలో విలువ గౌరవం ఉంటుందన్నారు. ఇరవై ఏళ్లు కష్టపడితే మరో ఏనాబై ఏళ్లు బాగుపడతారన్నారనీ, సమాజంలో ఉన్నందుకు ఉన్నతమైన చదువు చదివి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాలని విద్యార్థులను కోరారు. విద్యార్థులకు మరింత ఆలోచన శక్తి రూపొందించేందుకు కృషి చేస్తున్నందుకు పుస్తక రచయిత కోణం శ్రీకాంత్, శిరీష లను, అలాగే ఉచితంగా పుస్తకాలను పంపిణీ చేస్తున్న జాగృతి ఫ్రెండ్స్ సభ్యులకు అభినందించారు. అనంతరం విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించి పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జాగృతి సభ్యులు పారితోషకం అందించారు. తదనంతరం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే సుమారు 150 మంది విద్యార్థులకు జాగృతి ఫ్రెండ్స్ సభ్యులు పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. అంతకు ముందు విద్యార్థులు చేసిన నృత్యాలు, నటనలతో అతిథులు మంత్రముగ్ధులయ్యారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ గురజాడ బాలాజీ, డిటిఎఫ్ జిల్లా నాయకులు బాకీ చంద్రబాను, టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, దేవా సంఘం అధ్యక్షులు బాకీ ప్రభాకర్, ఆదర్శ యూత్ అధ్యక్షులు మిద్దె రమేష్, జాగృతి సభ్యులు వడ్లకొండ శ్రీనివాస్, పెద్ది శ్రీనివాస్, పంజాల శ్రీకాంత్, నాగరాజు, వీరేశం, నరహరి, రమేష్, గంగాధర్, వెంకటరమణ, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు భవాని మాత విగ్రహ ప్రతిష్టపన




**ఝరాసంగం, ఫిబ్రవరి 22( ప్రజా జ్యోతి న్యూస్ )** మండల కేంద్రంలోని చెన్నప్ప పటేల్ వెంచర్ లో నూతనంగా నిర్మించిన భవాని మాత మందిర్ లో భవాని మాత విగ్రహ ప్రాణ ప్రతిష్ట ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం ఉదయం మండపారాధన, అమ్మ వారికి జలాధివాసం,దుర్గసూక్త హోమం, గణపతి, నవగ్రహ, రుద్ర హోమాలు, అంకురార్పణ, ధాన్య ధివాసం, ప్రదోషకాల పూజలు, చతుర్వేద పారాయణ సంగీతసేవ, పుష్పాధివాసం, మహా మంగళహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## ఉరి వేసుకుని రైతు ఆత్మహత్య



**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 22** ఉరి వేసుకొని రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని కొట్టాల గ్రామంలో గురువారం రోజున చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపిన వివ రాల ప్రకారం కొట్టాల గ్రామానికి చెందిన గుమ్మల రాయగిరి 45 సంవత్సరాలు గత పది రోజుల క్రితం రాయగిరి మనవ రాలు యొక్క కాళ్ల కడియాలు అమ్ముకున్నాడు కడియాలు అమ్ముకున్న విషయంలో రాయగిరి ఆయన భార్య సుజాత కు గొడవ జరిగినది తీవ్ర మనస్థాపానికి గురైన రాయగిరి బుధ వారం రోజు రాత్రి 9 గంటల ప్రాంతంలో ఇంట్లో ఎవరు లేని సమయంలో పక్కనే ఉన్న పూరిగుడిశ లో ఉన్న దూలానికి చీరతో ఉరి వేసుకుని మృతి చెందాడు మృతు ని సోదరుడు గుమ్మల దుర్గయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపారు.

# విద్యార్థులకు మండల స్థాయి జీవశాస్త్ర ప్రతిభాన్వేషణ పరీక్ష



**సిద్దిపేట(జగదేవపూర్) ప్రజాజ్యోతి :**జగదేవపూర్ మండలం తెలంగాణ బయోసైన్స్ ఫోరం ఆధ్వర్యంలో మండల పరిధిలో కదా వివిధ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు జీవశాస్త్రము ప్రతిభా అన్వేషణ పరీక్షను బాలికల ఉన్నత పాఠశాల జగదేవ పూర్ లో నిర్వహించడం జరిగింది మండల పరిధిలోని వివిధ పాఠశాలల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనగా ఇంగ్లీష్ మీడియంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తీగుల్ కు చెందిన ముగ్గురు విద్యార్థులు హైమ, స్పందన, అనూష లు ప్రథమ ద్వితీయ మరియు తృతీయ స్థానాలలో నిలవడం జరిగింది. తెలుగు మీడియంలో జెడ్ పి హెచ్ ఎస్ తీగుల్ కు చెందిన కళ్యాణి ప్రథమ స్థానంలో, జడ్పీహెచ్ఎస్ ఇటిక్యాలకు చెందిన పూజ శ్రావణి నవ్య లు ద్వితీయ స్థానంలో మరియు జిల్లా పరిషత్ బాలికల పాఠశాల జగదేవపూర్ కు చెందిన భార్గవికి లభించడం జరిగింది. ఈ సందర్భంగా మండల నోడల్ ఆఫీసర్ మాధవ రెడ్డి, స్థానిక గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ స్వామి గారు మాట్లాడుతూ పిల్లలలో పోటీ తత్వం పెంచడానికి శాస్త్రీయ దృక్పథం పెంచడానికి ఇలాంటి పోటీలు ఉపయోగపడతాయని పోటీ ప్రపంచంలో తట్టుకుని నిలవడానికి విద్యార్థులను మానసికంగా సిద్ధం చేయడానికి ఇలాంటి పరీక్షలు ఉపయోగపడతాయని తెలియజేశారు. టిబిఎస్ ఎఫ్ జిల్లా బాధ్యులు ప్రవీణ్ గారు మాట్లాడుతూ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరచడానికి సమయాన్ని సద్వినియోగం చేసుకొని సిద్ధం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు సుస్మిత, భాగ్యలక్ష్మి ఉపాధ్యాయులు శివుడు అశోక్ రమేష్ సుశాంత్ రామకృష్ణ వెంకటయ్య రామచంద్రలు పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు.

# తెలంగాణ రచయితల వేదిక రాష్ట్రమహాసభలను విజయవంతం చేయండి



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** ఈ నెల 25న హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో జరిగే తెలంగాణ రచయితల వేదిక ఎనిమిదవ రాష్ట్ర మహా సభలను విజయవంతం చేయాలని తెరవే రాష్ట్ర అధ్యక్షలు కొండి మల్లారెడ్డి కోరారు. గురువారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో సభల కరపత్రం, గోడపత్రికను, కవులు, రచయితలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమసమయంలో స్థాపించిన తెరవే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక భూమిక నిర్వహించిందని, రాష్ట్రసాధన అనంతరం ప్రజల పక్షం వహించి కలాల మద్ధతు తెలియజేసిందని తెలిపారు. తెరవే గత ఇరవై మూడేండ్ల ప్రయాణాన్ని నెమరు వేసుకుంటా భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకునేందుకు ఈమహా సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈసభలకు విశ్రాంత సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్. బి. సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగాహాజరై సభలను ప్రారంభిస్తారని, లోకకవి అందెశ్రీ. ఆంధ్రజ్యోతి సంపాదకులు కె శ్రీనివాస్, ప్రొ జయధీర్ తిరుమల్లరావు, జూకంటి జగన్నాథం ప్రసంగిస్తారని తెలిపారు. వర్తమాన సాహిత్యం - కవులు, రచయితలు కర్తవ్యాలు అంశంపై ప్రముఖ సాహిత్య విమర్శకులు సంగిశెట్టి శ్రీనివాస్, తెలగాణ భాష, సాహిత్యం, సంస్కృతి, ఎదురవుతున్న సవాళ్ళు, పరిష్కారాలు అంశంపై డా సుంకిరెడ్డి నారాయణరెడ్డి ప్రసంగిస్తారని తెలిపారు. ముగింపు సభకు ప్రొఫెసర్ కోదండరాం ముఖ్యఅతిథిగా హాజరవుతారని, కావున కవులు రచయితలు, కళాకారులు, సాహిత్యభిలాషులు. అధిక సంఖ్యలో హాజరై సభలను విజయవంతం చేయాలనికోరారు.

ఈ కార్యక్రమంలో తెరవే జిల్లా అధ్యక్షులు మహమూద్ పాషా, ప్రధానకార్యదర్శి స్రవంతి మహిపాల్, మహేందర్, మోర మోహన్, వంగర నరసింహారెడ్డి, అశోక్ రాజు, ఉమాశంకర్, గోవర్ధన్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, పర్కపెల్లి యాదగిరి పాల్గొన్నారు.

# ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేస్తాం

ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపడుతుంది
మంత్రి పొన్నం ప్రభాకర్



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** బుధవారం రాత్రి సిద్దిపేట పట్టణంలోని విద్యుత్ కేంద్రంలో 220 kv/132 kv ట్రాన్స్ఫార్మర్స్ పేలిపోయిన విద్యుత్ అంతరాయం కలిగిన నేపథ్యంలో గురువారం ఉదయం రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్ విద్యుత్ శాఖ, అగ్నిమాపక శాఖ అధికారులతో కలిసి పరిశీలించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుని గృహ వాణిజ్య అవసరాలతో పాటు వ్యవసాయ అవసరాలకు ఎలాంటి ఇబ్బంది కాకుండా విద్యుత్ సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గృహ వినియోగదారులు, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేస్తామన్నారు ప్రమాదం జరిగిన వెంటనే హైదరాబాద్ నుండి ట్రాన్స్కో డైరెక్టర్ జగత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ మరియు విద్యుత్ శాఖ ఎస్ఇ, అగ్నిమాపక శాఖ అధికారులు వచ్చి పక్క ట్రాన్స్ఫార్మర్ కు వ్యాపించకుండా చర్యలు తీసుకొని సమీపంలోని ట్రాన్స్ఫార్మర్ నుండి గృహ అవసరాలకు విద్యుత్ పునరుద్ధరించడం జరిగింది.అన్నారు. గురువారం ఉదయం 5 గంటలకు వ్యవసాయానికి కూడా సరఫరా చేయడం జరిగిందన్నారు.విద్యుత్ ప్రమాదానికి కారణాలను తెలుసుకునేందుకు, నష్టం అంచనా వేయడానికి ప్రాథమిక విచారణ జరిపించేందుకు ప్రభుత్వం తరఫున అధికారులను ఆదేశిస్తామన్నారు.

## విద్యార్థులకు అవగాహన సదస్సు

**సిద్దిపేట(మిరుదొడ్డి) ప్రజాజ్యోతి :** సిద్దిపేట జిల్లా భూంపల్లి ఎస్ఐ భువనేశ్వర్, సిబ్బందితో కలిసి మిరుదొడ్డి మండలంలోని ఖాజీపూర్ గ్రామ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, గుడ్ టచ్, బాడ్ టచ్, సామాజిక రుక్మతల గురించి తదితర అంశాల గురించి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ భువనేశ్వర్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చదువుకునే సమయంలో చెడు అలవాట్లకు బానిసలు కావద్దని, ఏకాగ్రతతో చదువుపై దృష్టి పెట్టాలని, సోషల్ మీడియా అవసరం మీదకే వాడుకోవాలని అందులో మంచిని స్వీకరించాలని సూచించారు. టెక్నాలజీ కూడా మనిషికి చాలా అవసరం తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తెరిగి చదువుకోవాలని సూచించారు. చదువు ఒక్కటి ఉంటే ఎక్కడైనా ఎట్లైనా బతకవచ్చని తెలిపారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే వారికి మీ వ్యక్తిగత సమాచారాన్ని ఇవ్వవద్దని తెలిపారు. బాల్య వివాహాలు చేసుకోవద్దని సూచించారు.ఎవరైనా అబ్బాయిలు ప్రేమ, పెళ్లి చేసుకుంటామని వెంబడించే వారిపై పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఏకాగ్రతతో ఒక లక్ష్యం ఏర్పరచుకొని చదువుకుంటూ ముందుకు వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ జగన్మోహన్ రాజు, అధ్యాపకులు, ఏఎస్ఐ బిఖ్యానాయక్, హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు, కానిస్టేబుల్ మహేష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ఫారెస్ట్ ఫైర్ ను నివారించేందుకు ప్రజలు సహకరించాలి

**– మన అడవులను, జంతుజాలాన్ని రక్షించుకుందాం**
**– భవిష్యత్తు తరాలకు పచ్చని అటవీ సంపద అందిద్దాం**

వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి): అడవులలో అగ్ని ప్రమాదాలు నివారించేందుకు ప్రజలంతా సహకరించాలని జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్ కోరారు. అటవీ ప్రాంతంలో ప్రయాణిస్తున్న సమయంలో సిగరెట్లు కాల్చి పారేయడం తదితర చర్యలతో మెరుగైన వృక్ష సంపద అగ్నికి ఆహుతి అయ్యే అవకాశం ఉందన్నారు.



ప్రస్తుతం ఎండాకాలం ఎండలు తీవ్రమవుతున్న వేళ అడవులలో "అగ్గి" రాజుకోవడం సాధారణంగా జరుగుతుందని దానిని నివేదించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ముఖ్యంగా వికారాబాద్ అడవులలో గడ్డి భూములు ఇలాంటి "ఫారెస్ట్ ఫైర్" కి గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. తొందరగా తగలబడే అవకాశం ఉన్న గడ్డి అనంతగిరి, దామగుండం, తిప్పాపూర్, మోత్కుపల్లి అడవులలో కనిపిస్తాయన్నారు.

ఫారెస్ట్ ఫైర్ వల్ల నేలపైన నివసించే సరీసృపాలు, కీటకాలు, చిన్న కుందేళ్ళ మొదలయినవి తీవ్రంగా ప్రభావితం అవుతాయి. శాకాహారులకు గడ్డి లభ్యత తగ్గి ఇబ్బంది పడతాయి. చిన్న సైజులో గల మొక్కలు చనిపోతాయని తెలిపారు. ప్రపంచ గణాంకాల ప్రకారం 95 శాతం వరకు మానవ తప్పిదాల వల్లనే అడవులలో అగ్గి రాజుకుంటోంది. మిగిలిన 5 శాతం మాత్రమే సహజ కారణాల వల్ల అడవులు తగలబడుతున్నాయి. బీడీ, సిగరెట్ లు త్రాగి అలానే పడవేయడం, అటవీ ప్రాంతాలలో వంటలు చేసుకోవడం లాంటి కారణాలు మానవ తప్పిదాలుగా మారుతున్నాయని తెలిపారు. అడవి అగ్గికి కారణమయిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు. అడవులలో ఈ మధ్య ఏర్పడుతున్న అగ్గిని ఫారెస్ట్ సిబ్బంది ఫైర్ బ్లోయర్స్ ద్వారా సమర్థవంతంగా మిగతా ప్రాంతాలకు విస్తరించకుండా ఆర్పుతున్నారని, ఆధునిక పద్ధతుల ద్వారా " ఫైర్ అల్లర్ట్స్ " ఫారెస్ట్ సిబ్బంది టివి మొబైల్ ఫోన్ లకు వెంటనే సమాచారం చేరుతుందని తద్వారా ఎక్కడ అగ్గి రాజుకుంటుందో అక్కడికి వెంటనే సిబ్బంది చేరి మంటలను ఆర్పడం జరుగుతుందని అన్నారు. అటవీ ప్రాంతంలో ప్రయాణించే సమయంలో మంట కనిపిస్తే ఫారెస్ట్ సిబ్బందికి సమాచారం అందించాలని సూచించారు.

## వీగిపోయిన అవిశ్వాస తీర్మానం..

కీసర. ఫిబ్రవరి. 22(ప్రజా జ్యోతి) నాగారం పురపాలక సంఘం చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి, వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్ పై సభ్యులు పెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. గురువారం కీసర ఆర్డిఓ వెంకట ఉపేందర్ రెడ్డి నాగారం మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 11.00 గంటలకు చైర్మన్ పై ఉన్న




అవిశ్వాసం 12:30 గంటలకు వైస్ చైర్మన్ అవిశ్వాసం తీర్మానం కు సభ్యులు ఎవరు కూడా హాజరు కాలేదు. మరల మధ్యాహ్నం 1.00 గంటలకు సమయమును వాయిదా వేసినప్పటికీ చైర్మన్ పై ఉన్న అవిశ్వాస తీర్మానం సభ్యులు ఎవరు కూడా హాజరు కాలేదు. 2:00 గంటలకు వైస్ చైర్మన్ పై వేసిన అవిశ్వాస తీర్మానం సమయమును వాయిదా వేసినప్పటికీ సభ్యులు ఎవరు కూడా హాజరు కానీ కారణంగా చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్ లపై అవిశ్వాసం విగిపోయిందని కీసర ఆర్డిఓ వెంకట ఉపేందర్ రెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమంలోఆర్డీఓ మాట్లాడుతూ అవిశ్వాసంపై జిల్లా కలెక్టర్ కి నివేదిక ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి. రాజేందర్ కుమార్ ,కీసర సీఐ వెంకటేశ్వర్లు , డిప్యూటీ తహసిల్దార్ భాస్కర్ రెడ్డి , మున్సిపల్ మేనేజర్ కే .చంద్రశేఖర్, ఎస్సై నాగరాజు మరియు పోలీస్ సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

**వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి**
**సునీత రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన ధర్మన్న గారి వెంకటరెడ్డి**
**శంకర్ పల్లీ మున్సిపాలిటీ పతే పురం లో టిఆర్ఎస్ ఖాళీ**

చేవెళ్ల ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి): కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి చెందుతుందని వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్పర్సన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి అన్నారు. చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామేన భరత్ ఆధ్వర్యంలో గుడి మల్కాపూర్



మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధర్మన్న గారి వెంకటరెడ్డి, టిఆర్ఎస్, బిజెపి పార్టీల నాయకులు సునీత రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శంకర్పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ బి. వెంకట రామారెడ్డి, కౌన్సిలర్ సంతోష్ రాథోడ్, బిజెపి కౌన్సిలర్ లావణ్య శ్రీనివాస్ రెడ్డి,శంకర్పల్లి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎస్. శ్రీకాంత్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు బి. భరత్ రెడ్డి,గణేష్ రెడ్డి, కడిగల్ల శ్రీకాంత్,యాదిరెడ్డి, మహేందర్ రెడ్డి, బిజెపి నాయకుడు బలవంత్ రెడ్డిలతో పాటు 100 మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా సునీత రెడ్డి, భీమ్ భరత్ కండువా కప్పి పార్టీలోకి సాధారంగ ఆహ్వానించారు. ఈ సందర్భంగా పట్నం సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ..రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తారన్నారు.రానున్న రోజుల్లో రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలలో కనివిని ఎరగని రీతిలో వేల కోట్లతో అభివృద్ధి సాగుతుందని సునిత మహేందర్ రెడ్డి అన్నారు. అభివృద్ధి కోసమే తాము కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు స్పష్టం చేశారు. భీమ్ భరత్ మాట్లాడుతూ... రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్లలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శంకర్పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, కార్యదర్శి రవీందర్ రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహబూబ్, ఉపాధ్యక్షుడు నసీరుద్దీన్, సీనియర్ నాయకుడు ఉదయ మోహన్ రెడ్డి, ఎం డి ఎజాజ్, యూత్ కాంగ్రెస్ యువనేత పట్నం రినీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా,సజావుగా నిర్వహించాలి

**– పదవ తరగతి పరీక్షలు మార్చి 18 నుండి ఏప్రిల్ 2 వరకు**
**– ఫిబ్రవరి 28 నుండి మార్చ్ 19 వరకు ఇంటర్ పరీక్షలు**
**– మాస్ కాపీయింగ్ కు అవకాశం ఇవ్వోద్దు :జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**

వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి): 10వ తరగతి , ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా, సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు. గురువారం పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పరీక్షలను ఎటువంటి సమస్యలు తలెత్తకుండా నిర్వహించాలని ఆయన సూచించారు. పదవ తరగతి పరీక్షలు మార్చి 18 నుండి ఏప్రిల్ 2వ తేదీ వరకు ఉదయం 9-30 నుండి నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పదవ తరగతి పరీక్షలకు సంబంధించి జిల్లాలో 310 పరీక్ష కేంద్రాల్లో 13412 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇందులో 6883 బాలురు కాగా 6477 మంది బాలికలు ఉన్నట్లు ఆయన తెలిపారు. గతంలో పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులుకానీ 2300 మంది విద్యార్థిని, విద్యార్థులు జిల్లాలోని పరిగి, తాండూర్, కొడంగల్ , వికారాబాద్, మోనిపేట్ మండలాల్లో 10 పరీక్ష కేంద్రాల్లో 1434 మంది బాలురు, 866 మంది బాలికలు పరీక్షలకు హాజరుకానున్నట్లు కలెక్టర్ తెలిపారు.

**ఫిబ్రవరి 28 నుండి మార్చ్ 19 వరకు ఇంటర్ పరీక్షలు:**

ఫిబ్రవరి 28 నుండి మార్చ్ 19వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు 29 పరీక్ష కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇంటర్ పరీక్షలో 16823 మంది పరీక్షలకు హాజరు



హాజరుకానున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 7799 విద్యార్థులు ఉండగా ఇందులో జనరల్ 6447, వృత్తి విద్యలో 1352 మంది పరీక్షలు రాయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇంటర్ రెండవ సంవత్సరంలో 9024 మంది విద్యార్థులుండగా 7689 మంది జనరల్ కాగా 1335 మంది వృత్తి విద్య కోర్సు కు సంబంధించిన విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు ఆయన వివరించారు. ప్రశ్నాపత్రాలను భద్రపరిచేందుకు 10 పోలీస్ స్టేషన్ల గుర్తించడం జరిగిందని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్స్, వాచ్, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించకూడదని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ కేంద్రాలను మూసి



వేయించాలని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద అత్యవసర మందులతో పాటు ఏఎన్ఎం, సిబ్బంది నియమించాలని వైద్యాధికారికి సూచించారు.

అదేవిధంగా ఫర్నిచర్ , త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్లు, ఫ్యాన్లు ఉండే విధంగా ముందస్తుగా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో మురుగు కాలువలు శుభ్రపరచాలని పిచ్చి మొక్కలను తొలగించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష సమయాలను దృష్టిలో పెట్టుకొని బస్సులను నడిపించాలని తెలిపారు.

ఎప్పటికప్పుడు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసేందుకు వీలుగా ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్లను నియమించడం జరిగిందని ఆయన అన్నారు. పరీక్షలను అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**మాస్ కాపీయింగ్ కు అవకాశం ఇవ్వోద్దు:**

జిల్లాలో మాస్ కాపీయింగ్ కు అవకాశం ఇవ్వకూడదని కలెక్టర్ తెలిపారు. కాపీయింగ్ జరిగినట్లు సమాచారం అందితే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికారులు తప్పులు చేసి ఇబ్బందులు పడకుండా పరీక్షలు పారదర్శకంగా విధులు నిర్వహించాలన్నారు. పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం కంటే నాణ్యమైన ఫలితాలే అవసరమని కలెక్టర్ తెలిపారు. జిల్లా సమన్వయ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి, ఆర్డీవో విజయ్ కుమారి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఎం.శంకర్ నాయక్, డిఈఓ రేణుకాదేవి, డిఎంహెచ్ఓ పల్వన్ కుమార్ , విద్యుత్ శాఖ ఎస్.ఇ.జయరాజు, ఆర్టీసీ ట్రాఫిక్ ఇంచార్జ్ మనోహర్ దాస్ , డిటిఓ జస్వంత్ కుమార్, పోస్టల్ సిబ్బంది, మండల స్థాయి అధికారులు జూమ్ లో పాల్గొన్నారు.

# ప్రశాంత్ నగర్ లో ఆగని అక్రమ నిర్మాణాలు

**జీరో పర్మిషన్ తో ఐదు అంతస్తుల భవన నిర్మాణాలు**
**చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు**
**బల్దియా ఆదాయానికి భారీ మొత్తంలో గండి**
**ఈ అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేసే నాధుడే లేడా..?**

కూకట్ పల్లి, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి): కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నప్పటికీ పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను తుంగలో తొక్కి అంతస్తుల మీద అంతస్తులు నిర్మిస్తూ అధికారులకు సవాల్ విసురుతున్నారు. కూకట్ పల్లి సర్కిల్ లోని టౌన్ప్లానింగ్ అధికారుల మౌనాన్ని ఆసరాగా చేసుకుని సాగుతున్న అక్రమ నిర్మాణాలపై ఉన్నతాధికారులు సైతం మిన్న కుండిపోవడం విస్మయం కలిగిస్తుంది . ప్రధానంగా కూకట్ పల్లి సర్కిల్, ప్రశాంత్ నగర్ పరిధిలో అడుగడుగునా అక్రమ నిర్మాణాలు దర్శనమిస్తున్నాయంటే అతిశయోక్తి కాదు.



ఇటీవల కాలంలో కొన్ని ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతూ, వ్యాపార వాణిజ్య కేంద్రాలుగా మారుస్తున్నారు. ప్రధానంగా జీప్లస్ -1 , జిప్లస్ -2 అనుమతులు తీసుకుని అదనపు అంతస్తుల తోపాటు పెంట్హౌస్లు, అనుమతులు లేకుండా సెల్లార్లు నిర్మిస్తున్నా పట్టించుకునే నాథుడే లేకపోవడం శోచనీయం. మరోవైపు ఎలాంటి అనుమతులు లేకుండా సాగుతున్న నిర్మాణాల పట్ల ఆధికారులు ఉదాసీన వైఖరిని అవలంభిస్తున్నారనే ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి .

**ప్రశాంత్ నగర్ ఇండస్ట్రియల్ ఏరియాలో ఆగని అక్రమ నిర్మాణాలు...**

కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని ప్రశాంత్ నగర్ ప్రాంతంలో అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు చోటు చేసుకుంటున్నప్పటికీ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తుండడం పలు అనుమానాలకు తావిస్తోంది . ఆయా ప్రాంతాల్లో అనుమతులకు మించి అదనపు అంతస్తులు నిర్మిస్తున్నా అధికారులే వత్తాసు పలుకుతున్నారన్న విమర్శలు లేకపోలేదు. ఇండస్ట్రియల్ జీరో పర్మిషన్ తో ఏకంగా ఆకాశానంటే ఐదు అంతస్తులు నిర్మిస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో తావిస్తోంది. అధికారులు సంబంధిత నిర్మాణదారులతో కుమ్మక్కై ఫ్లోర్ కింత అని అమ్యమ్యాలు తీసుకొని అక్రమ నిర్మాణాలకు వత్తాసుపలుకు తున్నారని స్థానికులు గుసగుసలాడుకుంటున్నారు.

**జేబులు నింపుకుంటున్న కిందిస్థాయి సిబ్బంది...**

కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని డివిజన్లలో టౌన్ ప్లానింగ్ విభాగంలో అనధికారికంగా విధులు నిర్వహిస్తున్న కొంతమంది తమ జేబులు నిపంపు కోవడంలో సిద్ధహస్తులుగా మారారనే అరోపణలు వెలువెత్తుతున్నాయి. ఏకంగా టౌన్ ప్లానింగ్ అధికారులకే ఎగనామం పెడుతూ పెద్ద మొత్తంలో వసూళ్లకు పాల్పడుతున్నట్లు తెలిసింది. అంతస్తుకింత, పెంట్హౌసు, సెల్లార్ కి ఇంత అంటూ లెక్కలు కట్టి అందినకాడికి దండుకుంటున్నారని తెలుస్తోంది. ఆయా డివిజన్లలో అక్రమ నిర్మిణాలను ప్రోత్సహించే విధంగా వ్యవహరి స్తున్న అనధికార సిబ్బందిపై చర్యలు తీసుకోకపోగా వారికే ఇటీవల కాలంలో ప్రధాన బాధ్యతలను అప్పగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తుండడం కొసమెరుపు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి అధికారులు స్పందించి అక్రమాల కు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు .

## తెలంగాణ ఫిషరీస్ సొసైటీ నియోజకవర్గ అధ్యక్షులుగా తెలుగు శ్రీనివాస్

**తెలుగు శ్రీనివాస్ కు నియామక పత్రం అందజేసిన జిల్లా అధ్యక్షులు మన్నే వెంకటేష్**

చేవెళ్ల ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి): చేవెళ్ల మండల కేంద్రంలో తెలంగాణ ఫిషరీస్ సొసైటీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మన్నె వెంకటేష్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు తెలుగు రాఘవేందర్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో చేవెళ్ల నియోజకవర్గ ఫిషరీస్ సొసైటీ చేవెళ్ల నియోజకవర్గం అధ్యక్షులుగా తెలుగు శ్రీనివాస్ ను



ఎన్నుకున్నారు. అనంతరం శ్రీనివాస్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మన్నే వెంకటేష్ మాట్లాడుతూ... జిల్లాలోని ఆక్రమణకు గురైన చెరువులను సంరక్షించే బాధ్యత తెలంగాణ ఫిషరీస్ సొసైటీ చేపడుతుందని అన్నారు. తెలుగు శ్రీనివాస్ మాట్లాడుతూ... నాపై నమ్మకం ఉంచి తెలంగాణ ఫిషరీస్ సొసైటీ చేవెళ్ల నియోజకవర్గం అధ్యక్షులుగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులకు మరియు జిల్లా అధ్యక్షులకు మరియు ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సార మాణిక్యం, తెలుగు శ్రీనివాస్, లింగం, మసయ్య, వెంకటయ్య, పోచయ్య,జీ శ్రీనివాస్, పి ఆనంద్, జనార్ధన్, తెలుగు రాజశేఖర్, మన్నె రాజేష్, మల్లేష్, అంజయ్య, గణేష్, రాజు, బద్రి శ్రీకాంత్, కావాలి రమేష్, కావాలి వెంకటేష్, మన్నె రమేష్, మరియు షాబాద్, శంకర్పల్లి చేవెళ్ల నవాబ్ పెట్, చేవెళ్ల ముదిరాజ్ నాయకులు పాల్గొన్నారు.

# విస్తరిస్తున్న రాయల్ఓక్ ఫర్నిచర్ రిటైల్ స్టోర్స్

**భారతదేశ వ్యాప్త విస్తరణ భాగంగా తెలంగాణలోని కొత్తగూడెంలో కంపెనీ 166వ స్టోర్ ప్రారంభించబడింది**

శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి): భారతదేశంలోని ప్రముఖ ఫర్నిచర్ బ్రాండ్ అయిన రాయల్ఓక్ ఫర్నిచర్, తెలంగాణ రాష్ట్రంలో 25వ స్టోర్గా కొత్తగూడెంలో తమ కొత్త స్టోర్ను ప్రారంభించడం ద్వారా తమ కార్యకలాపాలను విస్తరించింది.కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,రాయల్ఓక్ ఫర్నిచర్ చైర్మన్ విజయ్ సుబ్రమణ్యం, మేనేజింగ్ డైరెక్టర్ మథన్ సుబ్రమణ్యం,ఫ్రాంచైజీ హెడ్- కిరణ్ ఛబ్రియా, స్టేట్ హెడ్ - ఆంధ్ర %ు% తెలంగాణ అంగర నాగేంద్రబాబు, విఎం. హెడ్,తమ్మయ్య కోటెర,రాజేంద్ర ప్రసాద్ అగర్వాల్ %ు% ప్రేమలత అగర్వాల్ తో పాటుగా పలువురి ప్రముఖుల సమక్షంలో ఈ స్టోర్ ప్రారంభోత్సవం జరిగింది.అతిథులు, ప్రముఖులను ఫ్రాంచైజ్ హెడ్ - కిరణ్ ఛబ్రియా %ు% స్టేట్ హెడ్- ఆంధ్ర %ు% తెలంగాణ - అంగర నాగేంద్ర బాబు ఘనంగా స్వాగతం పలికారు.ఒక



శ్రావ్యమైన వాతావరణాన్ని సృష్టిస్తూ,లైవ్ మ్యూజిక్ బ్యాండ్ యొక్క ఆహ్లాదకరమైన ట్యూన్లతో కార్యక్రమం ప్రారంభమైంది. పవిత్రమైన పూజ, లాంఛనప్రాయ రిబ్బన్ కటింగ్,జ్యోతి ప్రజ్వలనతో జరిగిన భారీ ప్రారంభోత్సవ కార్యక్రమం వేడుకు హాజరైన వారిని ఆకర్షించింది,వారిని పవిత్రమైన,పండుగ వాతావరణంతో మంత్రముగ్ధులను చేసింది.ఆవిష్కరణ కార్యక్రమంలో రాయల్ఓక్ ఫర్నిచర్ చైర్మన్ విజయ సుబ్రమణ్యం మాట్లాడుతూ,లి"మా కస్టమర్లకు సరసమైన ధరలలో అత్యుత్తమ ఫర్నిచర్ అందించాలనే రాయల్ఓక్ యొక్క నిబద్ధతకు ప్రాతినిధ్యం వహించే మా స్టోర్ను కొత్తగూడెంలో ప్రారంభించడం మాకు చాలా సంతోషంగా ఉంది. ,ఆకర్షణీయంగా ఉండే అధిక-నాణ్యతగల ఫర్నిచర్ యొక్క విస్తృత శ్రేణి కలెక్షన్ తో నిజంగా అసాధారణమైన షాపింగ్ అనుభవాన్ని అందించడానికి మా బృందం అవిశ్రాంతంగా కృషి చేసింది.మేము కస్టమర్లను స్వాగతించడానికి, వారి కలల గృహాలకు సరైన ఫర్నిచర్ అందించడానికి ఎదురుచూస్తున్నాము.ఈ స్టోర్ అమెరికా,ఇటలీ, టర్కీ,మలేషియా,భారతదేశం నుండి అత్యుత్తమమైన,అత్యంత ప్రత్యేకమైన ఫర్నిచర్ను కలిగి ఉండటం తో పాటుగా ప్రత్యేకంగా ఎంపిక చేసిన కంట్రీ కలెక్షన్ని కలిగి ఉంది.కొత్తగా ప్రారంభించిన స్టోర్పై రాయల్ఓక్ టీమ్ను అభినందించిన మేనేజింగ్ డైరెక్టర్ మథన్ సుబ్రమణ్యం మాట్లాడుతూ, నాణ్యత, కస్టమర్ సంతృప్తి కోసం బృందం యొక్క అంకితభావం ఒక ప్రేరణ, వారు కష్టపడి పని చేసారు.దేశవ్యాప్తంగా 200 కంటే ఎక్కువ అనుభవపూర్వక స్టోర్ లతో , రాయల్ఓక్ ప్రస్తుతం బెంగళూరు, హైదరాబాద్, విజయవాడ, ముంబై, కోల్కతా, చెన్నై, న్యూఢిల్లీ, ఈశాన్య నగరాలు మరియు అహ్మదాబాద్ వంటి 117 కంటే ఎక్కువ నగరంలో తమ కార్యకలాపాలు నిర్వహిస్తుంది.

## నాగారంలో టయోటా కార్ షోరూమ్ ప్రారంభోత్సవం

కీసర. ఫిబ్రవరి. 22(ప్రజా జ్యోతి) నాగారం పురపాలక సంఘం పరిధిలోని 7వ వార్డులో నూతనంగా ఏర్పాటుచేసిన టయోటా కార్ షోరూమ్ ను గురువారం మహారాజ్ ముఖర్జీ,మేనేజింగ్ డైరెక్టర్ నిరావ్ మోడీ, స్థానిక కౌన్సిలర్ గూడూరు సబిత ఆంజనేయులు గౌడ్, కాంశెట్టి నరసింహారావు, శివకుమార్ లు ముఖ్యఅతిథిగా హాజరైనారు. అనంతరం రిబ్బన్ కటింగ్



చేసి జ్యోతి ప్రజ్వలతో షోరూంను ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హైదరాబాద్ పరిధిలోని ఈసీఐఎల్,నాగారం, కీసర పలు ప్రాంతాలలో వినియోగదారులకు టయోటా సర్వీస్ చేయడం కోసం అందుబాటులో ఏర్పాటు చేశామన్నారు.అతి తక్కువ ధరలో నాణ్యతతో కూడిన సర్వీసులు అందజేస్తామని మేనేజింగ్ డైరెక్టర్ నీరో మోడీ తెలిపారు.ఈ కార్యక్రమంలో సి.ఎఫ్.ఓ.రవిప్రకాష్, సేల్స్ వైస్ ప్రెసిడెంట్ రమణ,సేల్స్ సర్వీస్ జి. యం.కోటి శ్రీనివాస్, కంపెనీ పి.ఆర్.ఓ.నరేష్ వలిశెట్టి, కాలనీవాసులు గుండు మధుగౌడ్, జైపాల్ రెడ్డి, శ్రీనివాసరావు,కంపెనీ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి



**కరీంనగర్, ఫిబ్రవరి 22, (ప్రజాజ్యోతి):** కరీంనగర్ పట్టణంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్గారి 66 వర్ధంతి వేడుకలు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి తాజ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పద్మాకర్ రెడ్డి, తాజ్ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ మొదటి అధ్యక్షులుగా, జవహర్ లాల్ నెహ్రూ మంత్రివర్గంలో దేశ మొదటి విద్యా శాఖ మంత్రిగా పనిచేసి విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చి అభివృద్ధి చేశారని, పవిత్రమైన మక్కాలో పుట్టిన ఆజాద్ అందరికీ ఆదర్శప్రాయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అఖిల్, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, నిహాల్ అహ్మద్, సలీముద్దీన్, షబానా మహమ్మద్, ముస్తాక్ ,ఖాజా ఖాన్, ఎండి చాంద్, విక్టర్, మహమ్మద్ మిరాజ్, ఇమ్రాన్, అష్రఫ్, బాబర్ ఇస్మాయిల్, హనీఫ్, రామిడి రాజిరెడ్డి, వంగల విద్యాసాగర్, రాచకట్ల దినకర్ ,గంగుల దిలీప్, కుంభాల రాజకుమార్, కటకం కృష్ణ, బాశెట్టి కిషన్ ,శ్రీరాముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన అభివృద్ధికి కాంగ్రెస్ పెద్దపీట

– ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

– సంత్ సేవాలాల్‌కు ఆది శ్రీనివాస్ నివాళి





**వేములవాడ, ఫిబ్రవరి 22, (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం గిరిజన అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలో గురువారం సంత్ సేవాలాల్ 285 జయంతి ఉత్సవాల్లో ఆది శ్రీనివాస్ పాల్గొని, సంత్ సేవాలాల్ కు పూల మాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం ప్రజలందరికీ సంతు సేవాలాల్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సంతు సేవాలాల్ గిరిజనుల అభివృద్ధి కోసం మహారాజ్ ఎంతో కృషి చేశారని, సంతు సేవాలాల్ జ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని అన్నారు. గిరిజన ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ అని అన్నారు. గిరిజనులు సంత్ సేవాలాల్ ఆశయాలను కొనసాగించాలని, సమాజంలో ఒక ఆధ్యాత్మిక వేత్తగా, సాంఘిక దురాచారాలు రూపుమాపేందుకు ఎంతో కృషి చేశారన్నారు. బ్రిటిష్ పరిపాలనపై పోరాటం చేస్తూ దేశ స్వతంత్రానికి తన వంతు పాత్ర పోషించారని అన్నారు. గిరిజన జాతికి మార్గదర్శిగా జాతి కోసం సేవ చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. సేవాలాల్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. సంతు సేవాలాల్ మహారాజ్ ఆలోచన విధానాన్ని స్వీకరించి, వారి అడుగుజాడల్లో ముందుకు నడవాలని పేర్కొన్నారు. గిరిజనులకు పోడు భూముల పట్టాల విషయంలో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

# సమ్మక్క-సారక్కలకు మాజీ ఎంపీ వినోద్ కుమార్ మొక్కులు



**కరీంనగర్, ఫిబ్రవరి 22, (ప్రజాజ్యోతి):** ఇల్లంతకుంట మండల కేంద్రంలో సమ్మక్క-సారక్క జాతర ఉత్సవాలకు గురువారం కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, కరీంనగర్ మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమతో కలిసి హాజరయ్యారు. అమ్మవార్లకు మొక్కులు సమర్పించారు. జాతర ఉత్సవాలకు వచ్చే భక్తుల దాహార్తి తీర్చడానికి ఏర్పాటు చేసిన త్రాగునీటి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, వైస్ ఎంపీపీ సుదగోని శ్రీనాథ్ గౌడ్, ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ గొడుగు తిరుపతి, కో ఆప్షన్ సభ్యుడు సలీం,గజ్జెల రాజశేఖర్, జక్కుల నాగరాజు యాదవ్, ఎండ్ర చందన్, అంతగిరి అశోక్, అంతగిరి భాస్కర్, సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులను ఇబ్బందులు పెట్టొద్దు

– అధికారులు సమస్యలు పరిష్కరించాలి

– కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్



**కరీంనగర్, ఫిబ్రవరి 22, (ప్రజాజ్యోతి):** ఇల్లంతకుంట మండల కేంద్రంలోని జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణుగారి క్యాంపు కార్యాలయంలో మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, మాజీ కరీంనగర్ జిల్లా పరిషత్తు చైర్మన్ తుల ఉమను పెద్దలింగాపూర్ డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు గురువారం కలిసి డబుల్ బెడ్ రూమ్ సమస్యలపై విన్నవించారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులను ఇబ్బందులు పెట్టొద్దని, అధికారులు సమస్యలు పరిష్కరించాలని కోరారు. డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు కరెంటు, నీటి సరఫరా చేయాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అధికారులతో మాట్లాడి లబ్ధిదారుల సమస్య పరిష్కరించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ తో మాట్లాడి సమస్య పరిష్కారం చేయాలన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన 40 మంది లబ్ధిదారులకు అప్పటి తహశీల్దార్ గ్రామసభ ద్వారా 40 మంది నిరుపేద ఇళ్లులేని లబ్ధిదారులను ఎంపిక చేసి, డబుల్ బెడ్ కేటాయించడం జరిగిందని గుర్తుచేశారు. లబ్ధిదారులు ఇళ్లలోకి పోయాక ప్రస్తుతం నీళ్లు, కరెంటు లేకుండా ఇబ్బందులు కలిగేలా చేయడం సరికాదని అన్నారు. పెద్దలింగాపూర్ డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల్లో 90శాతం నిరుపేద దళితులే ఉన్నారని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో ఉంటున్న లబ్ధిదారులకు కరెంటు, నీళ్లు ఇవ్వకుండా ఎందుకు ఇబ్బందులు పెడుతున్నారో అధికారులను స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అడిగి సమస్య పరిష్కారం చేయాలని పేర్కొన్నారు. లబ్ధిదారులకు నీళ్లు, కరెంటు సరఫరా విషయంలో అధికారులను అడిగితే ఎమ్మెల్యేని అడగండి అంటూ లబ్ధిదారులకు నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడమేంటని అన్నారు. రాజకీయాల్లో పదవులు రావడం, పోవడం సహజమని, కానీ అర్హులైన లబ్ధిదారులకు ఇల్లు కేటాయిస్తే, వారి సమస్యలు తీర్చడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే స్పందించి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి, వెంటనే సమస్యను పరిష్కారం చేయాలని సూచించారు.

# పంజాబ్ రైతులపై హర్యానా పోలీసుల కాల్పులను ఖండించాలి

– కాల్పులకు పాల్పడ్డ పోలీసులను తొలగించాలి

– జిల్లా సీపీఐ కార్యదర్శి గుంటి వేణు



**సిరిసిల్ల, ఫిబ్రవరి 22, (ప్రజాజ్యోతి):** హర్యానా, పంజాబ్ రాష్ట్రాల సరిహద్దుల్లో హర్యానాకు చెందిన పోలీసులు ఫాసిస్టు హంతక స్వభావంతో అత్యంత కర్కశంగా జరిపిన కాల్పుల్లో పంజాబ్ రాష్ట్రానికి చెందిన బటిండా జిల్లాలోని బాలన్ గ్రామానికి చెందిన 24 సంవత్సరాల యువకుడు శుభకరన్ సింగ్ మరణించిన సంఘటన దురదృష్టమని జిల్లా సీపీఐ పార్టీ కార్యదర్శి గుంటి వేణు అన్నారు. జిల్లా సీపిఐ పార్టీ కార్యాలయంలో అయన మీడియాతో మాట్లాడుతూ బరితెగించి కాల్పులకు తెగబడిన సంబంధిత హర్యానా పోలీసులను వెంటనే హత్యా నేరం కింద అరెస్టు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కాల్పుల సంఘటనపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చేత సమగ్ర విచారణ జరిపించాలని అన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం రైతులు పండించిన (పంటకు ఎంఎస్పి) పంటలన్నింటికీ కనీస మద్దతు ధర ఉత్పత్తి వ్యయంపై ఒకటిన్నర రేట్లు చెల్లించాలని, రుణ విమోచన చట్టం తీసుకురావాలని, విద్యుత్ సవరణ బిల్లు ద్వారా విద్యుత్తు రంగ ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలని, కౌలు రైతులకు తగిన రక్షణ కల్పించాలని, మూడు వ్యవసాయ సాగు చట్టాలను బేసిక్ గా ఉపసంహరించుకోవాలన్నారు. ఢిల్లీ కేంద్రంగా సాగిన చారిత్రాత్మకమైన రైతంగ పోరాటంలో మరణించిన 750 మంది రైతు కుటుంబాలకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై అమానుషంగా కాల్పులు చేయడం కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వ , కార్పొరేట్, మతతత్వ విధానాలకు నిదర్శనమని గుంటి వేణు పేర్కొన్నారు. ఢిల్లీ కేంద్రంగా సాగిన రైతాంగ పోరాటంతో సాగు చట్టాల ఉపసంహరణకు, రైతుల పంటలకు ఎంఎస్పి ఇస్తామన్న నరేంద్ర మోడీ రాతపూర్వక హామీని అమలు చెయ్యని కారణంగా, తిరిగి ఉద్యమ బాట పట్టిన రైతుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాల్సిన బాధ్యతను విస్మరించి, నిర్బంధం, అణిచివేత ద్వారా ఉద్యమాన్ని ఆపాలనుకోవడం ఫాసిస్ట్ ఆలోచన తప్ప వేరు కాదని అన్నారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై హర్యానా పోలీసులు జరిపిన కాల్పులను ఖండించాల్సిందిగా ప్రజలను, ప్రజాస్వామిక వాదులను, మేధావులను గుంటి వేణు కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, జిల్లా కార్యవర్గ సభ్యుడు పంతం రవి, జిల్లా కౌన్సిల్ నాయకులు అజ్జ వేణు, నల్ల చంద్రమౌళి, సోమ నాగరాజులు పాల్గొన్నారు.

# యాదవ్ సంఘం అద్వర్యంలో శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ నిర్మాణం కొరకు భూమిపూజ

– భూమిపూజలో పాల్గొన్న మోహన్ యోగి



**మెట్‌పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 22 ( ప్రజాజ్యోతి) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం బర్దిపూర్ గ్రామంలో యాదవ్ సంఘం సభ్యులతో కలిసి మోహన్ యోగి గురువారం ఉదయం శ్రీమల్లిఖార్జున స్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. గతకొన్ని రోజుల నుండి మోహన్ యోగి చేసిన పలు అభివృద్ధి పనులు మరువలేనివని పలు గ్రామాల ప్రజలు అభినందిస్తున్నారు. అదే స్ఫూర్తిని మార్గదర్శంగా తీసుకొని గ్రామ అభివృద్ధి కొరకు ఆలయం నిర్మించడం సంతోషకరంగా ఉందని మోహన్ యోగి పేర్కొన్నారు. అనంతరం మోహన్ యోగీ మాట్లాడుతూ యాదవ సంఘం సభ్యులు ముందుకచ్చి శ్రీ మల్లిఖార్జునాస్వామి ఆలయ నిర్మించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి సేవలు గ్రామం కోసం మరెన్నో చేయాలని అ భగవంతుణ్ణి కోరుకుంటున్ననాని మోహన్ యోగీ మనోగతాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు ముత్యాల పెద్ద మల్లేష్, ముత్యాల నారాయణ, ముత్యాల మల్లేష్, ముత్యాల ముత్యం, ముత్యాల రామ్ లక్ష్మణ్, ముత్యాల దేవన్న, ముత్యాల మహేష్ ,తొగరి రాజేందర్, తొగరి రాజేశ్వర్,లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును వినియోగంపై అవగాహన కల్పించాలి

– జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, ఫిబ్రవరి 22, (ప్రజాజ్యోతి):** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, వయోజనులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. గురువారం కరీంనగర్ కలెక్టర్ ఆడిటోరియంలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా మెంటర్స్ అండ్ క్యాంపస్ అంబాసిడర్లకు ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించే అంశంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగంపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. కళాశాలల్లో తోటి విద్యార్థులకు ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరించాలని చెప్పారు. ఓటు హక్కు నమోదు, వినియోగంపై అవగాహన కల్పిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వం తరఫున సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు. ఈ సర్టిఫికెట్లతో ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో ప్రాధాన్యం ఉంటుందని చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రతి ఇంటికి ఓటరు స్లిప్పులు అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఎన్నికల్లో అందరూ ఓటు హక్కు వినియోగించుకోలేకపోతున్నారని, ఇది దురదృష్టకరమని తెలిపారు. ఓటింగ్ శాతం కూడా పెరిగేలా అధికారులు చూడాలని సూచించారు. యువతతోనే సమాజంలో మార్పు వస్తుందని, అన్ని అంశాల్లో ప్రజలను చైతన్య వంతులను చేయాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాధాన్యత, వివిధ అంశాలపై పలు కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు మాట్లాడారు. క్విజ్ పోటీలతోపాటు పలు అంశాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు కలెక్టర్ జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా పిడి రవీందర్, మైనింగ్ శాఖ ఏడి రామాచారి, ఎన్ వై కే కోఆర్డినేటర్ రాంబాబు వివిధ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశాం

– ప్రశాంత వాతావరణంలో మొక్కులు చెల్లించుకోవాలి

– జాతర కమిటీ చైర్మన్ మూగల రాజి రెడ్డి



**హుజూరాబాద్ / ప్రజాజ్యోతి :** పట్టణంలోని రంగనాయకులగుట్ట సమీపంలో రెండేళ్ళకోసారి జరుగుతున్న సమ్మక్క సారలమ్మ వనదేవతల జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు, ప్రశాంత వాతావరణంలో మొక్కులు చెల్లించుకోవాలని జాతర కమిటీ చైర్మన్ మూగల రాజిరెడ్డి అన్నారు. గురువారం జాతర ప్రాంగణంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... జాతరను పురస్కరించుకొని బుధవారం రాత్రి సారలమ్మతల్లి గద్దెపై కొలువుదీరారని, గురువారం రాత్రి సమ్మక్కతల్లి గద్దెపై కొలువుదీరుతుందని తెలిపారు. సమ్మక్క సారలమ్మ తల్లులకు మొక్కులు చెల్లించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశముందని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. క్యూ లైన్ల ద్వారా భక్తులు అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకోవాలని తెలిపారు. జాతరలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా జాతర కమిటీ సభ్యులు, పోలీస్ సిబ్బంది, వాలంటీర్లు సేవలందించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. విద్యుత్ దీపాలు. మంచినీటి సౌకర్యాం. వైద్య సేవలు, తదితర ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. భక్తులు ఇబ్బందులు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ వైస్ చైర్మన్ గాలీబు నరేష్, డైరెక్టర్లు కొలిపాక రమేష్, చురుకంటి తిరుపతి రెడ్డి, తిరుపతి, గడ్డం రాఘవేంద్ర, మిడిదొడ్డి రాజు, సుంకరి రాజేందర్, ఎర్ర నాగరాజు, శ్రీనివాస్ గౌడ్, విష్ణు, సుదర్శన్, సంపత్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్‌ను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి)** ఇటీవల కారు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ ను మంత్రి శ్రీధర్ బాబు యశోద హాస్పిటల్‌లో కలిసి పరామర్శించారు. అలాగే వైద్యులతో మాట్లాడి, ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, అనుచరులు ధైర్యంగా ఉండాలని మంత్రి శ్రీధర్ బాబు కోరారు. ఎమ్మెల్యే లక్ష్మణ్ త్వరగా కోలుకోవాలని, ప్రజా జీవితం లోకి రావాలని మంత్రి శ్రీధర్ బాబు ఆకాంక్షించారు.

## మృతిని కుటుంబానికి ఆర్థికసహాయం అందజేసి అండగా నిలిచిన తోటి స్నేహితులు



**వీణవంక (ప్రజాజ్యోతి ఫిబ్రవరి 22)** వీణవంక మండలం శ్రీరాములుపేట గ్రామానికి చెందిన కోల సంతోష్ అనే యువకుడు గత నెల రోజుల క్రితం ట్రైన్ ఏక్సిడెంట్ లో చనిపోగా అతనితో 2010 సం. 10 వ తరగతి చదువుకున్న తోటి స్నేహితులంతా కలిసి గురువారం రోజున వారి కుటుంబాన్ని పరామర్శించి, వారికి ధైర్యాన్ని ఇచ్చి, వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని అన్నారు. ఆ కుటుంబానికి నలభై ఒక్క వేల రూ..లు ఆర్థిక సహాయంగా అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అతని మిత్రులు, సదానందం,మారుతి, శంకర్,రఘు,కుమార్,ప్రసాద్ సుధాకర్, రాము, భాస్కర్,మధు తదితరులు పాల్గొన్నారు..

## బ్రిడ్జి నిర్మించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత



**గన్నేరువరం ఫిబ్రవరి 22 ( ప్రజాజ్యోతి) :** గన్నేరువరం మండల కేంద్రం కు మానేరు డ్యామ్ పై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరుతూ గురువారం మానేరు బ్రిడ్జి జేఏసీ ఆధ్వర్యంలో అధ్యక్షులు సంపత్ ఉదయ్ కుమార్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణం చేపడితే గన్నేరువరం మండల వాసులకు ప్రయాణ దూరం అతి చేరువ కావడంతోపాటు భారం తగ్గుతుందని ఆయన పేర్కొన్నారు. వెంటనే బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ప్రధాన కార్యదర్శి పుల్లెల రాములు, కొట్టే రవి, వెంకటేష్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత



**గన్నేరువరం ఫిబ్రవరి 22 ( ప్రజాజ్యోతి) :** గన్నేరువరం మండల కేంద్రం కు మానేరు డ్యామ్ పై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరుతూ గురువారం మానేరు బ్రిడ్జి జేఏసీ ఆధ్వర్యంలో అధ్యక్షులు సంపత్ ఉదయ్ కుమార్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణం చేపడితే గన్నేరువరం మండల వాసులకు ప్రయాణ దూరం అతి చేరువ కావడంతోపాటు భారం తగ్గుతుందని ఆయన పేర్కొన్నారు. వెంటనే బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ప్రధాన కార్యదర్శి పుల్లెల రాములు, కొట్టే రవి, వెంకటేష్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మేడారం జాతర సందర్భంగా నేడు అన్ని పాఠశాలలకు సెలవు

జిల్లా కలెక్టర్ ప్రియాంక అల...

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ఫిబ్రవరి 22, ప్రజాజ్యోతి :



తెలంగాణ కుంభమేళా మేడారంలో జరిగే శ్రీ సమ్మక్క సారక్క జాతరలో ముఖ్యఘట్టమైన ది 23.02.2024 నాడు సమ్మక్క సారక్క రాకను పురస్కరించుకొని జిల్లా నుంచి అధిక సంఖ్యలో భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొనే అవకాశం ఉన్నందున స్థానిక శాసనసభ్యులు, విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాల విజ్ఞప్తుల మేరకు నేడు జిల్లాలోని అన్ని పాఠశాలలకు సెలవు దినంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంకఅల ప్రకటించారు. నేడు 23-02-2024 సెలవుకు బదులుగా, 09-03-2024 ( రెండవ శనివారం) పని దినముగా ఉంటుందని ఆమె తెలిపారు.

## బ్యాంకర్లు రుణ లక్ష్యాలను పూర్తిచేయాలి

జిల్లా కలెక్టర్ ప్రియాంక అల...

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ఫిబ్రవరి 22, ప్రజాజ్యోతి :



బ్యాంకర్లు నిర్దేశించిన విధంగా రుణ లక్ష్యాలను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. గురువారం ఐడిఓసి సమావేశ మందిరంలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో రుణ



లక్ష్యాల పురోగతిపై జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రుణ లక్ష్యాలను పూర్తిచేయాలని చెప్పారు. రుణ లక్ష్యాలకు సంబంధించిన వివరాలపై బ్యాంకర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోమొత్తం 5599.03 కోట్ల రుణ లక్ష్యం కాగా, అందులో ఇప్పటివరకు 4175.83 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు అధికారులు ఆమెకు తెలిపారు. అందులో వ్యవసాయనికి 4309.54 కోట్లకు గాను 1923.91కోట్లు,స్మాల్ స్కేల్ పరిశ్రమ లకు 426.55 కోట్లకు గాను 377.32కోట్లు, విద్యారంగానికి 202.80 కోట్లకు గాను 7.45 కోట్లు, గృహ నిర్మాణానికి 536.22 కోట్లకు గాను 12.26 కోట్లు, ఇతర మౌలిక వసతులకు 50.02 కోట్లకు గాను 91.65 మొత్తం ఇప్పటివరకు మంజూరు చేయబడింది అని తెలిపారు. బ్యాంకర్లు వివిధ ప్రభుత్వ పధకాల ను ప్రజలకు చేరువ చేస్తూ త్వరితగతిన లక్ష్యాలను పూర్తి చేయాలని బ్యాంకర్లకు ఆదేశించారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఏ పి డి విద్యా చందన, ఎల్డిఎం రామిరెడ్డి, నాబార్డు డీడీఎం సుజిత్,పరిశ్రమల శాఖ అధికారి తిరుపతయ్య, బ్యాంకుల రీజనల్ మేనేజర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఐఏఎల్ మహాసభల విస్తృత ప్రచారం

ఖమ్మం సిటీ, ఫిబ్రవరి,22: ప్రజా జ్యోతి.

ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) మహాసభల విజయవంతానికి విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇప్పటికే ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని న్యాయస్థానాల్లో ప్రచారం నిర్వహించిన ఐఏఎల్ నాయకులు గురువారం ఖమ్మం



న్యాయస్థానంలో ప్రచారం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో న్యాయవాదులు హాజరై మహాసభలను జయప్రదం చేయాలని కోరాడు. ఐఏఎల్ ఉమ్మడి జిల్లా మహాసభ ఈనెల 24న శనివారం ఖమ్మంలోని డిపిఆర్సి భవన్లో జరుగుతుందని మహాసభకు ముఖ్య అతిథిగా జస్టిస్ వి.చంద్రకుమార్, భద్రాద్రి కొత్తగూడెం డిస్ట్రిక్ సెషన్స్ జడ్జి పాటిల్ వసంత్ తో పాటు ఐఏఎల్ నాయకులు బొమ్మగాని ప్రభాకర్, పోట్ల మాధవరావు తదితరులు హాజరు కానున్నారని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఏఎల్ సీనియర్ నాయకులు పెమ్మసాని పట్టాభి, ఓరుగంటి శేషగిరి, జాగర్లముడి రంజిత్కుమార్, కొల్లికొండ శరత్ కుమార్, మేకల నవీన్, రావి శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇది సిసి రోడ్డేనా!

గుంపెళ్ళగూడెంలో సిసి రోడ్డు పరిస్థితి అధ్వానం.

కారేపల్లి, ఫిబ్రవరి22, ప్రజా జ్యోతి బీ

సింగరేణి మండల పరిధిలోని గుంపెళ్ళగూడెం గ్రామంలోని ఎస్సీ కాలనీకి వెళ్లే రహదారి ఇబ్బందికరంగా ఉండటంతో ప్రజల అనేక విన్నపాల మేరకు సుమారు



90 మీటర్ల మేర,సుమారు నాలుగు లక్షల రూపాయల గ్రామపంచాయతీ నిధులతో సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఈ సిసి రోడ్డు నిర్మాణం చేసి రెండు సంవత్సరాలైనా కాకముందే రోడ్లపైన కంకర తేలి కనిపిస్తోంది. అసలు ఇది సిసి రోడ్డా ..? లేక కేవలం కంకర మిక్సర్ పోసి వదిలేసారా..? అనే విధంగా దర్శనమిస్తుంది. గుత్తేదారు కాసుల కక్కుర్తిలో నాణ్యతలేని మెటీరియల్ ఉపయోగించడంతోనే ఇలా జరిగింది అని ప్రజలు బహిరంగంగానే పేర్కొంటున్నారు. ఇలాంటి గుత్తేదారులను అధికారులు ప్రోత్సహించడం వల్లనే ఇలా ప్రభుత్వ సొమ్ము వృధా అవుతుంది అనే విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే ఇప్పటివరకు ఈ రోడ్డుకు బిల్లు చెల్లించలేదని పంచాయతీ కార్యదర్శి నాగేష్ పేర్కొన్నారు. కంకర తేలిన రోడ్డుకు ఇప్పటికే బిల్లుల చెల్లింపు కొరకు ఎంబి రికార్డు చేశారు. అయితే రోడ్డు బిల్లుల చెల్లింపులో భాగంగా నాణ్యత పరిశీలించి ఎంబి రికార్డు చేయాల్సిన అధికారి పరిశీలించకుండానే ఎంబి రికార్డు చేశారా..? లేక సదరు రోడ్డును ఎంబి రికార్డు చేయడానికి ఏమైనా తీసుకున్నారా..?అనే అంశం ఉన్నతాధికారులు విచారణ చేస్తే బయటకు వచ్చే అవకాశం ఉంది.

## అన్ని ఉద్యోగాల కంటే వ్యవసాయ ఉద్యోగమే సంతృప్తి

గిట్టుబాటు ధర కోసం కోల్డ్ స్టోరేజీల నిర్మాణాలు రైతులకు మేలు

భద్రాద్రి కోల్డ్ స్టోరేజ్ ను ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

తల్లాడ, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి న్యూస్):

ప్రపంచంలోనే అన్ని ఉద్యోగాల కంటే వ్యవసాయ ఉద్యోగమే ఎంతో సంతృప్తిని ఇస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం ఖమ్మంజిల్లా తల్లాడ



మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన భద్రాద్రి కోల్డ్ స్టోరేజ్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్ని ఉద్యోగాలు ఉన్నప్పటికీ వ్యవసాయం చేసే ఉద్యోగమే మనశ్శాంతిని ఇస్తుందన్నారు. అమెరికాలో ఐటీ ఉద్యోగాలు చేస్తున్న వారు కూడా స్వగ్రామాలకు వచ్చి వ్యవసాయం చేసుకుంటున్నారని ఈ సందర్భంగా వ్యవసాయ ప్రాముఖ్యతను వివరించారు. అక్కడ పది లక్షలు వచ్చినా ఇక్కడ రెండు లక్షలు వచ్చిన సంతృప్తిగా ఉంటుందన్నారు. దేశానికి వెన్నెముక రైతేనని పునరుద్ఘాటించాడు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే దిశగా పనిచేస్తుందని గుర్తు చేశారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కోసం కోల్డ్ స్టోరేజీలు ఎంతో మేలన్నారు. వ్యవసాయ రంగంలో తెలంగాణ భారతదేశంలోనే ప్రథమ స్థానంలో ఉందన్నారు. తన చిరకాల వాంఛ అయిన సీతారామ ప్రాజెక్టును పూర్తి చేసి జిల్లా



రైతంగంతో పాటు వైరా, సత్తుపల్లి నియోజకవర్గాల రైతుల పంటలను కాపాడుతానన్నారు. వరి, మిర్చితోపాటు ఈ రెండు నియోజకవర్గాల్లో పామాయిల్ సాగును కూడా విస్తరింప చేయాలని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం కోల్డ్ స్టోరేజ్ ను నిర్మించిన నిర్వాహకులు చావా శ్రీనివాసరావును రైతుల పక్షాన మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి, వైరా ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, మాలోతు రాందాసు నాయక్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ల కోసం వ్యవసాయ రంగం తాకట్టు

-రైతుల పై మోడీ ప్రభుత్వ దమనకాండ

వామపక్షాల ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం

ఖమ్మం , ఫిబ్రవరి 22, ప్రజా జ్యోతి

వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు తాకట్టు పెట్టేందుకు మోడీ యత్నిస్తున్నారని ఈ క్రమంలోనే రైతాంగం పై హింసాత్మక చర్యలకు పాల్పడుతున్నారని వామపక్షాల నేతలు ఆరోపించారు. రైతులపై కేంద్ర ప్రభుత్వ హింసాత్మక చర్యలు, కాల్పులకు వ్యతిరేకంగా గురువారం వామపక్షాల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి



పోటు ప్రసాద్ మాట్లాడుతూ రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత మోడీ కార్పొరేట్ సంస్థల చుట్టంగా మారి వారి కోసం దేశాన్ని కూడా తాకట్టు పెట్టేందుకు వెనుకాడడం లేదన్నారు. ఈ క్రమంలోనే చిన్న, సన్నకారు రైతులను భూమి నుంచి బయటకు పంపేందుకు ప్రణాళిక తయారు చేశారని ఆరోపించారు. మూడు నూతన సాగు చట్టాలను తీసుకు వచ్చిన మోడీ రైతులకు తీవ్ర ఇబ్బందులు సృష్టించాలని ప్రయత్నించారని రైతాంగ పోరాటాలతో కాస్త - వెనకడగు వేసిన ఇప్పుడు దొడ్డిదారిన మరో ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం నూతన సాగు చట్టాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నెల రోజులుగా స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలని, పంటలకు మద్దతు - ధర ప్రకటించాలని, బీమా సౌకర్యం కల్పించాలనే పలు డిమాండ్లతో ఆందోళన చేస్తున్న రైతులపై హింసాత్మక చర్యలకు పాల్పడి 'కాల్పుల వరకు తీసుకు వచ్చారని ఆయన తెలిపారు. పారిశ్రామిక వేత్తలకు సంబంధించిన కోటాను కోట్ల రూపాయలు రద్దు చేసిన మోడీకి రైతాంగ సమస్యలంటే ఎందుకు నిర్లక్ష్యమని ప్రసాద్ ప్రశ్నించారు. హర్యానా రైతు శుభకరణ్ సింగ్ పోలీసుల కాల్పుల్లో మరణించాడని ఆయన మరణానికి ఈ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. చారిత్రాత్మక రైతాంగ పోరాటం నిర్వహిస్తున్న రైతులను హింసిస్తే బిజెపికి నూకలు చెల్లినట్లేనన్నారు. మద్దతు ధర, రుణ విమోచన, సాగు చట్టాల ఉప -సంహరణ జరిగేంత వరకు పోరాటాన్ని విరమించేది లేదని ప్రసాద్ స్పష్టం చేశారు. సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి -గోకినేపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తుపాకి తూటాలకు గురైన రైతు కుటుంబానికి అన్ని విధాలా న్యాయం చేయాలని -డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యలను పరిష్కరించక పోతే తగు ఫలితం అనుభవించక తప్పదని ఆయన హెచ్చరించారు. సిపిఎం అనుబంధ రైతు సంఘం కార్యదర్శి మాదినేని రమేష్ మాట్లాడుతూ రైతాంగ సమస్యలను బిజెపి ప్రభుత్వం పెడచెవిన పెడుతుందని రానున్న ఎన్నికల్లో రైతుల దమ్ము ఏమిటో చూపించాలని రైతులను కోరారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ -దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎస్కె జానిమియా, కొండపర్తి గోవిందరావు, తాటి -వెంకటేశ్వరరావు, సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా నాయకులు ఆవుల అశోక్, జి. రామయ్య, సిపిఐ నాయకులు మేకల శ్రీనివాసరావు, గాదె లక్ష్మి నారాయణ, రామకృష్ణ, శ్రావణ్, మందా వెంకటేశ్వర్లు, మంగతాయి, ఝాన్సీ, సిపిఎం నాయకులు -మీరా, పిడిఎస్యు నాయకులు ఆజాద్, న్యూడెమోక్రసీ నాయకులు రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు,పెన్నులు పంపిణీ చేసిన ఎస్ఐ

సేవ కార్యక్రమాల్లో యువత పాల్గొనాలి,

జిల్లా కమిటీ సభ్యులు:రావులపాటి నాగరాజు

బోనకల్, ఫిబ్రవరి 22, ప్రజా జ్యోతి:

మండల పరిధిలోని రావినూతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో



పదో తరగతి విద్యార్థులకు ఫ్యాడ్లు పెన్నులను ఎస్సై కె మధుబాబు చేతుల మీదగా అందజేయడం జరిగింది. అనంతరం ఎస్సై మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో ఎక్కువ శాతం మార్కులు సాధించాలని భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కష్టపడి చదవాలన్నారు.

విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉపాధ్యాయులపై ఉన్నదని ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రావులపాటి నాగరాజు మాట్లాడుతూ డివైఎఫ్ఐ భగత్ సింగ్, చేగువేరా, స్ఫూర్తితో యువకుల సమస్యలపై పోరాడుతుందని మీరు కూడా ప్రశ్నించే తత్వం అలవరించుకోవాలని పేర్కొన్నారు. రావినూతల దామాల పుల్లయ్య మాట్లాడుతూ రావినూతల స్కూల్లో చదువుతున్న పత్తి విద్యార్థి ర్యాంకులు సాధించాలని అందుకు అనుగుణంగా మీ ప్రణాళిక ఉండాలని విద్యార్థులకు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సువర్ణ బాబు, బ్లూ కోట్ డి కృష్ణ పోలీస్ సిబ్బంది శేఖర్, రావినూతల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ వెంకటేశ్వరరావు, హై స్కూల్ ఉపాధ్యాయ సిబ్బంది ఎం శ్రీనివాసరావు, సిహెచ్ కోటేశ్వరరావు, డివైఎఫ్ఐ డివైఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు, గుగులోతు నరేష్, డివైఎఫ్ఐ నాయకులు ధరావత్ హరి, మరీదు, వెంకీ, గుగులోత్ గణేష్, గుగులోత్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

బోనకల్, ఫిబ్రవరి 22, ప్రజా జ్యోతి:

చలో ఢిల్లీ రైతుల కార్యక్రమంలో రైతులపై హర్యానా పోలీసులు కాల్పులు చేయడం, యువ రైతు మృతి పట్ల నిరసిస్తూ గురువారం సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో కేంద్ర దిష్టిబొమ్మను వైరా- మధిర ప్రధాన రహదారిపై దగ్ధం చేశారు.

ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు మాట్లాడుతూ.. చాలాకాలంగా పెండింగ్లో ఉన్న డిమాండ్ల పరిష్కారానికి రైతులు ఆందోళనబాట పట్టిన విషయం తెలిసిందెన్నారు. కేంద్ర మంత్రుల బృందం తో జరిగిన నాలుగో విడత చర్చలు విఫలం కాగా, రైతులు తన 'ఢిల్లీ చలో ర్యాలీని తిరిగి చేపట్టడంతో, పంజాబ్, హర్యానా సరిహద్దులైన ఖనౌరీ, శంభు పాయింట్లలో తీవ్ర ఉద్రిక్తత నెలకొందన్నారు. ఖనౌరీలో రైతులపై హర్యానా పోలీసులు విరుచుకుపడ్డారుని, తీవ్రంగా గాయపడిన ముగ్గురు రైతులను స్థానికులు సమీపంలోని రాజేంద్ర అసుపత్రికి తరలించారని, అప్పటికే శుభక్కరమ్(21) మృతి చెందాదరన్నారు. పంటలకు మద్దతు ధర కావాలని రైతులు శాంతియుతంగా నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకొని కాల్పులు చేయటం దుర్మార్గమన్నారు. పది సంవత్సరాల మోడీ పాలనలో రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దేశ వ్యాప్తంగా ప్రజలు మోడీ ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. బిజెపి మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబించడం చాలా బాధాకరమని విచారణ వ్యక్తంచేశారు. సోమనాథన్ సిఫారస్ ప్రకారం పంటలకు మద్దతు ధర ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు యంగల కరుణాకర్, య%శీ%గల వెంకటమ్మ, సునీత, సుజల మండల రైతు సంఘం నాయకులు తోటపల్లి కోటి, చావా రామకృష్ణ మాతంగి జనార్ధన్ రావు, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ నాయకులు యంగల ఉజ్వల్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.



## బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న 594 మందిపై కేసులు నమోదు.

- విస్తృతంగా పోలీస్ పెట్రోలింగ్ , నిర్జన ప్రాంతాలలో తనిఖీలు.
- పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం సిటీ, ఫిబ్రవరి 22, ప్రజా జ్యోతి

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న 594 మందిపై సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.



పోలీస్ కమీషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని, బహిరంగ మద్యపానం, పబ్లిక్ న్యూసెన్స్, రాష్ డ్రైవింగ్, రాత్రి సమయాల్లో సమయానికి మించిషాపులు తెరవడం, పని లేకున్నా రోడ్లపై రావడం, బర్త్ డేల పేరుతో నడి రోడ్డుపై వాహనాలు అడ్డం పెట్టి ప్రజలకు అసౌకర్యం కలిగించేవారిపై సిటీ పోలీస్ యాక్ట్ ను ఖచ్చితంగా అమలు చేసి న్యాయస్థానంలో హాజరు పరుస్తామన్నారు. అలాంటి వ్యక్తులకు జరిమానా, జైలు శిక్ష కూడా పడే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రధానంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించిన,చట్ట వ్యతిరేక, అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని పెర్కొన్నారు. కమిషనరేట్ పరిధిలో పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరం చేస్తూ.. రాత్రివేళలో నిర్జన ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ వీధుల్లో సంచరించడం, ప్రజలను ఇబ్బంది పెట్టడం, వ్యక్తులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం,ఘర్షణలకు దిగడం, ప్రశాంత వాతావరణాన్ని భంగం కలిగించే వారిపై నిరంతరం నిఘా వుంటుందని తెలిపారు.

## గురుకుల అభివృద్ధి పనులకు ఎంఎల్ఏ శంకుస్థాపన

ఏన్కూర్ ఫిబ్రవరి 22 ప్రజాజ్యోతి.

అభివృద్ధి,సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. గురువారం ఏనుకూరులోని బాలుర గురుకుల విద్యాలయం ప్రహరీ గోడ, డార్మెటరీ,సిసి రోడ్ల శంకుస్థాపన తదితర



అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. వీటిని 34 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన,గ్రామాల అభివృద్ధి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. నాణ్యతయుతంగా అభివృద్ధి పనులు జరుగుతయన్నారు . విద్యార్థులు పట్టుదలతో శ్రమించి నూరు శాతం ఉత్తీర్ణత శాతం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, జెడ్పిటిసి బాదావత్ బుజ్జి, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, ఎండిఓ రమేష్,వివిధ శాఖల అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## చదువు ద్వారానే మంచి భవిష్యత్..

యూనివర్సల్ కరస్పాండెంట్ టీకే ప్రసన్నన్

తల్లాడ, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి న్యూస్):

సమాజంలో విద్యార్థులు తమ భవిష్యత్ బంగారు మయంగా తీర్చిదిద్దబడాలంటే చిన్ననాటి నుండే మంచిగా చదువుకోవడం అలవాటు





చేసుకోవాలని తల్లాడ యూనివర్సల్ విద్యాలయం కరస్పాండెంట్ టీకే ప్రసన్నన్ సూచించారు. గురువారం స్థానిక యూనివర్సల్ విద్యాలయంలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలుసభ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థులు బట్టీ విధానానికి స్వస్తి పలకాలని సూచించారు. ప్రతిఒక్క విద్యార్థులు వారి చదువుకోసం తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మేరీ సోఫియా, ఇంచార్జి ప్రిన్సిపాల్ యాకుబ్, ప్రోగ్రాం కోర్డినేటర్ మోహన్, మనీషా, అరుణ, నాగమణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రసాద్ ఆరోగ్య పరిస్థితి పై ఎంపీ నామ ఆరా

ఖమ్మం సిటీ, ఫిబ్రవరి 22, ప్రజా జ్యోతి :



మధిర టీడిపి మహిళా నాయకురాలు మన్నేపల్లి రత్నకుమారి భర్త, రిటైర్డ్ ఏఎస్ఐ ప్రసాద్ గత నాలుగు రోజుల క్రితం ఖమ్మం - వైరా ప్రధాన రహదారి లో కొణిజర్ల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం లో తీవ్రంగా గాయపడి ఖమ్మం లోని ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు .కాగా గురువారం బీఆర్ఎస్ పార్టీ లోక్ సభ ఫ్లోర్ లీడర్ , ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు రత్నకుమారి కి ఫోన్ చేసి ప్రసాద్ ఆరోగ్య పరిస్థితి పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రసాద్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలానే వారి కుమారుడు శరత్ తో కూడా మాట్లాడి ధైర్యంగా ఉండాలని వారి కుటుంబానికి భరోసా కల్పించారు.

## ప్రతి ఒక్కరు ఒక లక్ష్యం పెట్టుకొని చదువు సాగించాలి : మాజీ మంత్రి విరసనోల్ల శ్రీనివాస్ గౌడ్

మహబూబ్ నగర్ ఫిబ్రవరి 22 ( ప్రజా జ్యోతి బ్యూరో )

ప్రతి ఒక్కరు ఒక లక్ష్యం పెట్టుకొని చదువు సాగించాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సూచించారు. గిరిజన విద్యార్థి సంఘము ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన వ్యక్తిత్వ వికాస సదస్సు లో ఆయన మాట్లాడారు.





విద్యార్థులు చదువుకునే సమయంలో సెల్ ఫోన్.. సినిమాలు వంటి అంశాలపై దృష్టి పెట్టవద్దని కోరారు. చదువుకునే పిల్లలకు తల్లితండ్రులు సెల్ ఫోన్లు ఇవ్వవద్దని కోరారు. చాలా మంది సామజిక మాధ్యమాలు, సెల్ ఫోన్ లో ఆట లపై దృష్టి సారించి చదువుని నిర్లక్ష్యం చేస్తున్నారని, సినిమాలు, టీవీ , సెల్ ఫోన్ కి చదువుకునే సమయం లో దూరం పెడితే అనుకున్నా లక్ష్యం చేరుకునే అవకాశం ఉందని తెలిపారు. ఇతర పిల్లలతో తలిదండ్రులు వారి పిల్లలను పోల్చవద్దని, వారిలో ఉన్న ఆసక్తి గుర్తించి ప్రోత్సహించాలని కోరారు. పెద్దగా అయిన తరువాత తల్లిదండ్రులని జాగ్రత్తగా చూసుకోవాలని, నిర్లక్ష్యం వహించవద్దని కోరారు. చాలా మంది చదివించి ఉన్నత స్థానాలకు తీసుకువచ్చిన తల్లితండ్రులను నిర్లక్ష్యం చేసి అనాథ ఆశ్రమాలలో పెడుతున్నారని, ఎవరు ఇలా చేయవద్దని చెప్పారు. పది మందికి సహాయ పడటం తో పాటు సహాయం చేసిన వారిని మరిచిపోవద్దని చెప్పారు. ప్రతిపక్షంలో ఉన్న మహబూబ్ నగర్ అభివృద్ధి గురించే ఆలోచన చేస్తామని తెలిపారు. అబద్దలు.. అసత్య ప్రచారాలు ఒకసారే జనం నమ్ముతారు తరువాత నిజం తెలుసుకొని మా వెంట ఉ ంటారనే నమ్మకం ఉందన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## పదేళ్ల లో మోదీ ఆధ్వర్యంలో దేశం సాధించిన ప్రగతి ఏంటో అందిరికి తెలుసు : డికే అరుణ

మహబూబ్ నగర్ ఫిబ్రవరి 22 ( ప్రజా జ్యోతి బ్యూరో )

పదేళ్ల లో మోదీ ఆధ్వర్యంలో దేశం సాధించిన ప్రగతి ఏంటో అందిరికి తెలుసునని, దేశంలో మార్పులు, అభివృద్ధి పనులు చూసి అలోచించి ప్రజలను ఆ దిశగా నడిపించాల్సిన బాధ్యత మేధావులు, ఇంటలెక్చ్యువల్ పై



ఉందన్నారు బీజేపీ జాతీయ అధ్యక్షులు రాలు డీకే అరుణ. విజయ సంకల్ప యాత్ర లో భాగంగా మహబూబ్ నగర్ లోని వివి కన్వెన్షన్ లో గురువారం పార్లమెంట్ పరిధి లోని బిజెపి సానుభూతిపరులు ఇంటలెక్చ్యువల్ తో ముఖా ముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కరోనా పరిస్థితుల్లో దేశ ప్రజలకు ఆదుకున్న ఘనత ప్రధాని మోదీ దే అని దేశం లో కరోనా వాక్సినేషన్ తో పాటు ఆర్థిక పరిస్తుతల నుంచి దేశాన్ని గట్టెకించిన మహా నాయకుడు ప్రధాని మోదీ అన్నారు. జీ 20 సమావేశాల తీరు చూసి ప్రపంచమే నివ్వెరపోయిందన్నారు. అదేవిధంగా మహిళలు, వృద్దులు, పేద ప్రజలు ఇలా అన్ని వర్గాల ప్రజలను ప్రధాని మోదీ ఆదుకున్నాడని, మేకిన్ ఇండియా పేరుతో దేశంలోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు. హిందువుల ఆత్మగౌర్వాన్ని కాపాడుతూ అయోధ్య లో రామ మందిరం నిర్మించిన గొప్ప రామ దూత మోదీ, ఇది రాబోయే రామ రాజ్యానికి ప్రతీక అని అన్నారు.

## నర్సాపూర్ అడవిలో వానరులకు ఆహారం అందచేత

మల్కాజిగిరి, ఫిబ్రవరి 22,(ప్రజాజ్యోతి):

సేవ్ మంకీస్ ఫీడ్ మంకీస్ అనే నినాదంతో మల్కాజిగిరి కి చెందిన "మానవసేవే మాధవసేవ వాట్సాప్ గ్రూప్" ఆధ్వర్యంలో గురువారం నర్సాపూర్ అడవిలోని కోతులకు ఆహారం అందచేశారు. ఈ సందర్భంగా గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు మాట్లాడు తూ..వాట్సాప్ గ్రూప్" సభ్యులు అందరి సహకారంతో గత 68 నెలలుగా నర్సాపూర్ అడవిలో ఉన్న వానరులకు ఆహారం



అందిస్తున్నామని తెలి పారు. గ్రూప్ సభ్యులు మహమ్మద్ అలీ ఖాన్, ఫణి కుమార్,వెంకట్ రమ ణ,రవికుమార్, అయ్యం గార్ బేకరీ చిన్న సహకా రంతో మల్కాజిగిరి నుండి నర్సాపూర్ అడవికి వెళ్లి వానరులకు అరటి పండ్లు, బ్రెడ్, ఆహారంగా అందించామని చెప్పారు. నర్సాపూర్ అడవుల్లో వానరులకు ఆహారం అందక పల్లెలు పట్టణాలు వైపు వచ్చి ప్రాణాలు కోల్పోతున్నాయని తెలి పారు. ఇది నివారించడా నికి గత 68 నెలల నుండి ఒక యజ్ఞంలా గ్రూప్ సభ్యుల సహకారంతో ప్రతి నెలకు ఒక రోజు నర్సాపూర్ అడవికి వెళ్లి వానరులకు ఆహారం అందిస్తున్నామన్నారు. పట్టణాల్లో ఉన్న యువత, స్వచ్ఛంద సంస్థలు ముం దుకు వచ్చి, వీకెండ్ టూర్ నర్సాపూర్ ఫారెస్ట్ కు వెళ్లి కోతులకు ఆహారం అంది స్తే, బాగుంటుందన్నారు.

# జనారణ్యం

మొదటిపేజీ తరువాయి..

గద్దెపై ప్రతిష్ఠించడంతో ప్రధాన ఘట్టం ఆవిష్కృతం అయ్యింది. కాగా.. ఇప్పటికే సారమ్మను ఆదివాసీ పూజారులు కొమ్మ బూరలు ఊదుతూ, డోలు వాయిద్యాలతో తీసుకువచ్చి మేడారంలోని గద్దెపై ప్రతిష్ఠించారు. పగిడిద్దరాజు, గోవిందరాజులు కూడా గద్దెలపై కొలువుదీరారు. చివరగా సమక్క రాకతో జాతరలో కీలక ఘట్టం మొదలయ్యింది. సమక్క గద్దెపైకి చేరడంతో భక్తుల సంఖ్య భారీగా



పెరిగే అవకాశం ఉంది. నాలుగు రోజుల పాటు జరిగే మేడారం మహాజాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. రెండేళ్లకు ఒకసారి జరిగే మేడారం మహా జాతరకు దేశం నలుమూలల నుంచి భక్తులు విచ్చేస్తుండటంతో మేడారం భక్తజనసంద్రంగా మారింది. జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవార్ల గద్దెలను భక్తులు దర్శించుకుంటున్నారు. ఇసుకేస్తే రాలనంతగా మేడారం ప్రాంగణం జనంతో నిండిపోయింది. గద్దెల దగ్గర భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగిపోయింది. మేడారం పరిసర ప్రాంతాలు గూడారాలతో పరుచుకున్నాయి. పూనుగొండ్ల నుంచి పగిడిద్దరాజు, కొండాయి నుంచి గోవిందరాజు ఇప్పటికే చేరుకోగా.. సారలమ్మ రాకతో మేడారం దేవనగరిగా మారిపోయింది. కన్నెపల్లి కల్పవల్లి పాదస్పర్శతో మహాజాతర తొలిఘట్టం ప్రారంభమైంది. రెండేండ్ల ఎదురుచూపుల తర్వాత సమ్మక్క,సారలమ్మ బుధవారం గద్దెలకు చేరుకోవడంతో మేడారం భక్తిపారవశ్యంతో ఊగిపోయింది. కన్నెపల్లి- మేడారం దారంతా భక్తజనం ప్రణమిల్లింది. జంపన్నవాగు జన సందోహంతో పరవళ్లు తొక్కింది. తల్లి సమ్మక్కను చిలుకలగుట్ట నుంచి గద్దెపైకి స్వాగతించేందుకు మేడారం ఒళ్లంత కండ్లు చేసుకొని పులకించింది. మేడారం మహా జాతరలో తొలి ఘట్టం బుధవారం నిర్విఘ్నంగా పరిపూర్ణమైంది. కన్నెపల్లి నుంచి తరలివచ్చిన సారలమ్మ బుధవారం అర్ధరాత్రి గద్దెను అలంకరించింది. పూనుగొండ్ల నుంచి పగిడిద్దరాజు, కొండాయి నుంచి గోవిందరాజు తరలివచ్చి మేడారం గుడి వద్ద సారలమ్మకు స్వాగతం పలికారు. సారలమ్మను కనులారా దర్శించుకునేందుకు తెల్లవారుజాము నుంచే

కన్నెపల్లికి భక్తజనం పోటెత్తింది. సారలమ్మను తోడ్కోని వచ్చే ప్రధాన వడ్డె (పూజారి) కాక సారయ్య సహా ఆయనను అనుసరించే ఇతర వడ్డెలు గుడిలో ప్రత్యేక పూజలు చేశారు. ఛత్తీస్‌గఢ్, బీజాపూర్, మహారాష్ట్రలోని సిరోంచ తదితర ప్రాంతాల నుంచి వచ్చిన ఆదివాసీ, కోయ గిరిజనుల పూజా విన్యాసాలతో కన్నెపల్లి మార్మోగింది. పూజల తరువాత కన్నెపల్లి నుంచి 16 మంది ఆడబిడ్డలు సంప్రదాయం ప్రకారం డోలి విన్యాసాలతో తరలివచ్చి తల్లీబిడ్డలైన సమ్మక్క-సారలమ్మ కొలువుదీరే గద్దెలపై ముగ్గులు పెట్టి కంకవనానికి కంకణాలు కట్టారు. మధ్యాహ్నం 3 గంటల నుంచే కన్నెపల్లి సారలమ్మ గుడి వద్ద డోలి విన్యాసాలు, తుడుందెబ్బ, ఆదివాసీ విద్యార్థి పరిషత్, సారలమ్మ యువజన సంఘం బృందాల సారథ్యంలో కళా ప్రదర్శనలు కొనసాగాయి. అదే సమయంలో సారలమ్మ ప్రధాన పూజారి కాక సారయ్య సహా ఇతర పూజారులు సారలమ్మ గుడిలో వారి ఆచార సంప్రదాయాలను ఆచరించారు. జిల్లా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు కన్నెపల్లి సారలమ్మ గుడి నుంచి మేడారంలోని గద్దెల వరకు తోడ్కోని బయల్దేరారు. కన్నెపల్లిలో ఇల్లిల్లూ తమ ఇంటి ఆడబిడ్డకు నీళ్లారగించి, చీరెసారె పెట్టి, కొబ్బరికాయలు కొడుతూ మంగళహారతులు పట్టారు. అక్కడినుంచి జంపన్న వాగుకు చేరుకోగా.. జంపన్న తన అక్క సారలమ్మ కాళ్లుకడిగి మేడారానికి సాగనంపారు. జంపన్నవాగు నుంచి బయల్దేరిన సారలమ్మ మేడారంలోని సమ్మక్క గుడికి చేరుకోగా.. అక్కడ పగిడిద్దరాజు, గోవిందరాజుల వ్డడెలు ఘనస్వాగతం పలికారు. అక్కడ ముగ్గురు దేవతల ప్రతినిధులు వారి వారి సంప్రదాయం ప్రకారం ప్రత్యేక పూజలు చేశారు. సమ్మక్క కూడా చేరుకోవడంతో ఇక ప్రధాన ఘట్టంలో చివరి అంకం కూడా ముగిసింది. సమ్మక్క గద్దెకు చేరిందన్న వార్తతో జాతర ప్రాంగణం నుంచి భక్తులు తండోపతండాలుగా పరుగులు తీశారు. ఆదివాసీ సంప్రదాయాల ప్రకారం అత్యంత నియమ నిష్ఠలతో పూజారులు అమ్మవార్లను గద్దెలపైకి చేర్చారు. కన్నెపల్లి నుంచి మేడారానికి

## పట్టాలపైకి మరో రెండు గ్యారెంటీలు

మొదటిపేజీ తరువాయి..

సమాచారం. ఈ భేటీలో మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు పాల్గొన్నారు.

గృహ జ్యోతి పథకం కింద జీరో బిల్లులు ఇవ్వాలని ఆదేశించారు. 'ప్రజాపాలన దరఖాస్తుదారుల్లో అర్హులందరికీ రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇవ్వాలి. లబ్దిదారుడు రూ.500 చెల్లిస్తే సిలిండర్ ఇచ్చేవిధంగా అనువైన విధానాన్ని అనుసరించాలి. సబ్సిడీని ఖాతాకు బదిలీ చేయాలా? ఏజెన్సీలకు చెల్లించాలా? అనుమానాలు, అపోహలకు తావు లేకుండా గృహజ్యోతి పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలని నిర్ణయించారు. మార్చి మొదటి వారం నుంచి విద్యుత్తు బిల్లు జారీ చేసేటప్పుడు అర్హులైన వారందరికీ గృహజ్యోతి పథకం కింద జీరో బిల్లులు జారీ చేయాలి. తెల్ల రేషన్ కార్డు ఉండి, 200 యూనిట్లలోపు గృహ విద్యుత్తు వినియోగించే వారందరికీ ఈ




వారంరోజుల్లో ఆరు గ్యారెంటీలలో మరో రెండిటిని అమలు చేస్తామని కొండగల్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు ఫథకాల విధివిధినాలపై గురువారం రోజున కేబినేట్ సబ్ కమిటీతో సమీక్ష నిర్వహించారు . కాగా ఇప్పటికే కాంగ్రెస్ మహిళలకు బస్సులో ఫ్రీ జర్నీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ లిమిట్ రూ.10 లక్షల పెంచి పథకాలను అమలు చేస్తోంది. గ్యాస్ ఏజెన్సీలతో చర్చలు జరపాలని సీఎం సూచించారు.

పథకం వర్తింపజేయాలి. ప్రజాపాలన దరఖాస్తుల్లో రేషన్ కార్డు నంబరు, విద్యుత్ కనెక్షన్ నంబరు తప్పుల కారణంగా జీరో బిల్లుకు అర్హత కోల్పోయినవారు ఉంటే.. సవరించుకునే అవకాశమివ్వాలి. అలాగే ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోని వారుంటే ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకునే అవకాశం నిరంతర పక్రియగా కొనసాగించాలని సీఎం ఆదేశించారు.

## జాతీయహోదా అంటూ ఏదీ ఉండదు

మొదటిపేజీ తరువాయి..

మాట్లాడుతూ... ప్రకృతి వైపరీత్యాలు లేకుండా పాడి పంటలతో దేశమంతా సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లుగా తెలిపారు. ములుగులో గిరిజన వర్సిటీ తాత్కాలిక క్యాంపస్‌ను ఏర్పాటు చేస్తామని, ఈ ఏడాదే ప్రవేశాలకు అనుమతిస్తామని వెల్లడించారు. ఇందులో ఎక్కువ సీట్లుస్థానిక గిరిజన బిడ్డలకే ఇస్తామన్నారు. రూ. 900 కోట్లతో సమ్మక్క సారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయాన్ని నిర్మిస్తున్నామని.. వర్సిటీ




భవనాలకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేస్తారని చెప్పారు. కిషన్ రెడ్డి వ్యాఖ్యలపై బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేత సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ... బీజేపీకి గిరిజనులపై ప్రేమలేదన్నారు. బీజేపీ కపట ప్రేమ బయటపడిందని మండిపడ్డారు. మేడారంపై బీజేపీ వైఖరి దుర్మార్గమన్నారు. కిషన్ రెడ్డి మూర్ఖంగా మాట్లాడారని... బీజేపీది ధ్వంద వైఖరి అంటూ విరుచుకుపడ్డారు. మహబూబాబాద్ ఎంపీ కవిత మాట్లాడుతూ.. మేడారానికి జాతీయ హోదా ఇవ్వాలని పార్లమెంటులో కొట్లాడినమని తెలిపారు. జాతీయ హోదా ఇస్తే ప్రపంచ గుర్తింపు వస్తుందన్నారు. అమ్మవార్లకు గౌరవం దక్కాలంటే జాతీయ హోదా ఇవ్వాల్సిందే అని పట్టుబడ్డారు. కాంగ్రెస్ నేత అశోక్ మాట్లాడుతూ... మేడారం జాతరపై కిషన్ రెడ్డి వ్యాఖ్యలు అర్థరహితమని మండిపడ్డారు. జాతీయ హెదా అనేది ఇక్కడి ప్రజల చిరకాల డిమాండ్ అన్నారు. ఆదివాసీల డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## జాహ్నవి మృతిపై న్యాయం జరిగేలా చూడాలి

మొదటిపేజీ తరువాయి..

రాయబార కార్యాలయం వెంటనే జోక్యం చేసుకొని అమెరికా ప్రభుత్వ వర్గాలతో మాట్లాడి జాహ్నవి కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని కేటీఆర్ కోరారు. విదేశాంగశాఖ మంత్రి డాక్టర్ జయశంకర్ వెంటనే ఈ అంశంలో జోక్యం చేసుకొని, అమెరికా ప్రభుత్వంతో మాట్లాడి స్వతంత్రంగా ఎలాంటి పక్షపాతం లేకుండా విచారణ జరిగేలా ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. అనేక ఉన్నత లక్ష్యాలతో అమెరికా వెళ్లి ఈ ప్రమాదంలో చనిపోవడం అత్యంత విషాదకరమని.. ఆమెకి జరగాల్సిన న్యాయం జరగకుండా కేసు తేలిపోవడం అంతకన్నా బాధాకరమన్నారు. గత సంవత్సరం జనవరిలో సియాటెల్ నగరంలో కెవిన్ దేవ్ అనే పోలీస్ అధికారి 115 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తున్న తన కారు ఢీకొనడంతో జాహ్నవి మరణించింది. అయితే ఆ సంఘటన జరిగిన వెంటనే పోలీస్ అధికారి జరిగిన ప్రమాదం గురించి బాధపడకుండా.. వర్ణ వివక్షతో మాట్లాడుతున్న వీడియో వెలుగు చూసింది. దీంతో ఆ పోలీస్ అధికారి కావాలనే ఢీకొట్టి చంపారని.. పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు.



## నేడు మేడారం జాతరకు సిఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి..

తెలిసిందే. ఈ జాతర ఈ నెల 24 వరకు కొనసాగుతోంది. రెండేళ్ళకొకసారి జరిగే ఈ జాతరకు రాష్ట్రం నుంచే గాకుండా వివిధ రాష్టాల నుండి లక్షలాది మంది భక్తులు తరలి వస్తారు. ఇప్పటికే మేడారం పరిసర ప్రాంతాలు జనసంద్రంగా మారాయి. ముఖ్యమంత్రి రాక సంధర్భంగా అధికారులు ఇప్పటికే కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. సామాన్య భక్తులతో పాటు విఐపీలు కూడా జాతరకు వస్తున్నందున అధికారులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు.

## కరెంట్ కట్‌చేస్తే.. సస్పెన్షనే

మొదటిపేజీ తరువాయి..

చేశారు. కొందరు అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ మండిపడ్డారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు, విద్యుత్తుపై దుష్ప్రచారం చేసేందుకు కొందరు కుట్రలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. అటువంటి అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం హెచ్చరించారు.

గతంతో పోల్చితే విద్యుత్ సరఫరా పెంచినప్పటికీ, కోతలు పెడుతున్నారంటూ జరుగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాల్సిన బాధ్యత మీదేనని విద్యుత్తు శాఖ అధికారులను ముఖ్యమంత్రి అప్రమత్తం చేశారు. సచివాలయంలో గృహజ్యోతి, రూ.500కే సిలిండర్ పథకాలపై సమీక్షకు ముందు ముఖ్యమంత్రి విద్యుత్ కోతలపై సాగుతున్న ప్రచారంపై అధికారులను ప్రశ్నించారు. గతేడాదితో పోల్చితే గత రెండు నెలల్లో విద్యుత్ సరఫరా ఎక్కువగా చేసినట్లు ట్రాన్స్ కో, జెన్ కో సీఎండీ రిజ్వీ సమాధాన మిచ్చారు. ఇటీవల రాష్ట్రంలో మూడు సబ్ స్టేషన్ల పరిధిలో కొంత సేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిందని తెలిపారు. దానికి



కారణాలు ఏమిటని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. సబ్ స్టేషన్లలో లోడ్ హెచ్చుతగ్గులను డీఈలు సరి చూసుకుంటూ ఉండాలని, అలా చూసుకోకపోవడంతో సమస్య తలెత్తిందని అధికారులు తెలియజేశారు. నిర్లక్ష్యంగా, అజాగ్రత్తగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఏవైనా మరమ్మతులు, ఇతర అంశాలకు సరఫరా నిలిపివేయాల్సి వస్తే ముందుగానే ఆయా సబ్ స్టేషన్ల పరిధిలోని వినియోగదారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో నియమితులైన కొందరు క్షేత్రస్థాయి సిబ్బంది అత్యుత్సాహంతో ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు ఉద్దేశ్యపూర్వకంగా కోతలు పెడుతున్నారనే సమాచారం తమకు ఉందని సీఎం హెచ్చరించారు. ఎక్కడైనా అయిదు నిమిషాలకు మించి విద్యుత్ సరఫరా నిలిచిపోతే అందుకు గల కారణాలపై వెంటనే సమీక్షించుకోవాలని చెప్పారు. సాంకేతిక, ప్రకృతిపరమైన కారణాలు మినహా ఉద్దేశపూర్వకంగా ఎవరైనా కోతలకు కారణమైతే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఊష్ట్రంలో డిమాండ్ కు అనుగుణంగా సరిపడేంత విద్యుత్తును అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టింది. విద్యుత్తు అవసరం ఎక్కువగా ఉండే ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ మాసాల్లో పీక్ సీజన్ కు సరిపడేంత విద్యుత్తును అందించే కార్యాచరణను ఇప్పటికే సిద్ధం చేసుకుంది. ఫిబ్రవరిలో ఒకటో తేదీ నుంచి 13వ తేదీ వరకు రోజుకు 264.95 మిలియన్ యూనిట్ల విద్యుత్తు సరఫరా అయింది. గత ఏడాది అదే వ్యవధిలో 242.44 మిలియన్ యూనిట్లు మాత్రమే సరఫరా జరిగింది. నిరుడు జనవరిలో 230.54 మిలియన్ యూనిట్లు సరఫరా కాగా, ఈ ఏడాది జనవరిలో అంతకంటే ఎక్కువగా 243.12 మిలియన్ యూనిట్లు సరఫరా అయింది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967